నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2
హైదరాబాద్
శనివారం
30 | ఆగస్టు | 2025

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి.. పటాకులు కాల్చిన గ్రామస్తులు

నవ వార్త



**కరీంనగర్ -నవభూమి:**కొంతమంది ప్రభుత్వ అధికారులు లంచం లేనిదే పని చేయరు. లంచం ఇస్తేనే పని జరుగుతుంది.. ఫైలు ముందుకు కదులుతుంది. అలాంటి అవినీతి అధికారులు అప్పుడప్పుడు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతూరు. ఇక అవినీతి తిమింగలాల చేతిలో బలైన సామాన్య ప్రజలు సంబరాలు చేసుకుంటారు. అయితే ఓ పంచాయతీ అధికారి కూడా ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోవడంతో.. ఆ గ్రామస్తులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామంలో కొత్తగా కట్టుకున్న ఇంటికి నెంబర్ ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శి లంచం డిమాండ్ చేశారు. రూ. 20 వేలు ఇస్తేనే ఇంటి నంబర్ ఇస్తానని పంచాయతీ కార్యదర్శి చెప్పాడు. చేసేదేమీ లేక బాధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పంచాయతీ కార్యదర్శి నాగారాజు రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. పంచాయతీ కార్యదర్శి నిత్యం లంచాలతో తమను పీడించడాని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పుడు ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో.. గ్రామస్తులు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## 'అమిత్ షా తల నరికి టేబుల్ మీద పెట్టాలి'.. ఎంపీ వ్యాఖ్యలతో పెనుదుమారం



**నదియా-నవభూమి:**తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. శుక్రవారం నదియా జిల్లాలో పశ్చిమ బెంగాల్‌లోకి అక్రమ వలసదారుల గురించి జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తృణమూల్ ఎంపీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. వివాదాస్పద వ్యాఖ్యలు సారాంశం టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా మాట్లాడుతూ.. "నాకు అమిత్ షాను ఒకే ఒక ప్రశ్న అడగాలని ఉంది. ఆయన పదేపదే చొరబాటుదారులు.. చొరబాటుదారులు అని అంటున్నారు. మన సరిహద్దులను కాపలా కాస్తున్న ఏజెన్సీ కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉంది. ప్రధానమంత్రి ఆగస్టు 15న ఎర్రకోట నుంచి చొరబాట్లు జరుగుతున్నాయని, వాటివల్ల జనాభాలో మార్పులు వస్తున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి ఈ మాటలు చెబుతున్నప్పుడు మొదటి వరుసలో కూర్చున్న హోంమంత్రి చిరునవ్వులు చిందిస్తూ చప్పట్లు కొడుతున్నారు' అని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా వ్యాఖ్యానించారు. మహువా మొయిత్రా ఇంకా మాట్లాడుతూ.. "ఒకవేళ భారతదేశ సరిహద్దులను కాపాడేవారు ఎవరూ లేకుంటే, ఒకవేళ రోజుకు వందలు, వేలు, లక్షల సంఖ్యలో ఇతర దేశాల ప్రజలు చొరబడుతూ.. మన తల్లులు, సోదరీమణులపై కన్నేసి, మన భూములను లాగేసుకుంటుంటే.. అయితే ముందుగా మీరు అమిత్ షా తల నరికి టేబుల్ మీద పెట్టాలి" అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "ఒకవేళ హోంమంత్రి, హోం మంత్రిత్వ శాఖ భారతదేశ సరిహద్దులను కాపాడలేకపోతే.. ప్రధానమంత్రి స్వయంగా బయట నుంచి వచ్చి ప్రజలు మన తల్లులు, సోదరీమణులపై కన్నేసి, మన భూములను లాగేసుకుంటున్నారని చెబుతుంటే, అది ఎవరి తప్పు? మనదా, మీదా? ఇక్కడ బీఎస్ఎఫ్ ఉంది. మేము కూడా వారిని చూసి భయపడుతూ ఉంటాం. బంగ్లాదేశ్ మన మిత్రదేశం, కానీ మీ వల్ల గత కొన్ని సంవత్సరాలుగా ఈ పరిస్థితి మారిపోయింది" అని ఆమె అన్నారు. ఆమెపై ఫిర్యాదు నమోదు టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా వ్యాఖ్యల విషయమై.. ఆమెపై నదియా జిల్లాలోని కృష్ణానగర్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ ఫిర్యాదు చేసింది. స్థానిక నివాసి సందీప్ మజుందార్ ఈ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై మహువా మొయిత్రా నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాకపోవడం గమనార్హం.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి బిగ్ రిలీఫ్..! సుప్రీంకోర్టు కీలక ఆదేశం..!



**అమరావతి-నవభూమి:** ప్రతినిధి ఏపీ ఐఏఎస్ శ్రీలక్ష్మికి ఇవాళ సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఓబులాపురం మైనింగ్ కేసులో ఆమెను నిందితురాలిగా తొలగిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. వీటిపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆమెను నిందితురాలిగా కొనసాగించేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. దీంతో సుప్రీంకోర్టు ఈ కేసును మరోసారి విచారించాలని తెలంగాణ హైకోర్టుకు పంపింది. దీనిపై తాజాగా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది.: ఎవరికీ ఇవ్వని అవకాశం ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మిని తిరిగి నిందితురాలిగా చేరుస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీన్ని తిరిగి శ్రీలక్ష్మి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శ్రీలక్ష్మి పిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆమెకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇస్తూ సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాదు ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు కూడా పంపింది. శ్రీలక్ష్మిని ఓఎంసీ కేసులో నిందితురాలిగా చేరుస్తూ తాజాగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్ని ఆమె సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తన విషయంలో తెలంగాణ హైకోర్టు గతంలో ఓ తీర్పు ఇచ్చి ఇప్పుడు సీబీఐ అభ్యంతరాలతో తీర్పును మార్చి ఇవ్వడాన్ని శ్రీలక్ష్మి సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ప్రస్తుతానికి ఓఎంసీ కేసులో ఆమెను నిందితురాలిగా కొనసాగించకుండా తాత్కాలిక స్టే ఇచ్చింది. ఇదే కేసులో గతంలో తెలంగాణ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. అలాగే ఇతర నిందితులకు కూడా ఊరట కల్పించారు. కానీ ఐఏఎస్ శ్రీలక్ష్మికి మాత్రం తెలంగాణ హైకోర్టులో దక్కిన ఊరట అతి కొద్ది కాలంలోనే ఆవిరైంది. దీంతో ఆమె ఇప్పుడు సుప్రీంకోర్టు ఈ కేసులో ఇచ్చే తుది తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఆమె పదవీకాలం వచ్చే ఏడాదితో పూర్తి కానుంది. దీంతో రిటైర్మెంట్ లోపు ఈ కేసు నుంచి బయటపడేందుకు శ్రీలక్ష్మి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

## నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద.. 26 గేట్లు ఎత్తివేత



**నల్లగొండ-నవభూమి:** కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ నుంచి నాగార్జున సాగర్ వైపునకు కృష్ణమ్మ ఉరకలేస్తుంది. దీంతో నాగార్జున సాగర్ నిండు కుండలా మారింది. వరద ప్రవాహం భారీగా ఉండడంతో.. 26 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. 24 గేట్లు 5 అడుగులు, 2 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2,61,972 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ స్పిల్ వే ద్వారా 2,16,842 క్యూసెక్కులు విడుదల చేశారు. సాగర్ కుడి కాలువకు 8,529 క్యూసెక్కులు విడుదల చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులుగా ఉంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 305.74 టీఎంసీలుగా ఉంది.

## అమరావతికి బుల్లెట్ ట్రైన్ , రెండు కారిడార్లు- రూట్, స్టేషన్ల కు కేంద్రం ఆమోదం..!!



**అమరావతి-నవభూమి:** ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా మోదీ ప్రభుత్వం కొత్త వరం ప్రకటించింది. చాలా కాలంగా చర్చల్లో ఉన్న బుల్లెట్ రైలు ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ లభించింది. హైదరాబాద్-చెన్నై కారిడార్ వయా అమరావతి మీదుగా తాజా ఎలైన్ మెంట్ కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ కారిడార్ లో ఏపీలో 8, తెలంగాణలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. అలాగే సీమ జిల్లాల నుంచి వెళ్లేలా హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌కు సైతం ప్రాథమికంగా గ్రీన్ సిగ్నల్ లభించింది. ఏపీ రాజధాని అమరావతి మీదుగా బుల్లెట్ రైళ్లకు రూట్ క్లియర్ అయింది. హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ ట్రైన్?కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. దీని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఇది సీఆర్డీయే మీదుగా వెళ్లనుంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల మీదుగానూ బుల్లెట్ ట్రైన్ పరుగులు పెట్టేలా హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ ట్రైన్?కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్‌రైళ్లు నడిపేందుకు కేంద్రం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తుండగా, ఇందులో ఏపీ మీదుగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లకు చోటు కల్పించారు. ఈ రెండు కారిడార్లలోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల దూరం ఉండనుంది. ఇక, శంషాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కిలోమీటర్లు, 749.5 కిలోమీటర్లు, 744.57 కిలోమీటర్లతో 3 ఎలైన్‌మెంట్లను పరిశీలించి, ఇందులో 744.5 కిలోమీటర్ల ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు. ఇందులో తెలంగాణలో ఆరు, ఏపీలో ఎనిమిది, తమిళనాడులో ఒక స్టేషన్ నిర్మిస్తారు. ఈ కారిడార్‌లో ఏపీలో అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ స్టేషన్లు ఉండనున్నాయి. ఇది హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ ట్రైన్?కారిడార్ నుంచి మొదలై శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా వచ్చి సీఆర్డీయే మీదుగా గుంటూరు వైపు వెళ్తుంది. ఇక, అక్కడి నుంచి చీరాలవైపు వెళ్లి విజయవాడ-చెన్నై రైల్వేలైన్‌కు సమాంతరంగా చెన్నై వెళుతుంది. ఏపీలో 448.11 కిలోమీటర్లు, తెలంగాణలో 236.48 కిలోమీటర్లు, తమిళనాడులో 59.98 కిలోమీటర్లు దూరం వెళ్తుంది. ఇది నేరుగా చెన్నైకి కాకుండా తిరుపతి మీదుగా వెళ్లేలా ఎలైన్‌మెంట్‌లో మారిస్తే తిరుపతికి వెళ్లేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా చెన్నై వెళ్లేలా మారిస్తే కారిడార్ మరో 53.5 కిలోమీటర్లు పొడవు పెరుగుతుంది. అప్పుడు నాయుడుపేట, తడ తగలవు. ఈ ప్రాజెక్టులో రెండు వరుసల లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మించనున్నారు.

## టీడీపీ నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులకు బిగ్ షాక్!



**అమరావతి-నవభూమి:** వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతల జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న వీరి ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు ధర్మాసనం నేడు కొట్టివేసింది. వైసీపీ నాయకులకు దీంతో చుక్కెదురైంది. టీడీపీ నాయకుల హత్య కేసులో పిన్నెల్లి బ్రదర్స్ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రత్యక్ష సాక్షి మృతి, మృతుల బంధువు అయిన ఆంజనేయులు చేసిన ఫిర్యాదు మేరకు నిందితుల పైన సెక్షన్ 302 కింద కేసు నమోదు చేశారు. ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరుల పిటిషన్ అయితే ఈ కేసులో పిన్నెల్లి సోదరులను ఏ 6, ఏ 7గా పేర్కొన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి a6 కదా, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి a7 గా పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో తమను పోలీసులు అరెస్ట్ చేయకుండా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపైన కోర్టులో పోలీసులు తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21వ తేదీన వాదనను వినిపించారు. హైకోర్టులో బలంగా వాదనలు తెలుగుదేశం పార్టీ నాయకుల హత్య కేసులో పిన్నెల్లి సోదరుల పాత్ర ఉందని అందుకు ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన హైకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. తెలుగుదేశం పార్టీ నాయకుల జంట హత్యల వెనుక పిన్నెల్లి సోదరుల కుట్ర ఉందని, వారి ప్రోద్బలం ఉందని పేర్కొన్నారు. అంతేకాదు హత్య చేసిన వారికి పిన్నెల్లి సోదరులకు మధ్య జరిగిన సంభాషణల ఫోన్ రికార్డింగ్ లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. బెయిల్ ఇస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారన్న అడ్వకేట్ జనరల్ నిందితులంతా ఓ రెస్టారెంట్లో సమావేశమే హత్యకు కుట్ర పన్నారని ఈ కేసులో అసలు ఏం జరిగింది అనే వాస్తవాలను వెలికి తీయాలంటే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాలని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. వారికి బెయిల్ ఇపిన్నెల్లి బ్రదర్స్ బెయిల్ పిటీషన్ కొట్టివేత ఆర్థికంగా రాజకీయంగా వారు బలవంతులు కాబట్టి సాక్షాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉందని కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని పోలీసులు తరఫున అడ్వకేట్ జనరల్ బలంగా వాదనలు వినిపించారు. 21వ తేదీన జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పు వాయిదా వేసింది. ఇక తాజాగా నేడు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ కేసులో వారి బెయిల్ పిటీషన్ ను కొట్టివేసి షాక్ ఇచ్చింది.

## సెప్టెంబర్ 2 వరకు తెలంగాణలో వానలు.. వెల్లడించిన వాతావరణ కేంద్రం

**(1వపేజీ తరువాయి)**శనివారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జగితాల్య, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది.ఆదివారం రోజున ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. హైదరాబాద్, జనగాం, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ బలమైన ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. సెప్టెంబర్ ఒకటిన ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ఆసిఫాబాద్, ములుగు, వరంగల్, జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని తెలిపింది. సెప్టెంబర్ 2న ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, భూపాలపల్లి, గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, భువనగిరి జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా కామారెడ్డి జిల్లాల్లో గాంధారి మండల కేంద్రంలో 27.4, సర్వాపూర్‌లో 27.4 సెంటీమీటర్ల భారీ వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# గోదావరి ఉగ్రరూపం

**(1వపేజీ తరువాయి**అప్రమత్తంగా ఉన్నారు. ప్రధాన ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాజెక్టులోకి ఆగస్టు 29, 2025 నాటికి 4, 30, 000 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం (1091 అడుగులు)కి చేరువలో ఉండటంతో, అధికారులు భారీగా వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆగస్టు 27న కూడా ఎస్సారెస్పీ నుంచి 2,50,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్: ఈ ప్రాజెక్టులోకి కూడా భారీగా నీరు వస్తోంది. ప్రస్తుతం నీటిమట్టం 145.08 మీటర్లు (పూర్తి స్థాయి 148 మీటర్లు)గా ఉంది. దీనిలోకి ఎస్సారెస్పీ నుంచి 4,53,245 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుంచి 27,648 క్యూసెక్కులు, దాని పరివాహక ప్రాంతం నుంచి 2,02,135 క్యూసెక్కులతో మొత్తం 6,83,028 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. అధికారులు 62 గేట్లలో 38 గేట్లను తెరిచి, 6,76,834 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్ట్: నిర్మల్ జిల్లాలోని ఈ ప్రాజెక్ట్ దాదాపు నిండిపోయింది. ఒకే రోజు నిర్మల్ జిల్లాలో 33 సెం.మీ. వర్షపాతం నమోదు కావడంతో భారీగా వరద వస్తోంది. అధికారులు మూడు క్రస్ట్ గేట్లను తెరిచి 20,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. . ముంపునకు గురైన గ్రామాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలు నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తీవ్ర అంతరాయం కలిగించాయి. నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే పాత జాతీయ రహదారి సహా అనేక రోడ్లు కొట్టుకుపోయాయి. బాసర, సారంగాపూర్, సోన్ మండలాల్లో రవాణా నిలిచిపోయింది. స్వర్ణ వాగు వంటి వాగులు పొంగిపొర్లడంతో బిద్రెల్లి, జామ్, మాధాపూర్ వంటి గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. గోదావరి, దాని ఉపనదుల వెంట ఉన్న పంట పొలాలు మునిగి పోయాయి. భారీగా పంట నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. పంటలు మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అయోమయంలో పడిపోయారు. ఇప్పుడు ఏ సాకు చూపిస్తారో? కాళేశ్వరం వద్ద ప్రమాద హెచ్చరికలు జారీ కాళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపంతో ప్రవహిస్తోంది. పుష్కర ఘాట్ వద్ద నీటిమట్టం 12.50 మీటర్లకు చేరుకుంది. ఇది మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి (12.210 మీటర్లు)ని దాటి, ప్రమాద స్థాయి (13.46 మీటర్లు)కి చేరువలో ఉంది. అధికారులు అప్రమత్తమై వరద హెచ్చరికలు జారీ చేశారు. నదిలోకి నీరు పోటెత్తడంతో పుష్కర ఘాట్లు, ప్రైవేట్ లాడ్జిలు, వ్యవసాయ భూములు నీటమునిగాయి. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా భారీ ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 9,71,880 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజీ పూర్తి స్థాయి నీటిమట్టం 100 మీటర్లకు దగ్గరగా ఉండటంతో, మొత్తం 85 గేట్లను తెరిచి నీటిని విడుదల చేస్తున్నారు. మంజీరా నది కూడా ఉప్పొంగి ప్రవహిస్తోంది, దీంతో నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వరద ముప్పు పెరిగింది. నిజాం సాగర్ ప్రాజెక్టులోకి 54,200 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, 43,286 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో బోధన్ మండలం ఖండగం, హంగర్గా వంటి గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని అధికారులు హై అలర్ట్‌లో ఉన్నారు. సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు సహాయం అందిస్తు న్నారు. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాణహిత, ఇంద్రావతి, తాళిపేరు వంటి ఉపనదుల నుంచి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

## రామసేతుకు జాతీయ హోదా

**(1వపేజీ తరువాయి)**చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి, దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఈ విషయంపై గత ఏడాది జనవరిలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వానికి మరిన్ని పత్రాలు సమర్పించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో, మే 13న మళ్లీ కేంద్ర సాంస్కృతిక మంత్రికి విజ్ఞప్తి చేసి, తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.

## రైతులకు మరో భారీ శుభవార్త..

రైతులు వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించాలి. ఏపీలోని ఆ రైల్వేస్టేషన్లో దెయ్యాల భయం.. అసలేం జరిగింది! ఈ పత్రాలతో దరఖాస్తులు చేసుకుంటే సబ్సిడీపై పనిముట్లు తమ ఆధార్, పాస్ బుక్, బ్యాంకు వివరాలు, సాయిల్ హెల్త్ కార్డులు, ఫోటోలు జతచేసి క్లస్టర్ ఏఈఓ లేదా మండల వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తులు చేసుకోవాలి. చిన్న సన్నకారు రైతాంగానికి కూడా యంత్ర పరికరాల కొనుగోలుకు సబ్సిడీపై రుణాలు అందిస్తూ తెలంగాణా ప్రభుత్వం రైతన్నకు బాసటగా నిలుస్తుంది.

## మోడీకి భారీ ఊరట

**(1వపేజీ తరువాయి)**ఏళ్ళ వయసు నిండుతుంది. ఆయన రాజీనామా చేయాలని విపక్షాలు ఇప్పటికే మెల్లగా అంటున్నాయి. ఇపుడు ఆర్ఎస్ఎస్ ఈ విధంగా స్పష్టం చేయడంతో మోడీ ఏజ్ కీ ప్రధాని పీఠానికి ఉన్న లింక్ ని తెగ్గొట్టినట్లు అయింది అని అంటున్నారు ఇక బీజేపీ ఆర్ఎస్ఎస్ ల మధ్య విభేదాలు ఏవీ లేవని కూడా మోహన్ భగవత్ స్పష్టంగానే చెప్పారు. బీజేపీని తాము ఎపుడూ నియంత్రించేది ఉండదని అన్నారు. దాంతో బీజేపీ రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకూ ఆర్ఎస్ఎస్ కి ఏ విధంగానూ సంబంధం లేదని ఆయన తేల్చినట్లు అయింది. అయితే ఆర్ఎస్ఎస్ తో బీజేపీ పెద్దలు గ్యాప్ ని తగ్గించుకుంటున్నారు అని ప్రచారం అయితే సాగుతోంది. ఆర్ఎస్ఎస్ కోరిన వారిని బీజేపీ సారధి చేయడం ద్వారా సంఘ్ తో సామరస్యాన్ని కోరుకుంటున్నారు అని అంటున్నారు. మరో వైపు దేశంలో మారుతున్న రజకీయ వాతావరణం, విపఖాల ఐక్యత వంటివి కూడా గమనించిన మీదటనే ఆర్ఎస్ఎస్ సైతం మోడీ నాయకత్వానికే మొగ్గు చూపుతోందని అంటున్నారు. మొత్తానికి మోడీ ప్రధానిగా జనాలు ఆదరించినంతకాలం కొనసాగుతారు అని అంటున్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**(1వపేజీ తరువాయి)**రాష్ట్రంలో ఇప్పటికే 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు.కేవలం పెట్టుబడులే కాకుండా, ఆవిష్కరణలకు కూడా పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో, ఆవిష్కరణల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందిస్తాయని భరోసా ఇచ్చారు.మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లను అందిపుచ్చుకుంటూ, ప్రపంచస్థాయి బ్రాండ్లను భారతదేశం నుంచి తయారు చేయాలన్నదే తమ ఆశయమని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఏపీ చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషకరమని అన్నారు.

## రేవంత్ ప్రపోజల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**(1వపేజీ తరువాయి)**పదవీ కాలాన్ని పొడిగించాలంటూ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రేవంత్ రెడ్డి కిందటి నెల 30వ తేదీన స్వయంగా లేఖ రాశారు. ఆయనకు ఉన్న అపారమైన పరిపాలనా అనుభవం, విధానపరమైన నిర్ణయాలు, పాలనాంశాలను సమర్థంగా నిర్వహించగల సామర్థ్యం ఉన్నందున పదవీకాలాన్ని పొడిగించాలని కోరారు. దీనికి కేంద్రం అంగీకరించింది. ఆయన పదవీ కాలాన్ని ఏడు నెలల పాటు పొడిగించింది. దీని ప్రకారం చూస్తే- మార్చి 30వ తేదీ వరకు రామకృష్ణారావు ఐఏఎస్ గా కొనసాగుతారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలోనే సేవలు అందించడం ఖరారైనట్టే. సాధారణంగా పదవీకాల పొడిగింపులు మూడు లేదా ఆరు నెలల పాటు ఉంటాయి. ఈసారి ఏడు నెలల పొడిగింపును ఒకేసారి మంజూరు చేయడం గమనార్హం. తెలంగాణ ఏర్పడిన ఈ 10 సంవత్సరాల కాలంలో 2014లో తొలి సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ శర్మ మినహా ఏ ఇతర ప్రధాన కార్యదర్శికీ పదవీకాల పొడిగింపు లభించలేదు. రాజీవ్ శర్మకు ఆరు నెలల పొడిగింపు లభించింది గానీ.. ఒకేదఫా ఆదేశాలు ఇవ్వలేదు కేంద్రం. మూడు నెలలు చొప్పున రెండు దశల్లో ఉత్తర్వులు వెలువడించింది అప్పట్లో. దీనికి భిన్నంగా రామకృష్ణారావు విషయంలో ఏడు నెలల పొడిగింపును ఒకేసారి మంజూరు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వంతో పెరుగుతున్న సత్సంబంధాలకు నిదర్శనంగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రామకృష్ణారావు పదవీకాల పొడిగింపు వెనుక రేవంత్ రెడ్డికున్న బలమైన ప్రభావమే కారణమని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.


## అమెరికా తరువాత విశాఖ కేంద్రంగా, గూగుల్ భారీ పెట్టుబడి

**(1వపేజీ తరువాయి)**ద్వారా 600 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న డేటా సెంటర్ లో దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది. పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు.

## అసెంబ్లీ భేటీ వేళ కేసీఆర్ అనూహ్య నిర్ణయం

**(1వపేజీ తరువాయి)**సద్వినియోగం చేసుకోవాలని భావిస్తోంది. ఈ సమయం లోనే ఇదే రిపోర్టు.. సభలో చర్చ గురించి మాజీ మంత్రులు హరీష్, కేటీఆర్ తో సహా పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశ మయ్యారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ నేతలకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేసారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించేందుకు తమకు తగినంత సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేయనున్నారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదిక పెట్టడానికి ముందే తమకు రిపోర్ట్ ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు. ఇప్పటికే అసెంబ్లీ సెక్రటరీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. ఇంకోవైపు ఎప్పటిలానే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ దూరంగా ఉంటారా అనే ప్రశ్నల వేళ.. కేసీఆర్ సభకు వచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. సభలోనే కాళేశ్వరం పైన సమాధానం చెప్పకపోతే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. ఆ ప్రాజెక్టు ద్వారా జరిగిన ప్రయోజనాలను వివరిస్తూనే.. ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు సమాచారం. దీంతో, కేసీఆర్ సభకు వస్తే... సీఎం రేవంత్ టీం ఎలాంటి వ్యూహాల తో సిద్ధం అవుతోంది.. సభలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## హొటల్‌లో స్పై కెమెరా అమర్చి వీడియోలతో బ్లాక్‌మెయిల్..



**భోపాల్-నవభూమి:** ఒక విద్యార్థిని మరో ఇద్దరితో కలిసి హొటల్ రూమ్స్‌లో స్పై కెమెరా అమర్చింది. సన్నిహిత వీడియోలతో జంటలను బ్లాక్‌మెయిల్ చేశారు. వారిని డబ్బులు డిమాండ్ చేశారు. ఒక వ్యక్తి ఫిర్యాదుపై దర్యాప్తు చేసిన పోలీసులు ఆ ముగ్గురిని అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. రాధా చౌబే ఇంజినీరింగ్ చదువుతున్నది. ఆర్థిక సమస్యలు, ఎంబీఏ చదివేందుకు అవసరమైన డబ్బు కోసం వక్రదారి పట్టింది. స్నేహితుడు భూపేంద్ర ధకాడ్, అతడి సహచరుడు బ్రిజేష్ ధకాడ్‌తో కలిసి ఒక ముఠాగా ఏర్పడింది.కాగా, గ్వాలియర్‌లోని హొటల్ విరాట్ ఇన్‌లో రాధా రూమ్స్ బుక్ చేసేది.



భూపేంద్ర, బ్రిజేష్ కలిసి ఆ రూమ్స్‌లోని బల్బు హొల్డర్‌లో స్పై కెమెరా అమర్చేవారు. కొన్ని రోజుల తర్వాత స్పై కెమెరా తొలగించేవారు. అందులో రికార్డైన జంటల సన్నిహిత వీడియోలతో వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేశారు. దీని కోసం తన స్నేహితురాలిని రాధా ట్రాప్ చేసింది. ఆమె, అతడి బాయ్ ఫ్రెండ్ కోసం రూమ్ బుక్ చేసింది. స్పై కెమెరా ద్వారా వారి సన్నిహిత వీడియోను రికార్డ్ చేశారు. ఆ తర్వాత స్నేహితురాలి ప్రియుడ్ని లక్ష డిమాండ్ చేశారు.మరోవైపు 27 ఏళ్ల పుష్పేంద్ర ప్రజాపతి జూలై 26న తన స్నేహితురాలితో కలిసి హొటల్ విరాట్ ఇన్‌లో బస చేశాడు. ఆ తర్వాత లక్ష చెల్లించకపోతే ప్రైవేట్ వీడియో లీక్ చేస్తానని బెదిరిస్తూ అతడి వాట్సాప్‌కు మెసేజ్‌లు వచ్చాయి. భయపడిన పుష్పేంద్ర తొలుత రూ.5,000, ఆ తర్వాత రూ. 45,000 వారి బ్యాంకు ఖాతాకు బదిలీ చేశాడు. అయితే ఆ ముఠా మరో రూ.50,000 డిమాండ్ చేసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శనివారం
30 । ఆగస్టు । 2025

## రియల్టర్‌ను కిడ్నాప్ చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే, ఐపీఎస్ అధికారి సహా 14 మందికి జీవిత ఖైదు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** 2018 సంచలనం సృష్టించిన బిట్‌కాయిన్ స్కామ్, కిడ్నాస్ కేసులో గుజరాత్‌లోని అహ్మదాబాద్ సిటీ సెషన్స్ కోర్టులోని ఏసీబీ ప్రత్యేక కోర్టు కీలక తీర్పును వెలువరించింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే నళిన్ కోటడియా, అమ్రేలి మాజీ ఎస్పీ, ఐపీఎస్ అధికారి జగదీశ్ పటేల్ సహా 14 మందికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. రాష్ట్ర రాజకీయ, పోలీస్ వ్యవస్థను కుదిపేసిన ఈ కుంభకోణంలో సూరత్ బిల్డర్ శైలేష్ భట్ కిడ్నాప్, 200 బిట్‌కాయిన్‌లను స్వాధీనం చేసుకోవడం, విడుదల చేసేందుకు రూ.32 కోట్ల డిమాండ్ చేశారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పటి ఎస్పీ జగదీశ్ పటేల్ నేతృత్వంలోని అమ్రేలి పోలీసు అధికారులు.. రాజకీయ ప్రముఖులు, మధ్యవర్తులతో కలిసి గాంధీనగర్ నుంచి బిల్డర్ శైలేష్ భట్‌ను కిడ్నాప్ చేసి ఓ ఫామ్‌హౌస్‌లో బందీగా ఉంచారు.రాష్ట్రం తరఫున కేసును వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమిత్ పటేల్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్కామ్ కాదు.. రాజకీయాలు, పోలీసులు.. అవినీతికి సంబంధించిన సంబంధం'గా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నళిన్, జగదీశ్ పటేల్‌తోపాటు అరెస్టయిన 15 మందిలో అప్పటి అమ్రేలి ఎల్‌సీబీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనంత్ పటేల్, సీబీఐ ఇన్‌స్పెక్టర్ సునీల్ నాయర్, న్యాయవాది కేతన్ పటేల్, వ్యాపారవేత్త కిరిత్ పలాడియా ఉన్నారు. జతిన్ పటేల్ అనే ఒక నిందితుడిని మాత్రమే కోర్టు నిర్దోషిగా విడుదల చేయగా.. మిగిలిన వారికి జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పు చట్టానికి ఎవరూ అతీతులు కారని నిరూపిస్తోందని.. యూనిఫాంలో ఉన్నవారు, ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారు కూడా వ్యవస్థీకృత నేరాల్లో పాల్గొని అధికారాన్ని దుర్వినియోగం చేయలేరని సీనియర్ సీఐడీ క్రైమ్ అధికారి ఒకరు పేర్కొన్నారు.

## ఉత్తరాదిలో భారీ వర్షాలు.. హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు



తిరువనంతపురం: తమిళనాడులోని కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్‌లోని కాట్రా వరకు ప్రయాణించే హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. ఇవాళ కన్యాకుమారి నుంచి మధ్యాహ్నం 2.15 నిమిషాలకు ఈ రైలు బయలుదేరాల్సి ఉన్నది. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో భీకర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైలును రద్దు చేశారు. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో వర్షాల వల్ల రైలు సేవలకు అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే.కథువా.. మాదోపూర్ పంజాబ్ లైన్‌లో రైల్ జామ్ ఏర్పడింది. ఈ ప్రాంతంలో వర్షం వల్ల రైల్వే ట్రాక్‌కు డ్యామేజ్ జరిగింది. ఈ నేపథ్యంలోనే హిమసాగర్(ట్రైన్ నెంబర్ 16317) వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రైలు కన్యాకుమారి నుంచి శ్రీ మాతా వైష్ణవో దేవి కాట్రాకు వెళ్తుంది. సాధారణ కేరళ ప్రజలు ఈ రైలుపై ఎక్కువగా ఆధారపడుతుంటారు. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా అప్‌డేట్ చేసినట్లు తిరువనంతపురం రైల్వే స్టేషన్ పీర్వో తెలిపారు.హిమసాగర్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు వర్షాల వల్ల అనేక రైళ్లను రద్దు చేశారు. జమ్మూలో వానలు, వరదల వల్ల కాట్రాకు వెళ్లే సుమారు 38 రైళ్లను రద్దు చేసినట్లు ఢిల్లీలోని రైల్వేశాఖ పేర్కొన్నది. హిమసాగర్ రైలు సుమారు 3800 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. దేశంలో అత్యంత ఎక్కువ దూరం ప్రయాణించే రైలు ఇదే. త్రికూట పర్వతాల్లో ఉన్న వైష్ణోదేవి ఆలయానికి ప్రస్తుతం రిజిస్ట్రేషన్లను కూడా నిలిపివేశారు.

## భార్య చనిపోయింది.. ఆమె చెల్లెల్ని పెళ్లాడాడు.. రెండో మరదల్ని కూడా పెళ్లాడుతానని టవరెక్కాడు



**కన్నౌజ్ -నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్‌లో ఓ హైవోల్టేజ్ డ్రామా చోటుచేసుకున్నది. ఓ వివాహిత వ్యక్తి తన భార్య చెల్లెలను పెళ్లి చేసుకునేందుకు ఆరాటపడ్డాడు. ఎలక్ట్రిక్ టవర్ ఎక్కి మరీ తన ప్రేమ నిరసన వ్యక్తం చేశాడు. ఈ ఘటన కన్నౌజ్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. రాజ్ సక్సేనా అనే వ్యక్తి 2021లో తొలిసారి పెళ్లి చేసుకున్నాడు. అయితే అతని భార్య కొన్ని అనారోగ్య కారణాల వల్ల చనిపోయింది. ఈ నేపథ్యంలో అతను ఆమె సోదరిని పెళ్లి చేసుకున్నాడు. రెండేళ్ల తర్వాత మళ్లీ ప్రేమలో పడ్డాడు అతను. చిన్న మరదలును పెళ్లి చేసుకోవాలని అతను తన కోరికను వ్యక్తం చేశాడు. తన భార్య రెండో సోదరిని కూడా తనకు ఇచ్చి పెళ్లి చేయాలని భీష్మించాడు.అయితే గురువారం ఓ వింత ఘటన జరిగింది. తన భార్య సోదరిని పెళ్లి చేసుకోవాలనుకున్న కోరికను భార్యకు చెప్పాడు. ఆ ప్రతిపాదనను ఆమె వ్యతిరేకించింది. దీంతో ఎలక్ట్రిక్ టవర్ ఎక్కి తన డిమాండ్ వ్యక్తం చేశాడు. చిన్న మరదల్ని ఇచ్చి పెళ్లి చేయాలని డిమాండ్ చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు, కుటుంబ సభ్యులు అతన్ని ఒప్పించే ప్రయత్నం చేశారు. సుమారు ఏడు గంటల పాటు అతన్ని వేడుకున్నారు. చిన్న మరదల్ని ఇచ్చి పెళ్లి చేస్తామని హామీ ఇవ్వడంతో అతను టవర్ దికి వచ్చాడు.తన భార్య రెండో సోదరి కూడా తనను ప్రేమిస్తున్నట్లు సక్సేనా చెప్పాడు. ఆమెను ప్రేమిస్తున్నట్లు అతను వెల్లడించాడు.

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియామకం

**న్యూఢిల్లీ-నవభూమి:** ఆర్బీఐ మాజీ గవర్నర్, ఆర్థికవేత్త ఉర్జిత్ పటేల్‌ను అంతర్జాతీయ ద్రవ్య నిధికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారు. కేంద్ర క్యాబినెట్‌కు చెందిన అపాయింట్స్ కమిటీ దీనికి అనుమతి ఇచ్చింది. మూడేళ్ల పాటు ఆయన ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా చేయనున్నారు. 2016 నుంచి 2018 వరకు ఆర్బీఐ గవర్నగా ఉర్జిత్ పటేల్ బాధ్యతలు నిర్వర్తించారు. ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డులో ఆయన భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఐఎంఎఫ్ విధాన పరమైన నిర్ణయాలను ఎగ్జిక్యూటివ్ బోర్డు చూసుకుంటుంది.
అయితే ఆర్బీఐ గవర్నర్‌గా తన పదవీకాలం ముగియక ముందే ఉర్జిత్ పటేల్ రిలీజైన చేశారు. 2016, సెప్టెంబర్ 4వ తేదీన ఆయన ఆర్బీఐ 24వ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఐఎంఎఫ్‌కు సేవలు అందించడం ఉర్జిత్ పటేల్‌కు ఇది రెండోసారి. 1996-1997 మధ్య ఆయన ఐఎంఎఫ్ తరఫున ఆర్బీఐకి పనిచేశారు.

# పార్టీ జెండాలతో కొట్టుకున్న కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు..



**బీహార్-నవభూమి:** బీహార్ రాజధాని పాట్నాలో రాజకీయ ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అధికార పక్షం బీజేపీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు.. పార్టీ జెండాలతోనే ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. గుంపులు గుంపులుగా ఒకరి నొకరు కొట్టుకోవడంతో.. చాలా మందికి గాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అసలు వీరిలా ఎందుకు కొట్టుకున్నారు, కారణం ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ ఇద్దరూ కలిసి నిర్వహించిన 'ఓటర్ అధికార యాత్ర' కార్యక్రమంలో కొందరు వ్యక్తులు.. ప్రధాని మోదీ సహా ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. బీజేపీ అగ్ర నాయకులంతా భగ్గుమన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ కావాలనే ఇలాంటి చర్యలు చేపడుతోందని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యాఖ్యలు చేసిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ సైతం.. మోఈ ఘటనపై స్పందించారు. ప్రధాని మోదీని క్షమించమని అడిగారు. తప్పుడు వ్యాఖ్యలను తాము కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.అయినప్పటికీ బీజేపీ ఈ విషయాన్ని మర్చిపోవడం లేదు. చాలా సీరియస్‌గా తీసుకుని.. మోదీపై, ఆయన తల్లిపై వ్యాఖ్యలకు నిరసనగా బీహార్ రాజధాని పాట్నాలో ర్యాలీ నిర్వహించారు. అయితే దీనికి ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా మరొక ర్యాలీని నిర్వహించారు. ఈ రెండు ర్యాలీలు ఒకదానికొకటి ఎదురు పడటంతో పరిస్థితి అదుపు తప్పింది. ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మొదట మాటల యుద్ధానికి దిగారు. ఆ తర్వాత అది శారీరక దాడులకు దారితీసింది.
ముఖ్యంగా చేతిలో ఉన్న పార్టీ జెండాలతోనే ఇరువైపులా కార్యకర్తలు దాడులు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అందులో చూస్తుంటే.. కార్యకర్తలు తమ చేతుల్లో ఉన్న పార్టీ జెండాల కర్రలను ఆయుధాలుగా ఉపయోగించి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈక్రమంలోనే అనేక మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో పాట్నాలోని ప్రధాన రహదారులు యుద్ధ వారాణాన్ని తలపించాయి. ఈ హింసాత్మక ఘటనతో పాట్నాలో సాధారణ జనజీవనం స్తంభించిపోయింది.ఈ ఘటనపై రాజకీయ నాయకుల స్పందనలు కూడా అంతే ఘాటుగా ఉన్నాయి. బీజేపీ నాయకులు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులు తమను అన్యాయంగా రెచ్చగొట్టారని.. ఈ దాడి వెనుక బీజేపీ ప్రణాళిక ఉందని ఆరోపించారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై, ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ గుణపాఠం నేర్చుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు నితీశ్ కుమార్ ప్రభుత్వం కావాలనే తమ ర్యాలీని అడ్డుకోవడానికి బీజేపీకి సహకరించిందని ఆరోపించారు. తమపై జరిగిన దాడి వెనుక అధికార పార్టీల కుట్ర ఉందని కాంగ్రెస్ నేతలు వాదించారు.

# కొత్త బాధ్యతలు చేపట్టిన ఉర్జిత్ పటేల్

### ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియామకం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ ఐఎంఎఫ్ కార్యనిర్వాహక డైరెక్టర్‌గా నియమితులు అయ్యారు. కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ ఈ నియామకాన్ని ఆమోదించింది. అలా ఆయన మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగ నున్నారు. గతంలో కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఈ స్థానంలో ఉండే వారు. కానీ ఆయన పదవీకాలం ముగియడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఇలా ఐఎంఎఫ్ బోర్డులో భారత్ తరపున ఉర్జిత్ పటేల్ తన వాణిని వినిపించబో తున్నారు.భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో కీలక పదవిని చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయనను ఐఎంఎఫ్‌కి కార్యనిర్వాహక డైరెక్టర్‌గా (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) నియమించింది. ఈ నియామకాన్ని కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ ఆమోదించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. ఇంతకు ముందు ఈ స్థానంలో కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఉండేవారు. అయితే ఆయన పదవీకాలం ముందే ముగియడంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది.ఐఎంఎఫ్‌కి సంబంధించి ఉర్జిత్ పటేల్‌కి ఇది కొత్త అనుభవం కాదు. ఆయన 1990 నుంచి 1995 వరకు ఐఎంఎఫ్‌లో ఆర్థికవేత్తగా పని చేశారు. ఆ తర్వాత 1996-97లో ఐఎంఎఫ్ తరపున ఆర్‌బీఐకి డిప్యుటేషన్ మీద వచ్చి రుణ మార్కెట్లు, బ్యాంకింగ్ సంస్కరణలు, పెన్షన్ ఫండ్ సంస్కరణలపై సలహాలు అందించారు. ఈ సుదీర్ఘ అనుభవం ఆయనకు కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయ పడుతుంది.
ఉర్జిత్ పటేల్ తన కెరీర్‌లో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టక ముందు ఆయన డిప్యూటీ గవర్నర్‌గా కూడా పని చేశారు. ఈ సమయంలో ద్రవ్య విధాన రూపకల్పన, ఆర్థిక పరిశోధన, గణాంకాలు, సమాచార నిర్వహణ వంటి అనేక విభాగాలను పర్యవేక్షించారు. 2016లో రఘురామ్ రాజన్ తర్వాత 24వ ఆర్‌బీఐ గవర్నర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. అయితే 2018 డిసెంబర్‌లో వ్యక్తిగత కారణాలు పేర్కొంటూ పదవి నుంచి తప్పుకున్నారు. ఆర్‌బీఐ చరిత్రలో ఆయన పదవీకాలం చాలా తక్కువగా ఉంది. గవర్నర్‌గా ఆయన హయాంలోనే పెద్ద నోట్ల రద్దు వంటి చారిత్రక నిర్ణయాలు అమలయ్యాయి.ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డులో మొత్తం 25 మంది డైరెక్టర్లు ఉంటారు. వీరు వివిధ సభ్య దేశాలు లేదా దేశాల గ్రూపుల నుంచి ఎన్నికవుతారు. ఐఎంఎఫ్ బోర్డులో భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్‌లతో కూడిన ఒక గ్రూపుగా ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇప్పుడు ఉర్జిత్ పటేల్ ఈ గ్రూపు తరపున బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ప్రపంచ ఆర్థిక విధాన నిర్ణయాలు, రుణాల ఆమోదం వంటి కీలక విషయాల్లో భారత్ తరపున ఆయన తన వాణిని వినిపిస్తారు. ఐఎంఎఫ్‌లో ఈ నియామకం చాలా కీలకమైన సమయంలో జరిగింది. ఇటీవల పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణ సహాయం అందించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉగ్రవాదాన్ని, సరిహద్దు ఉద్రిక్తతలను పెంచడానికి ఇటువంటి నిధులను ఉపయోగిస్తారన్న ఆందోళనలను భారత్ లేవనెత్తింది. ఇటువంటి క్లిష్టమైన అంతర్జాతీయ ఆర్థిక చర్చల్లో భారత్ వాదనలను బలంగా వినిపించడానికి ఉర్జిత్ పటేల్ నియామకం ఉపయోగపడనుంది.ఆయన కేవలం ఆర్‌బీఐ, ఐఎంఎఫ్‌లోనే కాకుండా ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ)లోనూ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. అక్కడి నుంచి కుటుంబ ఆరోగ్య కారణాల వల్ల 2024లో రాజీనామా చేశారు. ఇంతకుముందు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐడీఎఫ్‌సీ లిమిటెడ్ వంటి ప్రైవేట్ రంగ సంస్థల్లోనూ ఆయన పనిచేశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎకనామిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ నుంచి ఎం.ఫిల్, యేల్ యూనివర్శిటీ నుంచి పీహెచ్‌డీ పొందిన ఉర్జిత్ పటేల్... తన విద్య, వృత్తిపరమైన అనుభవంతో ఈ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం అవుతోంది.

# 17వ బిడ్డకు జన్మనిచ్చిన 55 ఏళ్ల మహిళ..

### ఈమె భర్త ఏం పని చేస్తాడో తెలిస్తే షాకే!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈమధ్య కాలంలో ఇద్దరు పిల్లల్ని కనడానికే దంపతులు పదే పదే ఆలోచిస్తున్నారు. వారిని పెంచగలమా, ఆర్థిక భద్రత ఇవ్వగలమా అని ఆలోచిస్తూ.. ఒక్క బిడ్డతోనే పిల్లల్ని కనడం ఆపేస్తున్నారు. ఇక ఇంకొందరు కుటుంబ సభ్యుల ఒత్తిడి వల్ల రెండో బిడ్డకు జన్మనిస్తున్నారు. కానీ ఇంతకు మించి పిల్లల్ని కనేవారి సంఖ్య చాలా తగ్గిపోయింది. ఇలాంటివే ఇప్పటి వరకు మనం చూశాం, అనుభవించాం. కానీ రాజస్థాన్‌కు చెందిన ఓ మహిళ మాత్రం తన 55వ ఏట 17వ సంతానానికి జన్మను ఇచ్చింది. ఇప్పటికే 16 మంది పిల్లలు ఉండగా.. తాజాగా మరో బిడ్డను కని వార్తల్లో నిలిచింది.రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని గిరిజన ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల రేఖ గలబేలియా అనే మహిళకు జడోల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈ ప్రసవం జరిగింది. ఆమె ఇంతకు ముందు 16 మంది పిల్లలకు జన్మను ఇచ్చారు. అయితే వారిలో ఐదుగురు శిశువులు పుట్టిన కొద్ది కాలానికే మరణించారు. బతికి ఉన్న మొత్తం 12 మంది సంతానంలో ఏడుగురు మగ పిల్లలు కాగా.. ఐదుగురు ఆడ పిల్లలు. అయితే ఇందులో ఏ ఒక్కరు కూడా ఇప్పటి వరకు బడి ముఖమే చూడలేదు. ఓ పూట తింటే మరోపూట పస్తులు ఉంటూనే.. వీరంతా పోషకాహార లోపంతో జీవిస్తున్నారు.ముఖ్యంగా రేఖ కుమార్తె శిలా కల్‌బేలియా, భర్త కవ్రా కల్‌బేలియా తమ కుటుంబ దీనస్థితిని వివరించారు. వారు కటిక పేదరికంలో బతుకుతున్నట్లు వెల్లడించారు. ఇల్లు కూడా లేకుండానే తాము జీవనం సాగిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అంతేకాకుండా తాను కేవలం చెత్త ఏరుకుని కుటుంబాన్ని పోషిస్తున్నట్లు కవ్రా కల్‌బేలియా వెల్లడించారు. ఇది మాత్రమే కాకుండా కుటుంబ పోషణ కోసం.. వడ్డీ వ్యాపారుల దగ్గర భారీగా అప్పులు కూడా చేసినట్లు వివరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరు అయినప్పటికీ.. భూమి వారి పేరు మీద లేకపోవడం వల్ల ఆ సహాయం అందుకోలేకపోయినట్లు తెలిపారు.రేఖను పరీక్షించిన గైనకాలజిస్ట్ డాక్టర్ రోషన్ దరాంగి మాట్లాడుతూ.. ఈ ప్రసవం నిజంగా ఒక షాకింగ్ సంఘటన అని చెప్పారు. మొదట రేఖ కుటుంబ సభ్యులు ఆమెకు ఇది నాలుగో ప్రసవం అని తమతో చెప్పినట్లు వైద్యులు వివరించారు. కానీ పరీక్షల తర్వాత నిజం బయట పడిందన్నారు. 55 ఏళ్ల వయసులో ఇంతమంది పిల్లలకు జన్మనిచ్చిన తరువాత కూడా గర్భం ధరించడం వైద్యపరంగా చాలా అసాధారణమైన కేసు అని తెలిపారు. కుటుంబ నియంత్రణపై వారికి అవగాహన లేకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

# 'చమురు కొంటూ పిల్లల ఉసురు తీస్తున్నారు'..

### భారత్, చైనాపై అమెరికా సెనేటర్ సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ-నవభూమి:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తూ భారత్, చైనా దేశాలు పిల్లల మరణాలకు కారణం అవుతున్నాయని అమెరికా సెనేటర్ లింద్రే గ్రాహం సంచలన ఆరోపణలు చేశారు. ఇప్పటికే భారత్ అందుకు మూల్యం చెల్లించుకుంటుందని.. మిగతా దేశాలు కూడా త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకుంటాయని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి గురించి ప్రస్తావిస్తూ.. ఆయన ఈ కామెంట్లు చేశారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెడుతూ మరీ భారత్, చైనాలను బాధ్యులను చేశారు.అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టులో.. "చౌకగా రష్యన్ చమురును కొనుగోలు చేస్తూ.. పుతిన్ యుద్ధాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న భారతదేశం, చైనా, బ్రెజిల్ సహా ఇతర దేశాలకు హెచ్చరిక. మీ కొనుగోళ్ల ఫలితంగా పిల్లలు సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇప్పుడు ఎలా ఫీలవుతున్నారు. పుతిన్‌కు మద్దతు ఇచ్చినందుకు గాను భారత్ మూల్యం చెల్లిస్తోంది. మిగతా దేశాలు కూడా త్వరలోనే చెల్లిస్తాయి" అన్నారు.ఉక్రెయిన్‌పై రష్యా దాడి కొనసాగించడంలో ఆర్థిక వనరులు కీలకం అని లిండ్సే గ్రాహం స్పష్టం చేశారు. పశ్చిమ దేశాలు రష్యా ఆర్థిక వ్యవస్థను బలహీన పరచడానికి వాణిజ్య ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్, చైనా వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడం వల్ల ఆ ఆంక్షల ప్రభావం పూర్తిగా ఉండటం లేదనే వాదిస్తున్నారు. ఈ దేశాలు చౌక ధరలకు రష్యా చమురును కొని.. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నాయన్నారు. కానీ ఈ కొనుగోళ్ల ద్వారా రష్యా సైనిక కార్యకలాపాలకు, ఆయుధాలకు నిధులు లభిస్తున్నాయని పేర్కొన్నారు.ఇటీవలే ఎన్బీసీ మీట్ ది ప్రెస్‌లో కూడా రష్యా చమురు కస్టమర్లపై ఒత్తిడి పెంచి యుద్ధాన్ని ఆపాలని నిర్ణయించుకున్నామన్నారు. చమురు, గ్యాస్‌లు నుంచి ఆదాయం లేకపోతే రష్యా కుప్పకూలిపోతుందని చెప్పుకొచ్చారు. అలాగే భారత్, చైనా, బ్రెజిల్‌ను అణిచివేయడమే తమ లక్ష్యం అని కూడా వెల్లడించారు. ఇది మాత్రమే కాకుండా గతంలో భారత్ నుంచి రష్యా చమురును ఎవరూ కొనుగోలు చేయొద్దని కూడా ఐరోపా సమాఖ్య దేశాలను ఆయన హెచ్చరించారు.

## సర్వే కోసం గ్రామానికి వెళ్లిన గూగుల్ మ్యాప్స్ బృందం.. దొంగలుగా భావించి గ్రామస్తులు దాడి



**లక్నో-నవభూమి:** సర్వే కోసం గూగుల్ మ్యాప్స్ బృందం ఒక గ్రామానికి వెళ్లింది. అక్కడ వారు ఫొటోలు తీయడాన్ని గ్రామస్తులు అనుమానించారు. ఆ బృందాన్ని దొంగలుగా భావించి దాడి చేశారు. చివరకు పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం గూగుల్ మ్యాప్స్ బృందం బిర్హార్ గ్రామానికి వెళ్లింది. వాహనాలపై అమర్చిన పరికరాలు, కెమెరాలతో ఆ గ్రామ రోడ్లను ఆ బృందం ఫొటోలు తీసి మ్యాపింగ్ చేస్తున్నది.
కాగా, ఆ గ్రామంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో ఈ బృందం చోరీల కోసం సమాచారాన్ని సేకరిస్తున్నట్లు గ్రామస్తులు అనుమానించారు. గూగుల్ మ్యాప్స్ బృందాన్ని వారు చుట్టుముట్టారు. వాహనాన్ని అడ్డుకుని ప్రశ్నించారు. ఇరు వర్గాల మధ్య మాటామాటా పెరుగడంతో పరిస్థితి ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఆ బృందాన్ని గ్రామస్తులు కొట్టారు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. సర్వే బృందాన్ని, గ్రామస్తులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే తాము దొంగలు కాదని, గ్రామాన్ని మ్యాపింగ్ చేస్తున్నామని గూగుల్ మ్యాప్స్ బృందం స్థానికులకు వివరించారు. దీంతో గ్రామస్తులు శాంతించారు. అయితే గ్రామస్తుల దాడిపై గూగుల్ మ్యాప్స్ బృందం ఎలాంటి ఫిర్యాదు చేయలేదని పోలీస్ అధికారి తెలిపారు. గ్రామంలో సర్వే కోసం వారు అనుమతి పొందినట్లు వెల్లడించారు.

## కోడ్రైవర్‌కు స్టీరింగ్ అప్పగించి.. బస్సులోనే ప్రాణాలు వదిలిన డ్రైవర్



**ఇండోర్-నవభూమి:** రాజస్థాన్‌లో హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. డ్రైవింగ్ సమయంలో డ్రైవర్ అనారోగ్యానికి గురికావడంతో.. ముందు జాగ్రత్తగా స్టీరింగ్ కో డ్రైవర్‌కు ఇచ్చి ప్రయాణికులను కాపాడాడు. అనంతరం బస్సులోనే ప్రాణాలు వదిలాడు.వివరాల్లోకి వెళితే.. సతీశ్ రావు అనే వ్యక్తి ఇండోర్ నుంచి జోధ్‌పూర్ వెళ్లే ప్రైవేట్ బస్సును నడుపుతున్నాడు. అయితే, మార్గం మధ్యలో అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ముందు జాగ్రత్తగా కో డ్రైవర్‌ను డ్రైవింగ్ చేయమని చెప్పాడు. డ్రైవింగ్ సీట్‌లో నుంచి పక్కకు జరిగి కూర్చున్నాడు. ఇంతలో హెల్పర్ సమీపంలోని మెడికల్ స్టోర్ వద్దకు వెళ్లగా.. అది మూసివేసి ఉంది. వేరేచోటుకు వెళ్తున్న క్రమంలోనే సతీశ్ రావు కూర్చున్న చోటే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో బస్సులోని వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అయితే, చివరి నిమిషంలో స్టీరింగ్ హెల్పర్‌కు ఇవ్వడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సేఫ్‌గా ఉన్నారు. అయితే, అతడు గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధరించారు.

## ఆరోపణలను కొట్టిపారేసిన వైష్ణవోదేవి బోర్డు



**కాట్రా-నవభూమి:** వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా.. ఆ సూచనలను పట్టించుకోలేదని వస్తున్న ఆరోపణలను శ్రీ మాతా వైష్ణవో దేవి బోర్డు కొట్టిపారేసింది. ఆగస్టు 26వ తేదీన మధ్యాహ్నమే యాత్రను నిలిపివేసినట్లు బోర్డు చెప్పింది. క్లౌడ్‌బస్ట్ జరడానికి ముందే భక్తుల క్షేమం దృష్ట్యా తాము ఆ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. అయితే త్రికూట పర్వతాల్లో జరిగిన ప్రాణ నష్టం గురించి మాత్రం బోర్డు ఎటువంటి వివరాలను ప్రకటించలేదు. కాట్రా బెల్ట్ రూట్లో ఉన్న త్రికూట పర్వత శ్రేణుల్లో క్లౌడ్‌బస్ట్ వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 34 మంది యాత్రికులు చనిపోయారు. మరో 18 మంది గాయపడ్డారు.వాతావరణ హెచ్చరికలు పట్టించుకోకుండా యాత్రను కొనసాగించినట్లు గురువారం పలు మీడియాల్లో కథనాలు వెల్లబడ్డాయి. యాత్రికుల భద్రత గురించి ఏమాత్రం బాధ్యత లేదని ఆరోపించారు. ఆగస్టు 26వ తేదీన జరిగిన విపత్తు పట్ల తీవ్ర బాధను వ్యక్తం చేస్తున్నట్లు బోర్డు తెలిపింది. మీడియా కథనాలను బోర్డు తప్పుపట్టింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నది. ఆగస్టు 26వ తేదీన ఉదయం 10 గంటల వరకు యాత్ర మార్గం క్లియర్‌గా ఉందన్నారు. ఆ సమయంలో యాత్ర నార్మల్‌గా జరిగినట్లు చెప్పారు. హెలికాప్టర్ సేవల్ని కూడా కొనసాగించారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టాఫ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ టాస్క్ ఫోర్స్.. యాత్రికుల మార్గంలో పహారా కాసినట్లు బోర్డు తెలిపింది. స్వల్ప స్థాయి వర్షాలు పడనున్నట్లు హెచ్చరిక రావడంతో తక్షణమే రిజిస్ట్రేషన్లను ఆపేశామన్నారు. అప్పటికే చాలా మంది యాత్రికులు తమ యాత్రను పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. వేలాది మంది యాత్రికులు కాట్రా చేరుకున్నారు. కాట్రా నుంచి అధ్కువారి కొత్త మార్గాన్ని ఆగస్టు 24వ తేదీ నుంచే మూసివేశారు.

## రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో క్లౌడ్‌బస్ట్.. శిథిలాల్లో చిక్కుకున్న అనేక కుటుంబాలు



రుద్రప్రయాగ్: ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో క్లౌడ్‌బస్ట్‌తో కుంభవృష్టి కురిసింది. దీంతో భారీ స్థాయిలో అక్కడ వరద, బురద పొంగిపొర్లింది. దీని వల్ల వందల సంఖ్యలో కుటుంబాలు ఆ శిథిలాల్లో చిక్కుకున్నారు. అనేక మంది ట్రాప్ అయినట్లు శుక్రవారం అధికారులు తెలిపారు. బుస్కేదర్ తహసిల్లోని బరేత్ దుంగర్ టోక్‌తో పాటు చమోలీలోని దేవల్ ప్రాంతంపై తీవ్ర ప్రభావం పడింది.క్లౌడ్‌బస్ట్‌కు చెందిన విషయాన్ని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ కన్ఫర్మ్ చేశారు. జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన రిలీఫ్, రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టినట్లు తెలిపారు. అధికారులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. బరేత్ దుంగర్ టోక్, దేవల్ ప్రాంతాల్లో శిథిలాల ప్రవాహంలో కొన్ని కుటుంబాలు చిక్కుకున్నట్లు సీఎం ధామి తన ప్రకటనలో తెలిపారు.

# విదేశాంగ విధానంలో మోదీ తడబాట్లు

దేశానికి విదేశాంగ విధానం అనేది ఒక పట్టుగొమ్మలాంటిది. అది సరిగా నడిచినపుడే దేశ ఆర్థిక వ్యవస్థ, భద్రతా పరిస్థితులు, అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచంలో ప్రతిష్ఠ అన్నీ స్థిరంగా, సమతౌల్యంగా ఉంటాయి. కానీ గత పదకొండేళ్లుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన విదేశాంగ విధానంలో స్పష్టత కన్నా గందరగోళం, సమతౌల్యం కన్నా వ్యక్తిగత ప్రతిష్ఠాధారిత దౌత్యక్రీడలు ఎక్కువయ్యాయని గమనించవచ్చు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే "భారత్%–%పాక్ మధ్య యుద్ధం నేను ఆపాను" అని చెప్పినపుడు, పార్లమెంట్‌లో మోదీ ఒక్క మాట కూడా ఖండించకపోవడం ఒక ఘోరమైన తడబాటు. మన దేశం ఏనాడూ మూడో దేశానికి కశ్మీర్ సమస్యలోనూ, పాకిస్థాన్ అంశంలోనూ జోక్యం చేసుకునే అవకాశాన్ని ఇవ్వలేదు. కానీ ట్రంప్ వాణిజ్య ఒప్పందం సాకుగా చూపి మోదీని ఒప్పించానని ప్రకటించడం, అది నిజమా కాదా అన్న సందేహం మిగిలిపోవడం, దౌత్య పరంగా దేశ గౌరవాన్ని దెబ్బతీయడం అనివార్యం. అంతేకాకుండా, అమెరికా వాణిజ్య సుంకాల విధానం మన ఉత్పత్తులపై భయంకర ప్రభావం చూపినపుడు, అది మోదీ ప్రభుత్వ విదేశాంగ వైఫల్యానికి స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. చరిత్రలో చూస్తే, మన విదేశాంగ విధానం ఎంతో దృఢమైన పునాది మీద సాగింది. పండిట్ నెహ్రూ అలీన విధానంతో భారతదేశాన్ని ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో ఒక ప్రత్యేక స్థానంలో నిలిపారు. సోవియట్ యూనియన్‌తోనూ, అమెరికాతోనూ సమాన సంబంధాలు కొనసాగించడం, ఒక వైపు బలమైన స్నేహం, మరోవైపు స్వతంత్ర నిర్ణయాధికారాన్ని కాపాడుకోవడం ఆయన దౌత్య ధోరణి. ఇందిరా గాంధీ 1971 యుద్ధ సమయంలో అమెరికా ఒత్తిళ్లకు లొంగకుండా బంగ్లాదేశ్ ఆవిర్భావాన్ని సాధించడం దౌత్య ధైర్యానికి నిదర్శనం. పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలు విధించినా వెనకడుగు వేయకపోవడం, దేశ గౌరవాన్ని కాపాడిన ఘనత. పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో పాటు ప్రపంచ దేశాలతో సంబంధాలు విస్తరించడం, మన్మోహన్ సింగ్ కాలంలో అమెరికాతో అణు ఒప్పందం కుదరడంఇవి కాంగ్రెస్ హయాంలో సాధించిన విదేశాంగ విజయాలు.అయితే మోదీ కాలంలో పరిస్థితి వేరుగా మారింది. ఒక దేశాధినేతగా ఆయన అమెరికా అంతర్గత ఎన్నికల్లో "హౌడీ మోదీ" ర్యాలీ ద్వారా ట్రంప్‌కు మద్దతు తెలపడం, తరువాత "నమస్తే ట్రంప్" పేరుతో గుజరాత్‌లో భారీ సభ ఏర్పాటు చేయడంఇవి దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రతిష్ఠకే ఉపయోగపడ్డాయి. కానీ దాని మూల్యం ఇప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ చెల్లిస్తోంది. అమెరికా మన ఉత్పత్తులపై 50 శాతం వరకు సుంకాలు విధించడంతో వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, చిన్న వ్యాపారాలు తీవ్ర దెబ్బతిన్నాయి. జీఎస్టీ భారం ఇప్పటికే ముంచేసిన ఈ రంగాలు ఇప్పుడు అమెరికా సుంకాలతో పూర్తిగా మూసివేత దిశగా వెళ్తున్నాయి. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతోంది, ఎంఎస్‌ఎంఈలు పతనమవుతున్నాయి. విదేశాంగ విధానం దేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడలేకపోతే, అది ప్రజల భవిష్యత్తును బలి చేయడమే అవుతుంది.ఇక చమురు విషయంలోనూ మోదీ ప్రభుత్వ తడబాటు స్పష్టంగా కనబడుతోంది. రష్యా నుండి తక్కువ ధరలకు చమురు తెచ్చుకున్నప్పటికీ ఆ ప్రయోజనం వినియోగదారుడికి చేరడం లేదు. యూపీఏ కాలంలో ముడి చమురు ధరలు 150 డాలర్లకు చేరినా రూ.60కి పెట్రోలు అందించగలిగారు. కానీ ఇప్పుడు 80 డాలర్లకే ముడి చమురు దొరకుతున్నా రూ.110కే పెట్రోలు కొనాల్సి వస్తోంది. ఈ లాభాలు అంబానీ, అదానీల రిఫైనరీలకే వెళ్తున్నాయని వార్తలు రావడం, ప్రభుత్వ దౌత్య ధోరణి పెద్ద వ్యాపార వర్గాలకే మేలు చేస్తోందనే అనుమానాలు పెంచుతోంది. దేశ విదేశాంగ విధానాన్ని వ్యాపార వర్గాల ప్రయోజనాలకే వాడుకోవడం మోదీ విధానాల లక్షణంగా మారింది.దీని ఫలితంగా పక్క దేశాలతోనూ సంబంధాలు క్షీణించాయి. ఒకప్పుడు భారత్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు ఇప్పుడు వైరి భావనలోకి జారాయి. చైనాతో వివాదాలు పెరుగుతూనే ఉన్నాయి. ఇంతకు ముందు మన దేశాన్ని ఆసియాలో శాంతి స్థిరత్వానికి ప్రతీకగా చూసేవారు. కానీ ఇప్పుడు మిత్ర దేశాలు కూడా జాగ్రత్తగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడింది. విదేశాంగ విధానంలో సమతౌల్యం కోల్పోతే అది దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వానికి నేరుగా ముప్పు అని ఇదే నిరూపిస్తోంది.ఇంకా ఒక ముఖ్యాంశం ఏమిటంటే, విదేశాంగ విధానం అనేది ఒక వ్యక్తి ప్రతిష్ఠకోసం వేదిక కాదు. అది దేశ ప్రజల ప్రయోజనాల కోసం రూపొందించబడాలి. కానీ మోదీ శైలి ఏమిటంటే, ఎక్కడికెళ్లినా భారీ ర్యాలీలు, వ్యక్తిగత ఇమేజ్ బిల్డింగ్ కార్యక్రమాలు. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, యూరప్‌ఎక్కడైనా ఆయన సందర్శనలు ఒక మాస్ మీటింగ్‌లా కనిపిస్తాయి. అవి ఆయన రాజకీయ ప్రతిష్ఠను పెంచినప్పటికీ దేశానికి అంతగా ఉపయోగపడిన ఉదాహరణలు కనబడటం లేదు. విస్తృతమైన వాణిజ్య ఒప్పందాలు, దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదరకుండా, ఒక్కొక్కదానిపై తాత్కాలిక ఒత్తిడి, వ్యక్తిగత సంబంధాలపై ఆధారపడటం వల్లే ఇప్పుడు మన ఆర్థిక, దౌత్య పరిస్థితి సంక్షోభంలో పడింది.ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం అని మోదీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. కానీ ఆ ఎదుగుదల ప్రజలకు ఎంత ప్రయోజనం తెచ్చింది అన్నది ప్రశ్నార్థకమే. నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. ధరలు అదుపులో లేవు. అంతర్జాతీయ వాణిజ్యంలో మన వాటా ఆశించినంతగా పెరగలేదు. అమెరికా సుంకాల వల్ల వస్త్ర పరిశ్రమ, ఆక్వా రైతులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కొత్త మార్కెట్లను వెతకాల్సింది పోయి, ప్రభుత్వం వ్యక్తిగత ప్రతిష్ఠాపై దృష్టి పెట్టడం దేశానికి నష్టమే.విదేశాంగ విధానంలో మోదీ తడబాట్లు ఒకటో రెండో కాదని, అవి వ్యవస్థాత్మకంగా ఉన్నాయని స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు చైనాతో సరిహద్దు వివాదాలు, మరోవైపు పాకిస్థాన్‌తో శాంతి చర్చల్లో గందరగోళం, అమెరికా ఒత్తిళ్లకు లోనవడం, పక్క దేశాలతో సంబంధాల క్షీణతఇవి అన్నీ కలిపి దేశ ప్రతిష్ఠకు, భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి నష్టం చేస్తున్నాయి. అందువల్ల, అమెరికా సుంకాల యుద్ధం ఒక హెచ్చరికగా తీసుకోవాలి. దేశ విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఇమేజ్, పార్టీ ప్రయోజనాల కోసం కాకుండా, దేశ ప్రజల భవిష్యత్తు కోసం మలచుకోవాలి. ఎగుమతుల కోసం ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్లు సృష్టించుకోవాలి. వినియోగదారులపై భారం తగ్గే విధంగా చమురు ప్రయోజనాలను పంపిణీ చేయాలి. పక్క దేశాలతో మళ్లీ విశ్వాసపూర్వక సంబంధాలను నెలకొల్పుకోవాలి. అప్పుడు మాత్రమే విదేశాంగ విధానం దేశానికి నిజమైన పట్టుగొమ్మగా మారుతుంది. లేదంటే అది వ్యక్తిగత మేకప్ కే పరిమితమై, ప్రజల కష్టాలను మరింత పెంచుతుంది.

# రాజ్యాంగ రచనలో అంబేడ్కర్ త్యాగం వెలకట్టలేనిది



**వ్యక్తి నైతిక విలువలే రాజ్యాంగ స్ఫూర్తి సామాజిక, ఆర్థిక సమానత్వానికి పెద్దపీట**

1947 ఆగస్టు 3 న స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి వర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను న్యాయ శాఖ మంత్రిగా కాంగ్రెస్ నియమించింది. డా.అంబేడ్కర్ కి ఇష్టమైన ప్లానింగ్ శాఖ ఇవ్వకుండా, న్యాయశాఖ మంత్రిగానే చేర్చారు.


ఆయన మంత్రివర్గంలో చేరినా, కాంగ్రెస్‌లో మాత్రం అసలు చేరలేదు. ఆయన మేధాశక్తిని వినియోగించుకోవడంలో కాంగ్రెస్ విఫలమైంది. 1947 ఆగస్టు 15 న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. రాజ్యాంగ పరిషత్తు కింద 22 కమిటీలు ఏర్పాటు చేశారు. వాటిలో ప్రధానమైనది రాజ్యాంగ రచనా సంఘం. 1947 ఆగస్టు 29 న భారత రాజ్యాంగ రచనా సంఘానికి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. సభ్యులుగా అల్లాడి కుప్పుస్వామి అయ్యర్, గోపాలస్వామి అయ్యర్, కె.ఎమ్. మున్షీ, సయ్యద్ మహ్మద్ సాదుల్లా, బి.ఎల్. మిత్రా, డి.పి. షేత్ ఉన్నా, వీళ్ళంతా అసలు సహకరించలేదు. రాజ్యాంగ రచన బాధ్యత మొత్తం డా.అంబేడ్కర్ మీదే పడింది. 1947 ఆగస్టు 30 న భారత రాజ్యాంగ పరిషత్తు తొలి సమావేశం జరిగింది. అప్పట్లో దేశం తూర్పు, ఉత్తర సరిహద్దుల్లో మత ఘర్షణలు తీవ్రమయ్యాయి.

అంబేడ్కర్ తూర్పు బెంగాల్ నుండి ఎన్నికైనా, దేశ విభజనతో ఆయన సభ్యత్వం రద్దు అయ్యింది. కాంగ్రెస్, చేసేది లేక బొంబాయి నుండి యం.ఆర్. జయకర్ రాజీనామా చేయించి ఆ స్థానంలో డా.అంబేడ్కర్‌ను రాజ్యాంగ సభకు పంపింది.

రాజ్యాంగ రచనలో డా.అంబేడ్కర్ త్యాగం "క్షణం తీరిక లేదు – దమ్మిడీ ఆదాయం లేదు" అన్న చందాన, అహర్నిశలూ శ్రమించారు. రాజ్యాంగ రచన వల్ల ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. అనుయాయులు ఆందోళన చెందగా, ఆయన ఇలా అన్నారు: "మానవుని జీవితం తాత్కాలికం, కానీ రాజ్యాంగ చట్టం శాశ్వతం."దేశ ప్రయోజనం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమని స్పష్టంగా చెప్పారు.

డా.అంబేడ్కర్ వ్యక్తిగత జీవితం

ఆరోగ్య సమస్యల కారణంగా ప్రత్యేక వైద్యులను నియమించారు. డాక్టర్ . సవితా కబీర్ రోజూ





రాత్రింబవళ్ళు చూసుకున్నారు. 1948 ఏప్రిల్ 15న ఆమెను వివాహం చేసుకున్నారు. 1948 నాటికి రాజ్యాంగ రచన పూర్తి ఒకే ఒక్కడిగా భారత రాజ్యాంగాన్ని రూపొందించి తన ప్రతిభను చరిత్రలో చెరగని అక్షరాలతో రాశారు. మనుస్మృతిని తగలబెట్టి, కొత్త రాజ్యాంగాన్ని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికన నిర్మించారు.

"ప్రవేశికలోని విలువల ప్రస్తుత సమాజంలో ప్రాముఖ్యత."

భారత రాజ్యాంగ ప్రవేశికఒక సాధారణ మాటల సమాహారం కాదుబీ అది మన దేశపు ఆత్మను ప్రతిబింబించే అద్దం. స్వాతంత్ర్య సమర యోధుల కలలు, త్యాగాలు, సమానత్వం కోసం జరిపిన పోరాటం ఈ ప్రవేశికలోని ప్రతి పదంలో నిక్షిప్తమై ఉన్నాయి. నేడు మన సమాజంలో ఈ విలువల ప్రాముఖ్యతను పరిశీలిస్తే, అవి కేవలం చట్టపరమైన మాటలు కాదు –ప్రతి పౌరుడి జీవితాన్ని నడిపించే దిశానిర్దేశాలు.

1. సార్వభౌమత్వం ప్రవేశిక మనకు ఇచ్చిన సార్వభౌమత్వం అంటే మనం ఇతర దేశాల ఆధీనంలో లేని స్వతంత్ర జాతి అని అర్థం. నేటి గ్లోబల్ రాజకీయాల్లో, ఆర్థిక ఒత్తిళ్లలో మన జాతీయ స్వాభిమానాన్ని కాపాడుకోవడంలో ఇది చాలా ముఖ్యమైనది. 2. సామాజిక న్యాయం) మన సమాజంలో కుల వివక్ష, ఆర్థిక అసమానతలు, రాజకీయ లోపాలు ఇంకా ఉన్నాయి. అంబేడ్కర్ చెప్పినట్టుగా, రాజ్యాంగం ఇచ్చిన హక్కులు "సామాజిక, ఆర్థిక సమానత్వం" ద్వారా మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యంగా మారతాయి. నేటి పేద–




ధనిక అంతరాన్ని తగ్గించడంలో ఈ విలువ అనివార్యం. 3. స్వేచ్ఛ మాట, ఆలోచన, విశ్వాసం, పూజ, ఆచరణ స్వేచ్ఛలు ప్రతి మనిషి గౌరవానికి పునాది. నేటి కాలంలో అసహనం, మతమౌఢ్యం, విభజన వాతావరణంలో ఈ స్వేచ్ఛ విలువ మరింత ప్రాధాన్యత సాధించింది.

4. సమానత్వం ప్రవేశికలోని "సమానత్వం" విలువ కుల, మత, లింగ, భౌగోళిక వ్యత్యాసాలను తొలగించడానికి మార్గదర్శకం. నేటి పరిస్థితుల్లో మహిళా హక్కులు, అణగారిన వర్గాల హక్కులు, మైనారిటీల రక్షణలో ఈ విలువ జీవంతంగా ఉండాలి.

5. సోదరభావం

%సోదరభావం లేకపోతే ప్రజాస్వామ్యం నిలబడదు. నేటి కాలంలో హింస, ద్వేషం, విభజనల మధ్య జాతి ఏకత కోసం సోదరభావం విలువ అత్యంత ప్రాముఖ్యమైనది.

ప్రవేశికలోని విలువలు ఒకే తరానికి పరిమితం కావుబీ అవి ఎప్పటికీ ప్రస్తుతమై ఉండే శాశ్వత మార్గదర్శకాలు. ఈ విలువలు మనం పాటిస్తేనే సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సోదరభావంతో కూడిన నిజమైన ప్రజాస్వామ్య భారతదేశాన్ని నిర్మించగలం.

ప్రవేశికలోని విలువలు కేవలం రాజ్యాంగంలో లిఖిత పదాలు మాత్రమే కావుబీ అవి మన జాతి ఆత్మను ప్రతిబింబించే శాశ్వత మార్గదర్శకాలు. వాటిని ఆచరిస్తేనే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావంతో కూడిన నిజమైన ప్రజాస్వామ్య భారతదేశాన్ని నిర్మించగలము.

భారత్ రాజ్యాంగ ప్రవేశిక – స్ఫూర్తి. విలువలు

భారత రాజ్యాంగ ప్రవేశిక కేవలం ఒక ముఖవాక్యం మాత్రమే కాదు. ఇది రాజ్యాంగం మొత్తానికి దిశా నిర్దేశం చేసే స్ఫూర్తి. డాక్టర్ బి. ఆర్. బాబాసాహెబ్ అంబేడ్కర్ మాటల్లో, ప్రవేశిక రాజ్యాంగ తత్వాన్ని, ఆత్మను, లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది.




ప్రవేశికలోని ప్రధాన విలువలు

న్యాయం %–% సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన న్యాయం అందించడం. కులం, మతం, వర్గం అనే భేదాల్లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం. స్వేచ్ఛ – ఆలోచన, వ్యక్తీకరణ, విశ్వాసం, మతాచరణలో స్వేచ్ఛ. ప్రజల ఆలోచనలు నిర్భయంగా వెలిబుచ్చే స్వేచ్ఛ. సమానత్వం – హక్కులు, అవకాశాలు, గౌరవంలో సమానత్వం. జననం వల్ల తేడాలు కాకుండా, ప్రతీ పౌరుడికి సమాన హక్కులు.సోదరభావం – దేశ ఏకత్వం, సమగ్రత, సఖ్యత. భారతీయులందరిని ఒకే కుటుంబంగా కట్టిపడేసే బంధుత్వం. రాజ్యాంగ ప్రవేశిక ప్రాధాన్యం ప్రవేశిక రాజ్యాంగానికి హృదయం, ప్రజాస్వామ్యానికి దిక్సూచి. ఇది దేశపు ప్రజాస్వామ్య స్వరూపంను స్పష్టంగా నిర్దేశిస్తుంది. ఇది పీడితులు, అణగారిన వర్గాలు, శ్రమజీవులకు ఆశాకిరణం. ఇది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం విలువలపై నిలబడ్డ జాతి పునాది.

**డాక్టర్. బి. ఆర్. అంబేడ్కర్ దృష్టి**

డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ ప్రవేశికను "రాజ్యాంగ తత్వం, స్ఫూర్తి"గా విశదీకరించారు. అది కేవలం మాటల సమాహారం కాదు, దేశ భవిష్యత్తుకు మార్గదర్శక శక్తి.

"భారత రాజ్యాంగ ప్రవేశిక – ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి, న్యాయం–స్వేచ్ఛ–సమానత్వానికి నిత్య దీప్తి."

మన భారత రాజ్యాంగం.

**( భారత రాజ్యాంగ రచన కమిటీ ఏర్పాటైన రోజు సందర్భంగా వ్యాసం )**

**( పరిశోధన సోషల్ మీడియా సేకరణ,)**


**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**


# కీలక ఖనిజాలు - భూభౌగోళిక ఆధిపత్యం



ఆధునిక ప్రపంచ?యుగం సాంకేతికత మీద నిలబడి ఉంది. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ కార్లు, ఉపగ్రహాలు, రక్షణ పరికరాలు వంటి అధునాతన ఆవిష్కరణలన్నీ ఒక అదృశ్య మూలానికి అనుసంధానించబడి ఉన్నాయి. అదే కీలక ఖనిజాలు. లిథియం, కోబాల్ట్, నికెల్, రేర్ ఎర్త్స్ వంటి ఈ ఖనిజాలు ఆధునిక నాగరికతను ముందుకు నడిపించే నాడీ వ్యవస్థ. ఇవి లేకపోతే ఇంధన మార్పిడి సాధ్యం కాదు. రక్షణ వ్యవస్థల ఆధునీకరణ కేవలం ఒక ఊహగా మాత్రమే మిగిలిపోతుంది. కాబట్టి, ఇవి కేవలం పరిశ్రమలకు అవసరమయ్యే వనరులు మాత్రమే కాదు, ఒక దేశ భద్రత, సాంకేతిక ఆధిపత్యం, ఆర్థిక శక్తికి పునాది.

**దిగుమతులపై ఆధారపడటం:**


కీలక ఖనిజాల అవసరంలో మన దేశం దాదాపు 90% దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఈ పరిస్థితి ఆర్థికంగానూ, వ్యూహాత్మకంగానూ ఒక బలహీనత. ధరలు పెరగడం, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం, లేదా ఒక దేశం రాజకీయంగా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వంటివి మన దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలవు. చైనా ఈ బలహీనతను ఇప్పటికే తన ఆధిపత్యానికి ఆయుధంగా ఉపయోగించుకుంటోంది. ప్రపంచ రేర్ ఎర్త్ మార్కెట్‌లో చైనా వాటా దాదాపు 60%–%70% వరకు ఉంది. చైనా తన ఎగుమతులపై పరిమితులు విధిస్తే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థే కుదిపివేయబడుతుంది. అమెరికా, యూరప్ వంటి శక్తివంతమైన దేశాలు కూడా ఈ పరిస్థితిని ఎదుర్కొన్నాయి. నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ ఒక

**వ్యూహాత్మక ముందడుగు:**

ఈ పరిస్థితికి పరిష్కారంగా, 2025 జనవరి 29న భారతదేశం "నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్"ను ఆమోదించింది. ?34,300 కోట్ల వ్యూహాత్మక పెట్టుబడితో రూపొందించబడిన ఈ ప్రణాళిక కేవలం ఒక ఆర్థిక పథకం కాదుబీ ఇది దేశ భద్రతకు ఒక రోడ్‌మ్యాప్. ఖనిజాల అన్వేషణ, వాటిని శుద్ధి చేసే కేంద్రాలు, రీసైక్లింగ్ యూనిట్లు, నిల్వ కేంద్రాలు ఇవన్నీ కలిపి దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తాయి. ఈ మిషన్ వెనుక ఉన్న స్పష్టమైన సందేశం ఒక్కటే: "భారతదేశ భవిష్యత్తు ఇకపై ఇతరుల చేతుల్లో ఉండకూడదు."

**భూభౌగోళిక కోణం:**

ఖనిజాల ఆధారంగా శక్తి సమీకరణాలు మారుతున్నాయి. ప్రస్తుతం కీలక ఖనిజాల చుట్టూ ప్రపంచ రాజకీయాలు తిరుగుతున్నాయి. చైనా ఇప్పటికే ఈ రంగంలో గుత్తాధిపత్యాన్ని నెలకొల్పింది. దానికి పోటీగా అమెరికా '



మినరల్స్ సెక్యూరిటీ పార్టనర్షిప్ ' పేరుతో మిత్రదేశాలతో చేతులు కలిపింది. యూరప్ రీసైక్లింగ్‌పై దృష్టి సారించి తన సరఫరా గొలుసును బలపరుస్తోంది. ఆస్ట్రేలియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి దేశాలు కొత్త భూభౌగోళిక మైదానాలుగా మారాయి. ఈ మారుతున్న ప్రపంచంలో భారతదేశం తన స్థానాన్ని పటిష్టంగా నిర్మించుకోవాలి. ?భారత్ ఇప్పటికే ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబిల్) ద్వారా ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని గనుల్లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించింది. ఇది మైనింగ్ డిప్లొమసీకి ఒక కొత్త రూపం. అయితే ఇక్కడ పోటీ చాలా కఠినంగా ఉంటుంది. చైనా మౌలిక సదుపాయాల పెట్టుబడుల ద్వారా ఆ దేశాలను ఆకర్షిస్తే, భారతదేశం న్యాయం, స్థిరత్వం, సుస్థిరత వంటి విలువలతో ఆ దేశాల విశ్వాసాన్ని గెలుచుకోవాలి.

?సవాళ్లు:

పర్యావరణం, సాంకేతికత, రాజకీయ పోటీ

?ఈ మిషన్‌లో సవాళ్లు చాలా పెద్దవి. భూగర్భంలోని ఖనిజాలను వెలికితీయడం సులభం కాదు. దీనికి అధునాతన సాంకేతికత, భారీ పెట్టుబడి, ఎక్కువ సమయం అవసరం. తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం తప్పదు. అటవీ ప్రాంతాల్లో గనులు ఏర్పాటు చేస్తే స్థానిక జీవనోపాధులు దెబ్బతింటాయి. అంతర్జాతీయంగా చైనా వంటి దేశాలతో పోటీ పడటం కూడా సులభం కాదు. మన దేశంలో శుద్ధి, రీసైక్లింగ్ టెక్నాలజీలు ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉన్నాయి.

**పరిష్కారం–సమన్వయం, దీర్ఘదృష్టి:**

ప్రభుత్వం ఇప్పటికే పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, ప్రైవేట్ పెట్టుబడిదారులందరినీ ఈ మిషన్‌లో భాగస్వాములను చేయడానికి ప్రయత్నిస్తోంది. రీసైక్లింగ్‌కు ప్రోత్సాహకాలు, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం, విదేశీ మైనింగ్ భాగస్వామ్యాలు. ఇవన్నీ సరైన దిశలో పడుతున్న అడుగులు. అయితే ఇక్కడ అన్ని వర్గాల మధ్య సమన్వయం అత్యంత కీలకం. పరిశ్రమలు కేవలం లాభం మాత్రమే కాకుండా సుస్థిరతను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. పరిశోధకులు కొత్త టెక్నాలజీలపై దృష్టి పెట్టాలి. ఒక ప్రజాస్వామ్య దేశంగా పర్యావరణ బాధ్యతను ప్రాధాన్యంగా చూడాలి. ఇది కేవలం ప్రభుత్వ పని కాదుబీ ఇది ఒక జాతీయ కర్తవ్యం.

**భవిష్యత్తు కోసం ఖనిజాల స్వయం సమృద్ధి:**

కీలక ఖనిజాలు కేవలం భూగర్భ సంపద కాదు. ఇవి భవిష్యత్తు యుద్ధాల భాష. ఏ దేశం ఈ ఖనిజాలను నియంత్రిస్తుందో, అది ప్రపంచ శక్తిని కూడా నియంత్రించగలదు. భారతదేశం తన భవిష్యత్తును ఇతరుల చేతుల్లో ఉంచలేదు. అందువల్ల, నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ అనేది కేవలం ఒక అభివృద్ధి ప్రణాళిక మాత్రమే కాదు. అది ఒక స్వాతంత్ర్య నిర్వచనం. రేపటి తరాలకు "ఖనిజాల స్వయం సమృద్ధి, సాంకేతిక ఆధిపత్యం, భద్రతా స్వరూపం" అనే వారసత్వాన్ని అందించడం మన సమాజం, మన ప్రభుత్వానికి ఒకే లక్ష్యం కావాలి.


**జనక మోహన రావు దుంగ**
**8247045230**


## జలదిగ్బంధం

నింగి కమ్మిన మేఘమాలల
మర్మరంతో
వెలుగులు ముసురుకున్న వేళ
ఆకాశం తన ఉరిమి గర్జనతో
భూమిని కౌగిలించుకొన్న వేళ

నది ఉప్పొంగింది, చెరువులు
పొంగాయి
కుంటలు చెదిరి గ్రామాలు
ముంచాయి,
చెక్కిళ్ళలో బిడ్డల అరుపులు
అలల తుఫానులో
కలసిపోయాయి.


వానొస్తే పంటకు పండుగే
కానీ వరదైతే జీవనమే
జలదిగ్బంధం.
తల్లడి గుండెలపై గుడిసె చెదిరి
పడితే
ఆకలికన్నీటి మధ్య ఎన్ని
గాథలు!

ఆకాశమే గానీ ఎరగదు
ప్రతి కన్నీటి రుచి ఎంత ఉప్పో,
అలలే గానీ ఆపలేవు
మనసు ముక్కలవుతున్న శబ్దం.


షహనాజ్


## స్థపతి స్థాపత్య వేదం

భక్తి



దేవాలయం వినాయత్ర ఏకకాలం నవాసయేత్'... దేవాలయం లేని చోట ఒక్క క్షణం కూడా ఉండకూడదని 'కారణాగమం' చెబుతోంది. కాబట్టి అలాంటి ఆలయాలను, అందు లోని విగ్రహాలను నిర్మించడానికి సాక్షాత్తూ భగవంతుడే మహర్షులకు శిల్పశాస్త్రాన్ని ఉపదేశిం చాడు. కాగా పరమశివుడు కాశ్యపునికి శిల్పశాస్త్రాన్ని ఉపదేశిం చాడని 'కాశ్యప శిల్పశాస్త్రం' చెబుతోంది. ఈ శిల్ప శాస్త్రాలను కలిపి 'స్థాపత్యవేదం' అని అంటారు. ఆలయాల నిర్మాణం గురించి తెలిపిన ఆ భగవంతుడే ఆలయాలలోని అర్చనా విధానాలను, ఉత్సవ విధానాలను తెలిపే ఆగమశాస్త్రాలను అనుగ్రహిం చాడు. పరమేశ్వరునిద్వారా శివాగమాలు, మహావిష్ణువు ద్వారా వైష్ణవాగమాలు, శక్తినుంచి శాక్త్యాగమాల బోధన జరిగింది. ఈ స్థాపత్య వేదాన్ని అభ్యసించినవారినే 'స్థపతి' అంటారు.నలుగురు ముఖ్యులు... దేవాలయాలను శిల్ప శాస్త్ర ప్రకారంగా స్థపతి ద్వారా నిర్మించాలి. ప్రజలందరూ పూజించే దేవుని విగ్రహాలు, ఆలయాలతో పాటు గ్రామాలను, నగరాలను కోటలను... వీటన్నిటినీ నిర్మించడానికి విశ్వకర్మ జన్మించాడు. సృష్టి ప్రారంభం నుంచి నేటిదాకా ప్రతి నిర్మాణానికి విశ్వకర్మ ఆశీస్సులు ఉన్నాయి. ఇంద్రుని అమరావతి పట్టణం, శ్రీకృష్ణుని ద్వారకాపట్టణం లాంటివి ఎన్నో ఆయన సృష్టించాడు. ఆయనకు మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ అనే అయిదుగురు కుమారులు ఉన్నారు. కమ్మరం (ఇనుప పని), వడ్రంగం, లోహపు పని (కంచరం), శిల్పం ( శిలా విగ్రహాలు నిర్మించడం), స్వర్ణం (బంగారు ఆభరణాలు తయారు చేసే పని) అనే అయిదు పనులను వారికి ఆయన అప్పగించాడు. వారిలో నాలుగో కుమారుడైన శిల్పికి శిలావృత్తిని అప్పగించి... ప్రపంచంలో సుందరమైన ఆలయాలను, విగ్రహాలను నిర్మించడం ద్వారా ప్రజలను భక్తిభావం వైపు నడిపించాలని ఆదేశించాడు. ఈ శిల్పులలో నాలుగు రకాలైనవారు ఉన్నారు. వారు స్థపతి, వర్ధకి, తక్షకుడు, సూత్రగ్రాహి.స్థపతి: స్థపతి అంటే 'స్థాపన చేయడంలో నేర్పరి ' అని అర్థం. అతను సర్వ శాస్త్ర విశారదుడిగా, వేదాధ్యాయన పరుడిగా ఉండాలని, అన్ని శిల్ప శాస్త్రాలను ఆపోశన పట్టి ఉండాలని, వాస్తు విద్యా సముద్రాన్ని ఆకళింపు చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి. అంతేకాకుండా అతను వాస్తు, జ్యోతిషం, తత్త్వశాస్త్రం, ఖగోళ శాస్త్రం తదితర 64 కళలలో ప్రవీణుడై ఉండాలని, తన వృత్తి పట్ల మిక్కిలి శ్రద్ధ కలిగి, శీలవంతుడై, ఇతరుల పట్ల ద్వేష భావం, అసూయ లేకుండా ధార్మికబుద్ధి కలిగినవాడై ఉండాలని' విశ్వకర్మీయం' అనే ప్రాచీన శిల్ప శాస్త్ర గ్రంథం స్పష్టం చేసింది.

## క్యాష్ బ్యాగ్ ఎత్తుకెళ్లి, నోట్లు వెదజల్లిన కోతి.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో-నవభూమి:** బైక్‌లో ఉన్న క్యాష్ బ్యాగ్‌ను ఒక కోతి ఎత్తుకెళ్లింది. చెట్టుపైకి దానిని తీసుకెళ్లింది. ఆహారం కోసం ఆ బ్యాగ్‌లో వెతికింది. అందులో ఉన్న రూ.500 నోట్లను కిందకు వెదజల్లింది. దీంతో ఆ నోట్లు చేజిక్కించుకునేందుకు కొందరు వ్యక్తులు పోటీపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని ఔరయ్య జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దోదాపూర్ గ్రామానికి చెందిన ప్రైవేట్ టీచర్ రోహితాష్ చన్రా మంగళవారం మధ్యాహ్నం న్యాయవాదితో కలిసి బిధున తహసీల్ కార్యాలయానికి చేరుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సంబంధితన పత్రాలతో బిజీగా ఉన్నాడు. కాగా, రోహితాష్ తన బైక్‌లో ఉంచిన బ్యాగులో రూ.80,000 డబ్బు ఉన్నది. ఇంతలో ఒక కోతి ఆ బైక్ వద్దకు వచ్చి క్యాష్ బ్యాగ్ ఎత్తుకెళ్లింది. చెట్టుపైకి చేరిన తర్వాత ఆ బ్యాగ్ తెరిచి ఆహారం కోసం వెతికింది. ఆహారం కనిపించకపోవడంతో అందులో ఉన్న 80 వేల విలువైన రూ.500 నోట్లను కిందకు వెదజల్లింది. దీంతో ఆ కార్యాలయం వద్ద ఉన్న కొందరు వ్యక్తులు ఆ నోట్లు చేజిక్కించుకునేందుకు పోటీపడ్డారు. మరోవైపు క్యాష్ బ్యాగ్‌ను కోతి ఎత్తుకెళ్లడం గురించి తెలుసుకున్న రోహితాష్ షాక్ అయ్యాడు. తన డబ్బును దక్కించుకునేందుకు అతడు ప్రయత్నించాడు. కొందరు వ్యక్తుల సహాయంతో నోట్లు సేకరించాడు. అయితే రూ.52,000 మాత్రమే తిరిగిపొందాడు. మిగిలిన రూ.28,000 మాయం కావడంతో నిరాశ చెందాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## వరకట్న వేధింపులకు మరో గర్భిణి బలి.. ఫ్యాన్‌కు ఉరేసుకొని టెకీ మృతి.. భర్త అరెస్ట్



**బెంగళూరు - నవభూమి:** అధిక కట్నం కోసం ఇటీవలే ఉత్తరప్రదేశ్ నోయిడాలో ఓ గర్భిణిని అత్తింటివాళ్లు నిప్పటించి హత్య చేసిన ఘటన మరవకముందే.. వరకట్న వేధింపులకు మరో గర్భిణి బలైంది బెంగళూరు లో శిల్ప అనే టెకీ అనుమానాస్పద స్థితిలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని తనువు చాలించింది. 27 ఏండ్ల శిల్ప అనే యువతికి ప్రవీణ్ అనే వ్యక్తితో మూడేండ్ల క్రితం వివాహమైంది. వారికి ఏడాదిన్నర వయసు గల చిన్నారి ఉంది. ప్రస్తుతం శిల్ప ఐదు నెలల గర్భిణి. ఆమె తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయింది. అయితే, గర్భిని తల్లిదండ్రులు మాత్రం అధిక కట్నం కోసం అత్తింటి వాళ్లే తమ బిడ్డను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తోందని ఆరోపిస్తున్నారు. పెళ్లి సమయంలో ప్రవీణ్ కుటుంబం భారీగా కట్నం డిమాండ్ చేసిందని శిల్ప ఫ్యామిలీ తెలిపింది. రూ.15 లక్షల నగదు, 150 గ్రాముల బంగారంతోపాటూ ఇంట్లోకి పలు వస్తువులను కూడా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు చెప్పింది. దీంతో పెళ్లి సమయంలో ఆ డిమాండ్లను నెరవేర్చినట్లు వివరించింది. పెళ్లైన తర్వాత అధిక కట్నం కోసం అత్తింటివాళ్లు వేధిస్తున్నట్లు శిల్ప కుటుంబం ఆరోపించింది. పెళ్లి సమయంలో తమ ఇంటిని అమ్మి రూ.40 లక్షలు ఖర్చు పెట్టి పెళ్లి చేసినట్లు తెలిపింది. పెళ్లి సమయంలో వారు అడిగినదానికంటే 10 గ్రాములు ఎక్కువ అంటే 160 గ్రాముల బంగారు ఆభరణాలు కూడా ఇచ్చినట్లు పేర్కొంది. పెళ్లి సమయంలో ప్రవీణ్ బీఈ, ఎంటెక్ గ్రాడ్యుయేట్ అని చెప్పి నమ్మించాడని, కానీ గత రెండేళ్లుగా పానీ పూరీ అమ్ముతున్నాడని వాపోయింది. శిల్ప ఆత్మహత్యపై వారు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఉరివేసుకున్న గదిలో ఓ కుర్చీ కూడా లేదని, ఫ్యాన్ కూడా చాలా ఎత్తులో ఉందన్నారు. తలుపు విరిగిన సంకేతాలు కూడా లేవని పేర్కొన్నారు. అక్కడ వాతావరణం చూస్తే భర్తే శిల్పను హతమార్చి ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రవీణ్‌ను అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారా? అయితే ఈ శాండ్‌విచ్ కథ తెలుసుకోవాల్సిందే!



**నొయిడా-నవభూమి:** నొయిడాకు చెందిన ఓ వ్యక్తి బాగా ఆకలేస్తుందని చెప్పి ఆన్‌లైన్‌లో శాండ్‌విచ్ ఆర్డర్ పెట్టుకున్నాడు. అయితే జొమాటో బాయ్ వచ్చి ఆ పార్సిల్ అందివ్వగానే.. వెంటనే దాన్ని విప్పి ఆవురావురుమంటూ తినబోయాడు. మొదటి రెండు సార్లు శాండ్‌విచ్ కొరకగా బాగుంది అనుకున్నాడు. కానీ ఆ తర్వాతే ఎంత కొరికినా శాండ్‌విచ్ రాకపోవడంతో.. అనుమానం వచ్చి దాన్ని తెరిచాడు. అయితే అందులో అతడు ఊహించని ఓ దారుణం కనిపించింది. ముఖ్యంగా ప్లాస్టిక్ గ్లవ్ దర్శనం ఇవ్వగా.. వెంటనే దాన్ని ఫొటో తీసి జొమాటోకు ఫిర్యాదు చేశాడు. మరి దీనిపై జొమాటో ఎలా స్పందించిందంటే..? నోయిడాలోని సెక్టార్ 46కు చెందిన రోహిత్ కుమార్ అనే వ్యక్తి జొమాటో ద్వారా ‘సలాడ్ డేస్’ అనే రెస్టారెంట్ నుంచి ఒక శాండ్‌విచ్ ఆర్డర్ చేశాడు. పార్శిల్ ఇంటికి వచ్చిన తర్వాత దాన్ని తెరిచి తిన్నాడు. మొదటి రెండు సార్లు కొరికినప్పుడు రుచిగా ఉండగా.. మూడో సారి కొరకబోతే ఏదో అడ్డు తగిలింది. ముఖ్యంగా ఎంత పీకినా రాకపోవడం, అందులోనూ ఏదో చప్పుడు వస్తుండడం చూసి దాన్ని పూర్తిగా తెరిచాడు. ఈక్రమంలోనే లోపల ఉన్నది చూసి షాక్‌కు గురయ్యాడు. ముఖ్యంగా ఆ శాండ్‌విచ్ లోపల ఒక ప్లాస్టిక్ గ్లవ్ ఉండటం ఆయన విస్తుపోయారు. వెంటనే దాన్ని ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా షేర్ చేశారు. అయితే శాండ్‌విచ్‌లో ప్లాస్టిక్ గ్లవ్ రావడంతో.. ఆయన చేసిన పోస్ట్ త్వరగానే సోషల్ మీడియాలో వైరల్ అయింది. రోహిత్ పోస్ట్ చేసిన వీడియోపై వేలాది మంది నెటిజన్లు స్పందించారు. చాలామంది తమ ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ల విషయంలో ఎదురైన ఇలాంటి చేదు అనుభవాలను పంచుకున్నారు. కొందరు ఈ ఘటనపై జొమాటోను, సలాడ్ డేస్‌ను తీవ్రంగా విమర్శించారు. ఇంతటి నిర్లక్ష్యానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వెంటనే ఈ రెస్టారెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని.. దీని వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని హెచ్చరించారు. రోహిత్ చేసిన ఈ ఫిర్యాదుపై జొమాటో స్పందించింది. తమ కస్టమర్‌కు ఎదురైన ఈ అనుభవం పట్ల తాము పూర్తిగా దిగ్భ్రాంతికి గురయ్యామని జొమాటో ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు తాము ఏమాత్రం సహించబోమని, ఈ విషయంపై వెంటనే విచారణ చేపడుతున్నామని ప్రకటించారు. జరిగిన పొరపాటుకు క్షమాపణలు చెప్పి.. ఆర్డర్ చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని జొమాటో రోహిత్‌కు తెలిపింది. అయితే రోహిత్ ఈ రిఫండ్‌ను నిరాకరించారు. తన లక్ష్యం డబ్బు తిరిగి పొందడం కాదని.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### విజయనగరం ఉగ్ర కుట్ర కేసు...

## ఢిల్లీలో కీలక నిందితుడు అరెస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విజయనగరం ఐఎస్ఐఎస్ ఉగ్ర కుట్ర కేసులో కీలక నిందితుడు జాతీయ దర్యాప్తు సంస్థ ( ఎన్ఐఏ )కు పట్టుబడ్డాడు. బిహార్‌కు చెందిన అరీఫ్ హుస్సేన్ అలియాస్ అబూ తాలిబ్‌ను ఎన్ఐఏ గురువారం అరెస్ట్ చేసింది. దేశంలో ఉంటూ జీహాదీ కార్యక్రలాపాలకు ఆరిఫ్ సిద్ధమైనట్టు ఎన్ఐఏ విచారణలో తేలింది. దేశం విడిచిపారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అతడ్ని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకుంది. వివిధ ప్రాంతాల్లో ఉగ్రదాడులకు ఆరిఫ్ ఆయుధాలు, పేలుడు ఎ దా ం్ధా ల న ం న వు క ూ ా ర ు్చ త ు న్నట్టు గుర్తించారు. ఐఈడీలతో బాంబు పేలుళ్లకు కెమికల్స్‌ను తీసుకెళ్తుండగా ఉగ్రవాదులు సమీర్, సిరాజ్‌లను ఈ ఏడాది మే నెలలో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో భారత్, పాకిస్థాన్ మధ్య నాలుగు రోజులు ఘర్షణలు కొనసాగాయి. ఈ సమయంలో ఈ ఉగ్ర కుట్ర వెలుగులోకి రావడం కలవరానికి గురిచేసింది. నిందితులు సిరాజ్, సమీర్‌లతో కలిసి ఆరిఫ్ కుట్ర చేసినట్టు తేలింది. రేపు (శుక్రవారం ఆగస్టు 29న) విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టులో ఆరిఫ్‌ను అధికారులు హాజరుపరచనున్నారు. పేలుళ్లకు ఐఈడీల తయారీ కోసం కెమికల్స్ తీసుకెళు తుండగా సమీర్, సిరాజ్‌లు అరెస్ట్ కావడంతో ఆరిఫ్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో దేశం విడిచి పారిపోయే ప్లాన్ చేసిన ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఎన్ఐఏకు చిక్కాడు. ఇక, ఈ ఉగ్ర కుట్ర కేసులో విశాఖకు చెందిన ఓ రెవెన్యూ అధికారి పేరు కూడా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. సిరాజ్, సమీర్‌లు ఇంకో నలుగురితో కలిసి సామాజిక మాధ్యమాల్లో రహస్యంగా ఓ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని.. చాటింగ్ చేసుకున్నట్టు విచారణలో గుర్తించారు. సిరాజ్, సమీర్ .. అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (అహీం) అనే సంస్థను కూడా ఏర్పాటుచేసినట్టు తేలింది. ఈ నలుగురు యువకులు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారిగా పోలీసులు ధ్రువీకరించారు. అయితే, సిరాజ్‌ను ఒక అజ్ఞాత వ్యక్తి ప్రోత్సాహించడం, హైదరాబాద్‌లోని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సోషల్ మీడియాలో పెట్టిన వీడియోపై సిరాజ్ రెహ్మాన్ చేసిన కామెంట్‌కు ఆ వ్యక్తి స్పందించి, ప్రశంసించడం గమనార్హం.

## ఎన్నికల వేళ... బిహార్‌కు రెండు వందేభారత్ రైళ్లు



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికకు సిద్ధమవుతున్న బిహార్ లో రైల్ కనెక్టివిటీకి మరింత ఊతం ఇస్తూ అదనంగా మరో రెండు వందే భారత్ రైళ్లు రానున్నాయి. పాట్నా నుంచి ఈ రెండు రైళ్లు నడుస్తాయని, ఇప్పటికే రూట్ ప్లాన్ కూడా రూపొందించారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎప్పటి నుంచి ఈ రైళ్లు నడుస్తాయనేది ఇంకా ఖరారు కానప్పటికీ, ఈ ఏడాది చివర నుంచి సేవలు ప్రారంభిస్తాయని తెలుస్తోంది. బిహార్‌కు మోడ్రన్ వందే భారత్ స్లీపర్‌ను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించవచ్చని అంచనా వేస్తున్నారు. బిహార్‌కు రానున్న రెండు వందేభారత్ రైళ్లలో ఒకటి పాట్నా నుంచి అయోధ్య వరకూ నడుస్తుంది. ముజఫరాపూర్ మీదుగా నార్త్ బిహార్‌లో పలు టౌన్లను కలుపుతూ ఈ రైలు వెళ్తుంది. పాట్నా-అయోధ్య మధ్య 565 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల 45 నిమిషాలు పడుతుంది. పాటలీపుత్ర, హాజీపూర్, ముజఫర్‌పూర్, బాపుథామ్ మోతిహారి, సుహౌలి, బెట్టాయ్, నార్కటియాగంజ్, బగహా, సీస్వా బజార్, గోరఖ్‌పూర్, బస్తీ, అయోధ్య థామ్‌లలో ఈ రైలు ఆగుతుంది. రాముని జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లేందుకు బిహార్ ప్రయాణికులకు ఈ రైలు మరింత సౌకర్యంగా ఉండనుంది. కాగా, రెండో రైలు పూర్నియా నుంచి ప్రారంభమవుతుంది. మాథేపుర, సహర్సా, ఖగరియా, హసన్‌పూర్ రోడ్, సమస్తిపూర్, ముజఫర్‌పూర్, పాటలీపుత్ర మీదుగా దానాపూర్ చేరుకుంది. రాష్ట్రంలో ఈస్ట్-టు-వెస్ట్ కనెక్టివిటీకి ఈ మార్గం ఎంతో వెసులుబాటుగా ఉండనుంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ఢిల్లీలో ఈ రెండు రైళ్లను ప్రకటించారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ రెళ్లు పట్టాల మీదకు వస్తాయన్నారు. ప్రయాణికుల డిమాండ్, ట్రావెల్ ఒత్తిళ్లను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు.

### గవర్నర్ బిల్లులను ఆమోదించకుండా వాయిదా వేస్తూ కూర్చుంటే..


## సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:** శాసనసభ ఆమోదించి పంపిన బిల్లులకు గవర్నర్లు సమ్మతి నిరాకరించి వాయిదా వేస్తూ కూర్చుంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 200లో పేర్కొన్న ‘వీలైనంత త్వరగా’ (%ూాం ాశీశీఅ ాం ాశీంంఱఎశ్రీవ%) అన్న పదానికి అర్థం ఉండదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువు విధించగలవా? అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేవనెత్తిన అంశంపై విచారిస్తోన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే, కేంద్రం మాత్రం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి లేదా గవర్నర్ చర్యలపై మౌలిక హక్కుల ఉల్లంఘన పేరుతో నేరుగా సుప్రీంకోర్టు రిట్ జూరిస్డిక్షన్ (ఆర్టికల్ 32) వినియోగించలేవని కేంద్రం వాదించింది. అయితే, బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ రూపకర్తలు ఆర్టికల్ 200లో తొలుత ఉన్న 6 వారాల గడువును తొలగించి, దాని స్థానంలో ‘%ూాం ాశీశీఅ ాం ాశీంంఱఎశ్రీవ%’ అన్న పదాన్ని చేర్చారని ధర్మాసనం పేర్కొంది. దీన్ని విస్మరించి బిల్లులను గవర్నర్లు నిరవధికంగా వాయిదా వేస్తూ కూర్చుంటారా? అనేది ప్రధాన అంశంగా మారింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లుకు సమ్మతి తెలపడం, సమ్మతి నిరాకరించడం, పునః పరిశీలించమని అసెంబ్లీకి పంపడం (ద్రవ్య బిల్లులు మినహా), రాష్ట్రపతి పరిశీలనకు పంపడం అనే నాలుగు అవకాశాలు గవర్నర్‌కి అవకాశాలుంటాయి: అదే సమయంలో అసెంబ్లీ మళ్లీ పరిశీలించి బిల్లును తిరిగి పంపితే, గవర్నర్ ఇక సమ్మతి నిరాకరించలేరు.

‘అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు సమ్మతి తెలిపే అంశంలో మొదట ఆరు వారాల గడువు, తర్వాత ‘వీలైనంత త్వరగా’గా మార్చారు. రాజ్యాంగ రూపకర్తలు దీన్ని ‘తక్షణమే’ అని భావించారు. అప్పుడు దీన్ని మనం పక్కన పెట్టగలమా?’ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ఈ కేసులో తమిళనాడు తరఫున వాదనలు వినిపించి సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి.. గవర్నర్లు ద్రవ్య బిల్లులకూ సమ్మతి నిరాకరించడం అంటే వారిని వారు ‘సూపర్ సీఎంలా’ భావిస్తున్నట్టు లెక్క.. . శాసనసభ ఆమోదించిన బిల్లుకు సమ్మతి ఇవ్వకుండా నిరవధికంగా వాయిదా వేయడం ఆర్టికల్ 200ని అపహాస్యం చేయడమే’ అని అన్నారు. నిరవధికంగా సమ్మతి నిరాకరిస్తే ‘వీలైనంత త్వరగా’ అనే పదబంధం అర్థం కోల్పోతుందని వ్యాఖ్యానించారు. గవర్నర్ లేదా రాష్ట్రపతి ‘నామమాత్రపు ప్రభుత్వ పెద్ద’ మాత్రమేనని, వారికి విస్తృత స్వతంత్ర వివేచన అధికారం లేదనేది రాజ్యాంగ రూపకర్తల ఉద్దేశం అని సింఘ్వి అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 200లోని మూడు మార్గాల్లోనూ మంత్రివర్గ సలహాను గవర్నర్లు అనుసరించాల్సిందేనని, గవర్నర్‌కి “నాల్గో ఎంపిక” (అంటే బిల్లును నిరవధికంగా ఆమోదించకపోవడం) లేదని చెప్పారు.

## గూగుల్ మ్యాప్స్ టీమ్‌కు ఊహించని షాక్.. చితక్కొట్టిన గ్రామస్తులు..



**న్యూఢిల్లీ-నవభూమి:** స్మార్ట్ ఫోన్ వాడే వారికి గూగుల్ మ్యాప్స్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఏదైనా లొకేషన్ గురించి తెలియనప్పుడు గూగుల్ మ్యాప్స్ ఓపెన్ చేసి దారి వెతుక్కోవటం పరిపాటి. ప్రపంచవ్యాప్తంగా కొన్ని కోట్ల మంది గూగుల్ మ్యాప్స్ మీద ఆధారపడతారు. ఈ నేపథ్యంలోనే గూగుల్ సంస్థ తమ కస్టమర్లకు మరింత చక్కని అనుభూతి ఇవ్వడానికి గూగుల్ మ్యాప్స్‌లో కొత్త ఫీచర్స్ అందుబాటులోకి తెస్తోంది. ఉన్న లోపాలను సరిచేసుకుంటూ కొత్త ఫీచర్స్‌ను జోడిస్తూ వెళుతోంది. గూగుల్ సంస్థ గత కొద్ది రోజుల నుంచి స్ట్రీట్స్ మ్యాపింగ్ మొదలెట్టింది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో గూగుల్ మ్యాప్స్ టీమ్ స్ట్రీట్స్ మ్యాపింగ్ చేస్తూ ఉంది. గురువారం రాత్రి టీమ్ కాన్పూర్‌లోని ఓ గ్రామంలోకి వెళ్లింది. టీమ్ సభ్యులు గ్రామంలోని వీధులను కారు పైభాగంలో అమర్చిన కెమెరాతో ఫొటోలు తీస్తూ ఉన్నారు. గ్రామస్తులు ఆ కారును చూశారు. దొంగలు దొంగతనం కోసం రెక్కీ నిర్వహిస్తున్నారని, అందుకే ఫొటోలు తీస్తున్నారని అనుకున్నారు. నిమిషాల్లో జనం గూగుల్ మ్యాప్స్ టీమ్ కారును చుట్టుముట్టారు. ‘ఏం చేస్తున్నారు?’ అంటూ ప్రశ్నించారు. వారు ఏం సమాధానం చెప్పారో తెలీదు కానీ.. గ్రామస్తులు వారిపై దాడి చేయటం మొదలెట్టారు. ఈ సమాచారం స్థానిక పోలీసులకు వెళ్లింది. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులను, గూగుల్ మ్యాప్స్ టీమ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత తాము ఎందుకు వచ్చామో గూగుల్ టీమ్ వారికి వివరించి చెప్పింది. దీంతో గ్రామస్తులు చల్లబడ్డారు. గత కొద్దిరోజుల నుంచి గ్రామంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని, ఆ భయంతోటే గూగుల్ టీమ్‌పై దాడి చేశామని వారు చెప్పారు. ఇక, గూగుల్ టీమ్ గ్రామస్తులపై కేసు పెట్టలేదు. మళ్లీ మ్యాపింగ్ చేయడానికి అదే గ్రామంలోకి వెళ్లారు.

## సుప్రీం కోర్టుకు విజయ్ దళపతి టీవీకే పార్టీ..



**చెన్నై- నవభూమి:** నటుడు విజయ్ దళపతి నాయకత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ తమిళనాడులో కొనసాగుతున్న పరువు హత్యలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేసింది. తమిళనాడులో ఇటీవల జరిగిన ఒక దారుణమైన ఘటన తర్వాత ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కుల వివక్షతో కూడిన పరువు హత్యలను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ.. టీవీకే జనరల్ సెక్రటరీ అధవ్ అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుత చట్టాలు ఇలాంటి క్రూరమైన నేరాలను అరికట్టడానికి సరిపోవడం లేదని టీవీకే ఈ పిటిషన్‌లో స్పష్టం చేసింది. చెన్నైకి చెందిన 27 ఏళ్ల దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కవిన్ సెల్వగణేష్ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యంగా కవిన్ ఆధిపత్య వర్గానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఇది నచ్చని ఆమె సోదురడు సుర్జిత్ జులై 27వ తేదీన.. తిరునెల్వేలిలోని పాలయంకోట్టైలో ఒక ఆసుపత్రి బయట కవిన్‌ను దారుణంగా హత్య చేశాడు. సుర్జిత్ తల్లిదండ్రులు ఇద్దరూ రాష్ట్ర పోలీసు విభాగంలో సబ్-ఇన్‌స్పెక్టర్లుగా పని చేస్తున్నారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారిని సస్పెండ్ చేయగా.. సుర్జిత్ తండ్రి శరవణన్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటన యావత్ తమిళనాడులో ఒక సంచలనంగా మారింది. ఈ హత్య తర్వాత రాష్ట్రంలో ఒక ప్రత్యేక చట్టం తీసుకు రావాలని విదుతలై చిరుతైగళ్ కట్చి (వీసీకే), సీపీఐ, సీపీఐ (ఎం) వంటి ఇతర రాజకీయ పార్టీలు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. కవిన్ కేసు ఒక్కటే కాదు ఇలాంటి అనేక కేసులు నమోదు అవుతున్నాయని దళిత హక్కుల కార్యకర్తలు చెబుతున్నారు. మధురై కేంద్రంగా పని చేస్తున్న దళిత హక్కుల సంస్థ ‘ఎవిడెన్స్’ నివేదిక ప్రకారం.. 2015 నుంచి తమిళనాడులో కనీసం 80 కుల ఆధారిత పరువు హత్యలు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో నేర నిరూపణ రేటు చాలా తక్కువగా ఉంది. పరువు హత్యలపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్న కార్యకర్తలు ఈ విషయంపై పలు వాదనలను వినిపిస్తున్నారు. ఒక ప్రత్యేక చట్టం ఉంటే ఇలాంటి నేరాలకు సంబంధించిన సమాచారాన్ని కచ్చితంగా సేకరించడానికి వీలుంటుందని చెబుతున్నారు. అలాగే విచారణలను వేగవంతం చేయడం, సాక్షులకు రక్షణ కల్పించడం, పరువు హత్యలను ఒక ప్రత్యేక నేర విభాగంగా గుర్తించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని వివరిస్తున్నారు. చూడాలి మరి ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తుంది అనేది.

## ఎమ్మెల్యే సంచలన కామెంట్స్.. నాకు ఏం జరిగినా ఈడీ అధికారులదే బాధ్యత



**బెంగళూరు - నవభూమి:** ‘నాకు ఏమైనా జరిగితే అందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంద’ని చిత్రదుర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పి పేర్కొన్నారు. అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల ఆరోపణల మేరకు ఈడీ అధికారులు గత వారం దాడి చేసి రూ.12 కోట్ల నగదుతో పాటు కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ‘నాకు ఏమైనా జరిగితే అందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంద’ని చిత్రదుర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరేంద్ర పప్పి(%మీూా ఎవవతీవఅతీఖు జూఖుజూజూఎ%) పేర్కొన్నారు. అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల ఆరోపణల మేరకు ఈడీ అధికారులు గత వారం దాడి చేసి రూ.12 కోట్ల నగదుతో పాటు కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. సిక్కింలో అరెస్టు చేసిన వీరేంద్రపప్పిను బెంగళూరుకు తీసుకువచ్చిన ఈడీ అధికారులు ఐదు రోజుల కస్టడీ ముగిసిన మేరకు గురువారం కోరమంగళలోని 35వ సీసీహెచ్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఇదే సందర్భంలోనే న్యాయమూర్తి గజాననభట్ ముందు నిందితుడు వీరేంద్ర పలు వ్యాఖ్యలు చేశారు. తాగేందుకు కొళాయి నీరు ఇచ్చారని గాలి వెలుతురు లేని గదిలో బంధించారని, కనీసం కిటికీ కూడా లేదన్నారు. ఫుడ్ పాయిజన్‌తో శ్వాస ఆడక ఇబ్బంది పడ్డానన్నారు. కనీసం ఓ కుర్చీ లేదని ప్లాస్టిక్ కంటైనర్‌లో ఆహారం ఇస్తున్నారని తనకు ఏదైనా జరిగినా, తాను మృతిచెందినా అందుకు ఈడీ అధికారులే కారకులన్నారు. తనపట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇదే సందర్భంలోనే వీరేంద్ర తరుపు న్యాయవాదులు కనీస సౌకర్యాలు సమకూర్చాలని వాదించారు. పరిశీలిస్తామంటూ న్యాయమూర్తికి వివరించారు.

## డీఎండీకే జతకట్టిన కూటమిదే విజయం..



**చెన్నై- నవభూమి:** వచ్చే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎండీకే జతకట్టిన కూటమి విజయం సాధిస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ అన్నారు. తిరుచ్చి మానగర జిల్లా డీఎండీకే కార్యదర్శి టీవీ గణేష్ ఇంటి శుభకార్యం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రేమలత విజయకాంత్ విలేఖరులతో మాట్లాడుతూ... తాము చేపట్టిన ‘ఉల్లం తేడి ఇల్లం నోడి’ రెండో విడత రథయాత్ర సెప్టెంబరు 5న ప్రారంభమై 10 రోజులు జరుగుతుందన్నారు. చెన్నై: వచ్చే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎండీకే జతకట్టిన కూటమి విజయం సాధిస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ అన్నారు. తిరుచ్చి మానగర జిల్లా డీఎండీకే కార్యదర్శి టీవీ గణేష్ ఇంటి శుభకార్యం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రేమలత విజయకాంత్ విలేఖరులతో మాట్లాడుతూ... తాము చేపట్టిన ‘ఉల్లం తేడి ఇల్లం నోడి’ రెండో విడత రథయాత్ర సెప్టెంబరు 5న ప్రారంభమై 10 రోజులు జరుగుతుందన్నారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి చేపట్టిన ప్రచారం, తాము చేపట్టిన ప్రచారం వేరని తెలిపారు. రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకావాలన్నదే తమ అభిప్రాయమన్నారు. అధికార వికేంద్రీకరణ ద్వారా దేశానికి, ప్రజలకు మంచి పాలన అందించేందుకు సాధ్యమవుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎండీకే భాగస్వామ్యమైన కూటమి విజయం సాధిస్తుందని, ఏ కూటమిలో తాము చేరాలి అన్న దానిపై జనవరి 9వ తేదీన నిర్వహించనున్న మహానాడులో చర్చించి నిర్ణయం తీసుకుంటాన్నామని తెలిపారు. ప్రస్తుతం పార్టీ బలోపేతం చేసేలా ప్రచారం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఎంజీఆర్ అనంతరం ప్రజలకు గుర్తుకొచ్చేది విజయకాంత్ అని, ఏ పార్టీ అయినా విజయకాంత్‌ను ప్రస్తావించకుండా ఉండలేరని అన్నారు. ఆయన గురించి మాట్లాడడం తమకు సంతోషంగా ఉందన్నారు. టీవీకే మహానాడులో కార్యకర్తలను బౌన్సర్లు తోసివేయడం అన్ని పార్టీల్లోనూ జరుగుతుందని, పథకం ప్రకారం ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవని ప్రేమలత విజయకాంత్ తెలిపారు.

## వార్షికోత్సవాలకు ముస్తాబైన వేలాంకన్ని మేరీమాత క్షేత్రం

**చెన్నై- నవభూమి:** నాగపట్నం జిల్లా వేలాంకన్ని ప్రాంతంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సెయింట్ మేరీమాత క్షేత్రంలో 10 రోజుల పాటు నిర్వహించనున్న వార్షికోత్సవాలు శుక్రవారం పతాకావిష్కరణలతో ప్రారంభంకా నున్నాయి. అమ్మవారి జయంతిని పురస్కరించుకుని ఈ ఆలయంలో ప్రతిఏటా జరుపుకునే ఉత్సవాల్లో దేశ, విదేశాల నుండి భక్తులు, పర్యాటకులు పెద్దసంఖ్యలో పాల్గొనడం ఆనవాయితీ. ఈ ఏడాది ఉత్సవాలను శుక్రవారం సాయంత్రం 6 గంటలకు తంజావూరు జిల్లా బిషప్ సహాయరాజ్ ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభంపై మేరీమాత స్వరూపంతో రూపొందించిన పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభిస్తారు.



## మఖ్నా మతలబు

మఖ్నా కచ్చితంగా ఆరోగ్యకరమైన ఆహారమే! పొట్ట కదలికలను క్రమబద్ధీకరించి, జీర్ణశక్తిని పెంచే మఖ్నా, పేగుల ఆరోగ్యంతో పాటు శక్తి ఖర్చయ్యే వేగాన్ని కూడా పెంచుతాయి. అయితే ఈ ఆరోగ్యకరమైన పదార్థాన్ని తినకూడని వాళ్లూ ఉన్నారు. వాళ్లెవరంటే....మూత్రపిండాల్లో రాళ్లు: వీటిలోకి ఆక్సలేట్స్, క్యాల్షియం, మెగ్నీషియం శోషణను కుంటుపరచడంతో పాటు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడానికి తోడ్పడతాయి. కాబట్టి మూత్రపిండాల్లో రాళ్ల ముప్పు ఉన్నవాళ్లు మఖ్నాలను తినకపోవడమే మేలు. జీర్ణ సమస్యలు: ఇర్రిటబుల్ బోవెల్ సిండ్రోమ్ లేదా ఇన్ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ సమస్యలున్నవారు, మఖ్నా లాంటి అత్యధిక పీచు పదార్థాలను జీర్ణం చేసుకోలేరు. దాంతో కడుపుబ్బరం, పొత్తికడుపులో అసౌకర్యం తలెత్తుతాయియూరిక్ యాసిడ్: మఖ్నాల్లో ప్యూరిన్స్ అనే సమ్మేళనాలుంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్ను పెంచుతాయి. కాబట్టి గౌట్ సమస్య ఉన్నవారు, అత్యధిక యూరిక్ యాసిడ్ మోతాదులున్నవారు మఖ్నాకు దూరంగా ఉండాలిరక్తం పలుచనయ్యే మందులు: మఖ్నాలో విటమిన్ కె ఉంటుంది. రక్తం గడ్డకట్టడానికి తోడ్పడే కె విటమిన్ అధికంగా ఉండడం వల్ల వీటిని తిన్నప్పుడు, వార్ఫారిన్ లాంటి రక్తం పలుచనయ్యే మందుల ప్రభావం తగ్గుతుంది. కాబట్టి ఇలాంటి మందులు వాడుకుంటున్నవారు మఖ్నా తినడం మానుకోవాలి.



# ఫ్యాషన్ వరలో దశ దిశలా



విశ్వవేదికపై భారత్కు ప్రాతినిధ్యం వహించడమంటే సాధారణ విషయం కాదు. అందులోనూ ఫ్యాషన్ వరల్డ్ అంటే పోటీ తీవ్రంగా ఉంటుంది. అటువంటి పోటీల్లో తొలిసారి పాల్గొని ఓవరాల్ విన్నర్గా నిలిచింది విశాఖకు చెందిన దిశ పల్నాటి. దుబాయ్ వేదికగా జరిగిన మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సీ వరల్డ్ పోటీల్లో పాల్గొని దిశ తన ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా 'నవ్య'తో పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లో...

"మాది విశాఖపట్నం. నాన్న పీఎస్ రవికుమార్ ఇండియన్ నేవీలో కెప్టెన్గా పని చేస్తున్నారు. అమ్మ వాలంటీనాకు ఫ్యాషన్ రంగంతో సంబంధం ఉంది. జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక కల్చరల్ ఫెస్ట్లకు అమ్మ డైరెక్టర్గా వ్యవహరించింది. చిన్నప్పటి నుంచి అమ్మను చూస్తూ పెరిగిన నాకు తెలియకుండానే ఫ్యాషన్ రంగం పట్ల ఆసక్తి పెరిగింది. నేను నాలుగో తరగతి చదువుతున్న సమయంలో దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్బర్గ్లో 'లిటిల్ మోడల్ ఎర్త్' పోటీల్లో పాల్గొన్నా. చిన్నపిల్లల కేటగిరిలో 'సూపర్ గ్రాండ్ ప్రీ' విన్నర్గా నిలిచాను. ఆ తరువాత 2016లో గ్రీస్లో నిర్వహించిన 'లిటిల్ మిస్ యునైటెడ్ వరల్డ్' పోటీల్లో పాల్గొన్నా. దాంట్లో కూడా రెండు విభాగాల్లో నాకు బహుమతులు దక్కాయి. ఈ పురస్కారాలు నాలో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించాయి. 2018లో టర్కీలో జరిగిన లిటిల్ మిస్ యూనివర్స్ పోటీల్లో 'క్వీన్ ఆఫ్ యూనివర్స్' టైటిల్ దక్కించుకున్నా. ప్రస్తుతం నేను మణిపాల్ జైపూర్ క్యాంపస్లో ఇంజినీరింగ్ చేస్తున్నా.

దేశాన్ని ప్రతిబింబించేలా..ఇటీవల దుబాయ్ వేదికగా నిర్వహించిన మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సీ వరల్డ్-2025 కాంపిటీషన్లో పాల్గొన్నా. ఈ పోటీల్లో 19 దేశాల నుంచి లిటిల్, టీన్, మిస్, మిసెస్ కేటగిరీల నుంచి 60 మంది పాల్గొన్నారు. ఈ పోటీల ప్రత్యేకత ఏమిటంటే- వీటిలో వ్యక్తిగతంగా ఎవరికీ గుర్తింపు ఉండదు. అందరూ తమ తమ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. తొలిరోజు క్యాట్వాక్ సెషన్ జరిగింది. ఆ తరువాత నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్ నిర్వహించారు. ఈ రౌండ్లో ఇన్క్రెడిబుల్ ఇండియా థీమ్తో దేశాన్ని ప్రతిబింబించేలా కాస్ట్యూమ్ వేసుకున్నా. బ్లూ శారీ, వింగ్స్. తలపై కిరీటం పెట్టుకున్నా. దానిపై జాతీయ పక్షి నెమలి ఉండేట్టు చూసుకున్నా. 'నీ బట్టలకు నేవీ బ్లూ ఎందుకు వాడారు?' అని జడ్జీలు ప్రశ్నించారు. "తాతగారు నేవీలో పనిచేశారు. నాన్న ఇప్పుడు పనిచేస్తున్నారు. అందుకోసమే.. వారికి గౌరవ సూచకంగా ఈ రంగు బట్టలు వేసుకున్నా" అని చెప్పాను. ఆ తర్వాత- " చీర అంటే ఏమిటి " అని అడిగారు. " శరీరాన్ని చూపించకుండా అందాన్ని చూపించేది చీర.. మా దేశ సంప్రదాయానికి ప్రతీక" అని చెప్పాను. జడ్జీలు మెచ్చుకొని నాకు బెస్ట్ కాస్ట్యూమ్ అవార్డు ఇచ్చారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ రౌండ్, గ్రాండ్ సీ కాస్ట్యూమ్ రౌండ్, టాలెంట్ రౌండ్లు జరిగాయి. అన్ని కేటగిరీలు పూర్తయిన తరువాత విజేతల ప్రకటన దశ వచ్చింది. మూడు కేటగిరీల్లో విజేతలను ప్రకటించారు. టీన్ కేటగిరీ పేరు అనౌన్స్ చేయగానే అంతా ఇండియా అంటూ నినాదాలు చేశారు. అయితే అనూహ్యంగా బల్గేరియాకు టీన్ కేటగిరీ విన్నర్ అవార్డును ఇచ్చారు. దాంతో నాకు అవార్డు రాలేదని నిరాశ చెందా. బాధపడ్డా. ఆ తర్వాత ఈ సారి ఓవరాల్ విన్నర్ అవార్డులు ఇస్తున్నామని ప్రకటించారు. అందులో ఇండియా పేరును ప్రకటించడంతో నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

ఇండియన్ నేవీలో చేరతా..

ఫ్యాషన్ పట్ల చిన్నప్పటి నుంచి అమ్మను చూసి ఆసక్తి పెరిగింది. ఆసక్తి ఉన్న రంగంలోనే ఎదగాలని.. ఎవరో ఏదో అనుకుంటారని ఆగిపోకూడదని అమ్మానాన్న చెప్పేవారు. నేను ఆ దారిలోనే ప్రయాణిస్తున్నా. నాకు ఫ్యాషన్ ఒక హాబీ. కానీ నేవీలో చేరడమనేది నా కల. ఇక మీదట దాని కోసమే ప్రయత్నిస్తా.

# ప్రేమించుకోవడం నేర్చుకోవాలి!



2.5 మిలియన్ల ఫాలోవర్లు.. రెండు కవితా సంపుటులు బాగా అమ్ముడవుతున్న రచయిత్రి.. రూపీ కౌర్. ఈ రచయిత్రి ఇప్పుడు ఆడవాళ్లు తమని తాము ప్రేమించుకోవడంలో ఫెయిల్ అవుతున్నారని అంటున్నది.

25 సంవత్సరాల ఈ అమ్మాయి భారత సంతతికి చెందిన కెనడా అమ్మాయి. ఇప్పటిదాకా మహిళ వివక్ష మీద ఎన్నో కవితలు రాసింది. అంతేకాదు.. మహిళల సంరక్షణ, నెలసరి, ఇతర విషయాలపై కూడా గళమెత్తింది. ఆమె చేసిన పోస్ట్ కొన్ని నెలల క్రితం పెద్ద చర్చనీయాంశమయింది. పీరియడ్స్ సమయంలో ప్యాడ్స్ లేకుండా ఆ మరకను చూపిస్తూ ఉన్న ఫొటోతో అందరూ ఆమెపై విమర్శలు కురిపించారు. అయినా కూడా ఆమె ఎక్కడా తగ్గలేదు. తను ఏం చెప్పదలుచుకున్నదో ఆ విషయాన్ని ఆ తర్వాత స్పష్టంగా తెలియచేసింది. ఈ మధ్య ఒక కెనడా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. భారత మహిళలు స్వార్థపరులు, పైగా అమాయకులు అన్నది. అంతటితో ఆగకుండా.. వాళ్లకు తమని తాము ప్రేమించుకోవడం తెలియదంటూ స్టేట్మెంట్ ఇచ్చింది. దీంతో సోషల్ మీడియాలో పెద్ద దుమారమే లేస్తున్నది. దీని మీద చర్చ లేవనెత్తడానికి కూడా కారణం ఉందంటున్న ఆమె మాటలు ఇప్పుడంతటా చర్చనీయాంశమైంది.

# నిగనిగలాడే జుట్టుకు..!

-చిక్కటి పెరుగును జుట్టుకు రాసి మెల్లగా మసాజ్ చేయాలి. ఆ తర్వాత పావుగంట పాటు అలాగే వదిలేయాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో షాంపూతో తలస్నానం చేయాలి.

-తేనెలో క్యాస్టర్ ఆయిల్, ఆల్మండ్ ఆయిల్ కలిపి ఒక మిశ్రమంలా తయారుచేసుకోవాలి. బ్రష్తో జుట్టు మొత్తం దీన్ని ఐప్లై చేయాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఆ తర్వాత కండీషనర్ని వాడడం మరువద్దు.

-రెండు గుడ్లలోని తెల్లసొనను ఒక గిన్నెలోకి తీసుకోవాలి. దీంట్లో పాలు, ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్, కొద్దిగా నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి 20 నిమిషాల వరకూ అలాగే ఉండనివ్వాలి. తర్వాత చల్లని నీళ్లతో కడిగిస్తే మంచి ఫలితం ఉంటుంది.



# చర్మసౌందర్యం కోసం 'నయా'సినమైడ్!



చర్మ సౌందర్యం, ఆరోగ్యం కోసం సి విటమిన్ తీసుకోవాలని వింటూ ఉంటాం. కానీ అంతకుమించి ఉపయోగకరమైన మరో విటమిన్ గురించిన సమాచారం ఇప్పుడు సౌందర్య ప్రపంచంలో వెలుగులోకి వచ్చింది. అదే 'నియాసినమైడ్'. దీని అసలు రూపం విటమిన్ బి3! చర్మానికి ఇది చేసే మేలు ఏమిటంటే...

చర్మం అడుగున కొల్లాజెన్ కణజాలం ఉత్పత్తిని వృద్ధి చేయడం ద్వారా చర్మం తనంతట తాను మరమ్మతు చేసుకునే స్వభావాన్ని పెంచే గుణం 'నియాసినమైడ్ (విటమిన్ బి3)'కు ఉంది. కాబట్టి చర్మ సౌందర్య చికిత్సలో ఈ విటమిన్ను జోడించడం ఎంతో అవసరం. అయితే అంతకన్నా ముందుగా నయాసినమైడ్ గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం.

**నియాసినమైడ్ అంటే?**

నీటిలో కరిగిపోయే తత్వం ఉన్న నియాసినమైడ్ చర్మ రంధ్రాలు కుంచించుకుపోయేలా చేసి, ముడతలు, సన్నని గీతలను తొలగిస్తుంది. అలాగే చర్మం నిర్జీవంగా మారకుండా నియంత్రిస్తుంది. పిగ్మెంటేషన్ను తొలగిస్తుంది. మన శరీరంలో జీవక్రియలు పెరగడానికి ఈ విటమిన్ ఎంతో అవసరం కూడా! అయితే నియాసినమైడ్ను మన శరీరం తనంతట తాను సరిపడా తయారు చేసుకోలేదు కాబట్టి బయట నుంచి ఈ విటమిన్ అందేలా చూసుకోవాలి.

**ఎందుకు అవసరం?**

విటమిన్ బి3తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎనిమిది వారాలు క్రమం తప్పకుండా ఈ విటమిన్ తీసుకుంటే చర్మం బిగుతుగా మారుతుంది. ముడతలు మాయమవుతాయి. మొటిమలకు కారణమయ్యే చర్మపు జిడ్డును నియంత్రించే గుణం కూడా దీని సొంతం. అదే విధంగా విటమిన్ బి3ని సోయా, గ్లిజరిన్, కోజిక్ యాసిడ్లతో కలిపి తీసుకుంటే రెట్టింపు ఫలితాలు పొందే వీలుంది. కాబట్టి నియాసినమైడ్ను క్రీమ్లు, సీరమ్, సన్స్క్రీన్ రూపంలో వాడవచ్చు.

ఎవరికి అవసరం?..విటమిన్ బి3తో తయారైన సౌందర్య సాధనాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించవచ్చు. అయితే సున్నితమైన చర్మం కలిగిన వారు కొంత అప్రమత్తంగా ఉండాలి. పొడిచర్మం కలిగిన వారు నియాసినమైడ్ రాసుకుంటే చర్మం తేమగా మారి, మాయిశ్చరైజర్లు, సీరమ్లు తేలికగా చర్మంలోకి ఇంకుతాయి. సౌందర్య ప్రపంచంలోకి సరికొత్తగా వచ్చిన ఈ పదం ప్రస్తుతం ఒక ట్రెండ్గా మారింది.

# వానల్లో మరింత జాగ్రత్తగా!



వానాకాలంలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటాం. అలానే ఈ సీజన్లో పెంపుడు జంతువుల ఆరోగ్యం, సంరక్షణ మీద కూడా దృష్టి పెట్టాలి. రెయినీ డేలోనూ పెట్స్ హుషారుగా ఉండేందుకు ఏం చేయాలంటే...

పొడిగా ఉండేలా: పెంపుడు కుక్కలు, పిల్లులు వానలో తడవకుండా చూసుకోవాలి. వాటి పాదాలు తడిగా లేకుండా పొడి వస్త్రం లేదా బ్లాటింగ్ పేపర్తో తుడవాలి. తర్వాత యాంటీ ఫంగల్ పౌడర్ను రోజుకు ఒకసారి వాటి పాదాల కింద చల్లాలి.

హెయిర్కట్: ఈ సీజన్లో పెట్స్ జుత్తు ఎక్కువగా ఉంటే వానల్లో తడిస్తే దురద పుడుతుంది. తొందరగా ఆరదు కూడా! కాబట్టి వాటి జుత్తు చిన్నగా కత్తిరించాలి. ముఖ్యంగా పాదాల మధ్య వెంట్రుకలను కత్తిరించాలి. అలానే కాలి గోళ్లను కూడా చిన్నగా కట్ చేయాలి.

క్రిమి, కీటకాలకు దూరంగా: వర్షాకాలంలో రకరకాల క్రిమి కీటకాలు పెట్స్ను ఇబ్బందికి గురిచేస్తాయి. అందుచేత పెట్స్ ఒంటి మీద, చెవులు, పాదాల దగ్గర ఇన్ఫెక్షన్లు ఉన్నాయేమో గమనించాలి. క్రిములు ఉంటే వెంటనే తొలగించాలి. అలానే వాటి జుత్తును స్పెషల్ షాంపూతో శుభ్రం చేయాలి. వెటర్నరీ డాక్టర్ను సంప్రదించి యాంటీ-టిక్ ఆయింట్ మెంట్ తీసుకోవాలి. వాక్కు తీసుకెళ్లడం: వర్షాల వల్ల మీ పెంపుడు కుక్కను సాయంత్రం నడకకు తీసుకెళ్లడం మానేసి ఉంటారు. ఎండ ఉన్నప్పుడు కొద్దిసేపు మీ పెట్ను ఆరుబయటకు తీసుకెళ్లండి. అకస్మాత్తుగా వర్షం వస్తే తడవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా వాటికి డాగీ రెయిన్కోట్ వేయండి.


# కథలు రాస్తూ.. ఊహలు నిజం చేస్తూ..



కొవిడ్ ప్రబలిన రోజులవి. కామారెడ్డి దగ్గర్లోని ఓ పల్లె. అక్కడ ఓ పాతికేండ్ల యువతి భర్తను కరోనా కబళించింది. ఇద్దరు పిల్లల ఆ తల్లికి ఏం చేయాలో పాలుపోలేదు. భర్త బ్యాంకు ఖాతాలో ఎంత డబ్బుందో కూడా ఆమెకు తెలియదు. ఎలా తెలుసుకోవాలో అర్థం కాలేదు. ఆమె దీనస్థితిని ఎవరో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ పోస్టును చూసింది శ్రీఊహ. క్షణం ఆలస్యం చేయకుండా ఆయువతి దగ్గరికి వెళ్లింది. తనకు చేతనైన సాయం చేసి వచ్చింది. అయినా.. ఆమె మనసు కుదుటపడలేదు. స్మార్ట్ఫోన్ల రూపంలో అరచేతిలోకి వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేని స్థితిలో ఎందరో ఉన్నారు. వారికోసం కార్పొరేట్ కొలువును కాదనుకొని.. వీహబ్తో సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టింది ఊహ.

'ఎవరీ ట్యాంక్బండ్ శివ?..' అని ఆరాతీసింది ఊహ. హుస్సేన్సాగర్లో దూకి ఆత్మహత్యకు పాల్పడేవారిని కాపాడటమే లక్ష్యంగా బతుకుతున్నవాడు. కాలుష్య కాసారంలోకి దిగడమే ఆశ్చర్యమైతే, ఎందరి ప్రాణాలో కాపాడటం అద్భుతం అనుకుంది. అతణ్ని కలిసింది. తన గాథంతా తెలుసుకుంది. 'శివ అంటే ఈడే' అనే కథను రాసింది. అదికాస్తా వైరల్ కావడంతో అప్పటి ఐటీ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ ట్యాంక్బండ్ శివకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ప్రకటించారు.

ఇంతకీ ఎవరీ ఊహ. కొందరి వ్యథలు తీర్చాలనీ, మరికొందరి గాథలు ప్రపంచానికి చాటిచెప్పాలని భావిస్తున్న శ్రీఊహ చిక్కటి రచన చేసే చక్కటి సాహితీమూర్తి. సామాజిక కోణంలో సాగే ఆమె సాహితీ ప్రస్థానంలో రెండు పుస్తకాలు వెలుగు చూశాయి. ఆమెకు ప్రతిష్ఠాత్మక అవార్డులు తెచ్చిపెట్టాయి. సోషల్ ఆంత్రప్రెన్యూర్షిప్ ద్వారా ఎందరో మహిళల ఊహలకు రెక్కలు తొడుగుతున్న శ్రీఊహ కథ ఇది..శ్రీఊహ సజ్జ.. పుట్టింది, పెరిగింది హైదరాబాద్లోనే! కోల్కతా ఐఐఎంలో ఎంబీఏ చేసింది. తర్వాత నల్సార్ లా యూనివర్సిటీలో పీజీ డిప్లొమా చదివింది. చదువు పూర్తవడంతోనే సాఫ్ట్వేర్ కొలువు కొట్టింది. ఏడాదికి రూ.30 లక్షల ప్యాకేజీ. తండ్రి జర్నలిస్ట్. తల్లి బ్యాంకర్. అన్నీ ఉన్నా.. ఏదో వెలితి. కామారెడ్డి యువతి కన్నీటి గాథ ఊహను కలిచివేసింది. కార్పొరేట్ ఉద్యోగానికి టాటా చెప్పింది. సామాజిక జీవనానికి శ్రీకారం చుట్టింది. నలుగురికీ మేలు చేయాలనే లక్ష్యంతో వీహబ్లో ఇన్నొవేషన్ ఎకో సిస్టమ్ సోషల్ సెక్టార్లో డైరెక్టర్గా పనిచేస్తున్నది.



'మహిళా సామాజిక వ్యవస్థాపకత' (సోషల్ ఆంత్రప్రెన్యూర్షిప్) ద్వారా అనేకమంది గ్రామీణ మహిళలను ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నది. ఆంత్రప్రెన్యూర్గా ఎదిగే క్రమంలో అతివలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరిస్తున్నది. సమాజంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి వ్యాపారాత్మక నమూనాలను వివరించి.. గ్రామీణ మహిళలను వ్యాపార రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, విద్య, ఆరోగ్యం లాంటి అంశాల్లో మార్పు కోసం తనవంతుగా కృషి చేస్తున్నది.

వీహబ్లో చేరాక మహిళా ఆంత్రప్రెన్యూర్లను గుర్తించడం, వారిని ప్రోత్సహించడం పనిగా పెట్టుకుంది ఊహ. వారి ప్రయాణంలో ఉన్న ప్రతిబంధకాలను అధిగమించేందుకు చేయూతను ఇస్తున్నది. 'మహిళా పారిశ్రామికవేత్తల కోసం వ్యాపార ఆలోచనల అభివృద్ధి, వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగ సంస్థలు, పెట్టుబడిదారులు వంటి వ్యాపార భాగస్వాములతో సుస్థిర సంబంధాలు ఏర్పరచడం, కొత్త కార్యక్రమాలు రూపొందించడం, ప్రభుత్వ పథకాలు సంబంధిత ఆంత్రపెన్యూర్స్కు ఉపయోగపడేలా చూడటం, ఇన్నొవేషన్ ప్రోత్సాహకాలు, నిధుల సమీకరణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, మారెట్ రీసెర్చ్, గవర్నమెంట్ రిలేషన్స్ తదితర టాస్కులు చేస్తుంటాను.



సృజనాత్మకత, పట్టుదల ఉన్న మహిళలను ప్రోత్సహిస్తే అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయి. వారి ప్రతిభకు తగ్గ వేదికను అందించడానికి అహరహం పనిచేస్తున్నాను' అని చెబుతున్నది ఊహ. ఈ ప్రయాణంలో కేవలం వీహబ్ టవర్కే పరిమితం కాలేదామె! కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి.. వేలాది మందికి వ్యాపార పాఠాలు నేర్పింది. ఎంతోమంది పట్టణ, గ్రామీణ మహిళలను వీహబ్కు రప్పించగలిగింది. ప్రభుత్వం నుంచి ఆర్థికంగా తోడ్పాటు అందేలా కృషి చేస్తున్నది.

**సాహితీ సాగు..**

ఊహకు సాహిత్యమంటే ప్రాణం. తీరిక సమయాల్లో మనసు కదిలించే కథలు రాయడం తనకు వారసత్వంగా అబ్బిన వ్యసనం అంటుందామె. ఈ సాహితీ సాగులో వెలువడిన సంకలనాలే 'ఇసుక అద్దం', 'బల్కావ్'. 'ఇసుక అద్దం'లో స్త్రీల సహజమైన శరీరధర్మాల చుట్టూ సమాజం అల్లిన మార్మిక భావజాలం, నిర్దేశించిన సౌందర్య ప్రమాణాలు, కెరీర్ కోసం పోటీ, కుటుంబ సంబంధాల్లో దూరాలు, నైతిక ప్రమాణాల్లో హిపోక్రసీ, పిల్లల పెంపకంలో సమస్యలు తదితర అంశాలను అధారంగా చేసుకొని అందమైన కథలు రాసిందామె! ఊహ తన కథల్లో పాత్రలను బాధితులుగా చిత్రీకరించదు. బలమైన వ్యక్తిత్వం ఉన్నవారిగా చూపుతుంది. ఇక రెండో పుస్తకం 'బల్కావ్'! అంటే బాల్కనీ అని అర్థం. తన సోలో బ్యాక్ప్యాక్ విహారాల్లోంచి ఇందులోని కథలు పుట్టాయి. వీటిలో కొన్ని ప్రత్యక్షంగా చూసి రాసినవైతే, మరికొన్ని ఊహించి రాసినవి. ఆమె కథా వస్తువులు ఇప్పటి కాలజాలం నుంచి కొన్ని పుడితే వందలేండ్ల కిందటి గాథలు మరికొన్ని.

**వృత్తి.. ప్రవృత్తి.. సంతృప్తి..**

'ఇసుక అద్దం' పుస్తకానికి యండమూరి వీరేంద్రనాథ్ ఉగాది పురస్కారం, పురాణం శ్రీనివాస శాస్త్రి కథా పురస్కారం లభించాయి. అందులోని 'చుక పొడిచింది'కి వాయిస్ ఆఫ్ తెలంగాణ అవార్డు, హాసిని రామచంద్ర ఫౌండేషన్ కథా పురస్కారం, ఖమ్మం ఈస్థటిక్స్ పురస్కారం దక్కాయి. అలాగే ఈ పుస్తకం ద్వారా ఊహ కొన్ని సామాజిక సమస్యల గురించి ప్రస్తావించింది. దీనికిగానూ, గతేడాది విడుదలైన '50 ఇన్స్పైరింగ్ విమెన్ ఆఫ్ తెలంగాణ' ఫీచర్లో ఊహకు చోటు లభించింది. ఇసుక అద్దంలోని 'వాష్' అనే కథను ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ పెద్దల సమక్షంలో ప్రెజెంట్ చేసే అవకాశం కూడా దక్కింది. 'ఇసుక అద్దం'లో ప్రస్తావించిన పలు అంశాలు కేస్ స్టడీస్లా తీసుకుంటామని ఢిల్లీ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ పేర్కొనడం ఊహ రచనా వైచిత్రిని తెలియజేస్తుంది. 'కొందరు చేస్తున్న వృత్తిలో సంతృప్తిని వెతుక్కుంటారు. మరికొందరు తమ ప్రవృత్తికి తగ్గ పనులు చేస్తూ ఆనందాన్ని పొందుతారు. నేను ఈ రెండిటినీ ఎంజాయ్ చేస్తున్నా' అంటున్న ఊహ మరెందరికో ఆదర్శమని చెప్పకుండా ఉండలేం!

# నవ బిజినెస్




## సుంకాల సంకటం




**ముంబై-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు స్టాక్ మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. భారత ఎగుమతులపై ట్రంప్ అదనంగా 25 శాతం జోడించి 50 శాతానికి పెంచిన సుంకాలు బుధవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీ మదుపరులు ఎగుమతి ప్రభావిత కంపెనీల షేర్లలో పెద్దఎత్తున అమ్మకాలకు పాల్పడటంతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు భారీగా నష్టపోయాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్‌ఐఐ) కూడా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచింది. దాంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ గురువారం మరో 705.97 పాయింట్లు పతనమై 80,080.57 వద్దకు జారుకుంది. నిఫ్టీ 211.15 పాయిం ట్లు కోల్పోయి 24,500.90 స్థాయికి పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి..వినాయక చవితి సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలు బుధవారం సెలవు పాటించాయి. సుంకాల పోటుతో గడిచిన రెండు ట్రేడింగ్ సెషన్లలో (మంగళవారం, గురువారం) సెన్సెక్స్ 1,555.34 పాయింట్లు, నిఫ్టీ 466.85 పాయింట్లు క్షీణించాయి. రెండు రోజుల్లో ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.69 లక్షల కోట్లు తగ్గి రూ.445.17 లక్షల కోట్లకు (5.08 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.

## 50 కోట్ల మైలురాయి దాటిన జియో.. ఐపీఓపై ముకేశ్ అంబానీ కీలక ప్రకటన




**ముంబై-నవభూమి:** వ్యాపార వర్గాలు, ఇన్వెస్టర్లు సహా సామాన్య పౌరులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశంలో సంస్థ ఛైర్మన్, దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీ కీలక ప్రకటనలు చేశారు. ముందుగా.. రిలయన్స్ జియో గురించి, ఘనతల గురించి ప్రస్తావించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ టెలికాం విభాగం జియో.. 500 మిలియన్ కస్టమర్ల (50 కోట్లు) మైలురాయిని అధిగమించిందని ప్రకటించారు. ఇదే సమయంలో ఇన్వెస్టర్లు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఐపీఓపైనా (ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్) ప్రకటన చేశారు ముకేశ్ అంబానీ.రిలయన్స్ జియో ఐపీఓ వచ్చే ఏడాది తొలి అర్ధభాగంలో వస్తుందని ముకేశ్ అంబానీ స్పష్టం చేశారు. రిలయన్స్ 48వ ఏజీఎంలో దాదాపు 44 లక్షల మంది వాటాదారులను ఉద్దేశించి అంబానీ ప్రసంగించారు. రిలయన్స్ జియో ఎంట్రీ ఇచ్చిన కొన్నేళ్లలోనే ప్రజల మొబైల్ వినియోగ తీరునే సమూలంగా మార్చేసిందని.. డిజిటల్ పావర్టీకి (డిజిటల్ పేదరికం) పూర్తిగా చరమగీతం పాడిందని అన్నారు. అంటే ఎక్కువ మంది డిజిటల్ దిశగా పయనించారని.. ఎక్కువ మంది మొబైల్ వినియోగిస్తున్నారన్న అర్థంలో చెప్పారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో జియో ఆదాయం రూ. 1.28 లక్షల కోట్లుగా నమోదైందని అంబానీ వెల్లడించారు. ఈ సందర్భంగానే ఐపీఓపై ప్రకటన చేశారు. 'జియో ఇప్పుడు ఇతర ప్రత్యర్థుల మాదిరిగా.. మంచి విలువను సృష్టించగలదని.. జియో ఐపీఓ నిరూపిస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను. ఇది అన్ని రకాల పెట్టుబడిదారులకు ఆకర్షణీయ అవకాశంగా ఉంటుందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను.' అని అంబానీ వ్యాఖ్యానించారు.' జియో ఇప్పుడు భారతదేశంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వాయిస్ కాల్స్ ఫ్రీగా చేసుకునే సౌలభ్యాన్ని తీసుకొచ్చింది. ఇంకా సాధారణ పౌరులు కూడా తమ ఫోన్లలో వీడియోలు చూడటం అలవాటుగా మార్చుకున్నారు.' అని అంబానీ మాట్లాడారు. తర్వాత జియో కొత్త ఆవిష్కరణల గురించి జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ ఛైర్మన్ ఆకాశ్ అంబానీ మాట్లాడారు. ఇందులో జియో ఫ్రేమ్స్, జియో పీసీ వంటివి ఉన్నాయి.

**రిలయన్స్ షేర్ పతనం..**

రిలయన్స్ ఏజీఎం ప్రారంభమైన కాసేపటికే రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీగా పడిపోయాయి. ఎందుకో మరి ప్రకటనలు ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయాయని చెప్పొచ్చు. కిందటి సెషన్‌లో రూ. 1385.90 వద్ద ముగిసిన షేర్ ధర ఆరంభంలో మంచి లాభాల్లోనే కదలాడింది. ఒక శాతానికిపైగా లాభంతో రూ. 1403.50 వద్ద గరిష్టాన్ని తాకినా.. ఏజీఎం ప్రారంభమయ్యాక 2 శాతానికిపైగా పతనంతో రూ. 1350 మార్కు వద్ద కనిష్టాన్ని తాకింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (మధ్యాహ్నం 3.10 గంటలకు) 1.80 శాతం నష్టంతో రూ. 1360 స్థాయిలో ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ. 18.42 లక్షల కోట్లుగా ఉంది.


## రిలయన్స్ ఎంజీఎం.. జియో ఐపీవోపై కీలక ప్రకటన చేసిన ముఖేశ్ అంబానీ..!



**ముంబై-నవభూమి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ 48వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రిలయన్స్ గ్రూప్ చీఫ్ ముఖేష్ అంబానీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జియో ఐపీవోపై కీలక ప్రకటన చేశారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని.. 2026 తొలి అర్ధభాగం వరకు ఐపీవో తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. భారతదేశ పురోగతి మార్గంలో కంపెనీ ముందుకు సాగుతోందన్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ ముందుకెళ్తుందన్న ఆయన.. దాన్ని ఎవరూ ఆపలేరన్నారు. భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోని అగ్ర నాలుగు ఆర్థిక వ్యవస్థలలో చేరిందని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశ జీడీపీ అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచ మోడల్‌ను భారతదేశం కాపీ చేయాల్సిన అవసరం లేదన్నారు.

ఇండియా ఫస్ట్ మోడల్‌ను సృష్టించగల సామర్థ్యం తమకు ఉందన్నారు. డీప్ టెక్నాలజీని ఉపయోగించి, మా మోడల్ భారతదేశ భద్రతను బలోపేతం చేస్తుందని.. ఇది ప్రజల జీవితాలను మెరుగుపరచడంతోపాటు పర్యావరణాన్ని కాపాడుతుందన్నారు. రిలయన్స్ తన స్వర్ణ దశాబ్దం ముగింపు దిశగా పయనిస్తుండగా.. భారతీయ కలను సాకారం చేసుకోవడానికి తాకు అంకితభావంతో ఉన్నామని ముఖేష్ అంబానీ పేర్కొన్నారు. తమ ప్రతి వ్యాపారాన్ని %ఊ×%, డీప్-టెక్ సామర్థ్యాలతో బలోపేతం చేసుకుంటున్నామన్నారు. 'వీ కేర్' తత్వశాస్త్రంతో ప్రజల శ్రేయస్సు, పర్యావరణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తున్నామని అంబానీ అన్నారు. కొత్త తరం నాయకత్వాన్ని శక్తివంతం చేయడానికి కంపెనీ కృషి చేస్తోందని, దీనికి కట్టుబడి ఉన్నామని ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. జియో ఇప్పుడు డీప్-టెక్ కంపెనీగా మారిందన్నారు.జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ భారత్ ప్రపంచంలోనే మొట్టమొదటి నేటివ్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి కంపెనీ పునాది వేస్తోందని అన్నారు. జియో నేడు 50 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తోందన్నారు. ప్రతి భారతీయుడి నమ్మకంతో ఈ విజయం సాధించామన్నారు. 5+ నుంచి సేవల వరకు పూర్తిగా భారతదేశంలో అభివృద్ధి చేయబడిన సాంకేతికతతో కంపెనీ తన ముద్ర వేసిందన్నారు. జియో ఎయిర్‌ఫైబర్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్థిర వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తుందని.. ఇది ప్రతి నెలా 10 లక్షలకుపైగా గృహాలకు తన సేవలను అందిస్తోందని తెలిపారు. జియో కంపెనీ సాంకేతిక మౌలిక సదుపాయాలను భారతదేశంలో పూర్తిగా రూపొందించి అభివృద్ధి చేశామని, జియో దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును రూపొందిస్తోందని ఆకాశ్ అంబానీ అన్నారు.

## పెరిగిన బంగారం ధరలు.. ఈ రోజు రేట్స్ ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** పండుగ సీజన్ కావడంతో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా నేడు మరోసారి పసిడి ధరలకు రెక్కలొచ్చాయి. ఈ వారంలో బంగారం ధర పెరగడం ఇది మూడోసారి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నిన్నటితో పోలిస్తే నేడు 29, 2025) 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,02,610కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా కాస్త పెరిగి రూ.94,060కు చేరుకుంది. ఇక 18 క్యారెట్‌ల బంగారం ధర రూ.76,960కు ఎగబాకింది. ఇక కిలో వెండి ధర కాస్త తగ్గి రూ.1,19,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ.37,910గా ఉంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం స్పాట్ రేట్ 3,400 డాలర్ల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విడుదల చేయనున్న గణాంకాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వెండి ధర కూడా స్థిరంగానే కొనసాగుతోంది.


## ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దు



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై భారత కార్పొరేట్ వర్గాల్లోనూ అసహనం వ్యక్తమవుతోంది. ఈ బెదిరింపులకు ఏ మాత్రం లొంగకూడదని మారుతి సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) చైర్మన్ ఆర్‌సీ భార్గవ ప్రభుత్వాన్ని కోరారు. వాణిజ్యం కంటే దేశ గౌరవ మర్యాదలే ముఖ్యమన్నారు. ఈ కీలక సమయంలో దేశమంతా ఒక్కటిగా నిలవాలని కోరారు. మారుతి సుజుకీ ఇండియా వాటాదారుల 44వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని (ఏజీఎం) ఉద్దేశించి మాట్లాడుతూ భార్గవ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితికి ట్రంప్ సుంకాల పోటే కారణమన్నారు. దౌత్య సంబంధాల్లో సుంకాలను ఆయుధంగా ఉపయోగిస్తున్న తొలి నేత ట్రంపేనని భార్గవ విమర్శించారు. భారత్-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ).. అమెరికాతో సహా ఇతర దేశాలతో కుదుర్చుకునే ఎఫ్‌టీఏలకు ప్రాతిపదికగా ఉండాలని భార్గవ స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ మాగ్నెట్ల సరఫరాపై చైనా ఆంక్షలను ఒక హెచ్చరికగా తీసుకోవాలని కోరారు.చిన్న కార్లకు మేలు: ప్రతిపాదిత జీఎస్‌టీ సంస్కరణలపైనా భార్గవ మాట్లాడుతూ.. ఈ సంస్కరణలు జీడీపీ వృద్ధి రేటు, ఉపాధి కల్పన వేగం పుంజుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లపై ప్రస్తుతం ఉన్న 28 శాతం జీఎస్‌టీ.. 18 శాతానికి తగ్గుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. అయితే దీనిపై ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉందన్నారు. చిన్న కార్లపై జీఎస్‌టీ 18 శాతానికి తగ్గిస్తే ఈ తరగతి కార్ల మార్కెట్ మళ్లీ పుంజుకుంటుందన్నారు. ప్రస్తుతం తమ ప్రయాణాల కోసం స్కూటర్లు, బైకులపై ఆధారపడిన అనేక మంది చిన్న కార్లు కొనేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. జపాన్ అనుభవమే ఈ విషయంలో మనకు ఆదర్శమన్నారు.

## పిల్లల ఆధార్‌పై బిగ్ అప్డేట్.. కేంద్రం కీలక ఆదేశాలు..


# 5-15 ఏళ్ల వారికి తప్పనిసరి




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆధార్ కార్డులకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా 5-15 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఆధార్ తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు జారీ చేసింది. 15 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయాలని కోరుతూ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు యూఐడీఏఐ చీఫ్ భువనేశ్వర్ కుమార్. పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తూ ఆధార్ బయోమెట్రిక్స్ పూర్తి చేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీ చేసింది.పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ విభాగంతో యూఐడీఏఐ చేతులు కలిపింది. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (%ఖణ×ూజు% ం)లో పాఠశాల పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేసేందుకు ఈ మేరకు భాగస్వామ్యం ఏర్పరచుకుంది. దీని ద్వారా కోట్లాది మంది స్కూల్ పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ పూర్తి చేయవచ్చని తెలిపింది. 5 సంవత్సరాలు రాగానే పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయడమనేది తప్పనిసరి అని పేర్కొంది. అలాగే 15 సంవత్సరాలు రాగానే మరోసారి అప్డేట్ చేయాలని సూచించింది. పిల్లల ఆధార్‌లో బయోమెట్రిక్ వివరాల్లో విశ్వసనీయత, కచ్చితత్వాన్ని తీసుకువచ్చేందుకే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్‌లో 17 కోట్ల ఆధార్ నంబర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆధార్ కార్డులో బయోమెట్రిక్ అప్డేట్ చేయకపోతే ప్రభుత్వాలు అందిస్తోన్న వివిధ పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. అలాగే వంటి యూనివర్సిటీ, పోటీ పరీక్షల రిజిస్ట్రేషన్లలోనూ ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు. చాలా సందర్భాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు చివరి నిమిషంలో ఆధార్ అప్డేట్ కోసం ప్రయత్నిస్తుంటారు. ఇలా చేయడం వల్ల ఆధార్ కేంద్రాల్లో తప్పులు దొర్లవచ్చు, ఆలస్యం కావచ్చు. అందుకే ముందుగానే పూర్తి చేయడం మంచిది.పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ఆధ్వర్యంలోని విద్యా నిర్వహణ సమాచార వ్యవస్థ అయిన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్‌లో కచ్చితత్వం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పాఠశాల విద్యకు సంబంధించిన వివిధ గణాంకాలను ఈ విభాగం సేకరించి, నిర్వహిస్తుంది. పాఠశాల విద్యా శాఖ చొరవతో పిల్లల బయోమెట్రిక్ అప్డేట్ చేయాలని యూఐడీఏఐ నిర్ణయించింది.

## రష్యా చమురు దిగుమతులతో ప్రయోజనం కొంతే




**న్యూఢిల్లీ-నవభూమి:** డిస్కౌంట్ ధరకు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి చమురుతో భారత్‌కు వార్షిక ప్రయోజనం కేవలం 250 కోట్ల డాలర్లేనని (సుమారు రూ.21,875 కోట్లు), దేశ జీడీపీలో 0.6 శాతానికి సమానమని బ్రోకరేజీ సంస్థ సీఎల్ఎస్ఏ గురువారం విడుదల చేసిన అధ్యయన నివేదికలో వెల్లడించింది. గతంలో పలు మీడియా కథనాలు అంచనా వేసిన 1,000-2,500 కోట్ల డాలర్ల (రూ.87,500-2,18,750 కోట్లు) స్థాయి భారీ లబ్ధితో పోలిస్తే చాలా తక్కువని పేర్కొంది. భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు. వినియోగదారు కూడా. రష్యా నుంచి దిగుమతిని నిలిపివేస్తే, భారత్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిమిత ప్రత్యామ్నాయాలపైనే ఆధారపడాల్సి ఉంటుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు అనూహ్యంగా పెరిగాయి. ఈ యుద్ధానికి ముందు భారత్ మొత్తం ముడి చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం ఒక శాతం కాగా.. ప్రస్తుతం అది దాదాపు 40 శాతానికి పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత్ రోజుకు సగటున 54 లక్షల పీపాల ముడి చమురును దిగుమతి చేసుకోగా.. అందులో రష్యా వాటా 18 లక్షల పీపాలుగా (36 శాతం) నమోదైంది. సౌదీ అరేబియా వాటా 14 శాతం, ఇరాక్ వాటా 20 శాతం, యూఏఈ వాటా 9 శాతం, అమెరికా వాటా 4 శాతంగా ఉంది.

## హైదరాబాద్‌లో సంహీ హెూటల్స్ విస్తరణ




**హైదరాబాద్ -నవభూమి:** సంహీ హెూటల్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో తన హెూటల్స్‌ను మరింత విస్తరిస్తోంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో కొత్తగా 260 గదులతో మరో మిడ్ స్కేల్ హెూటల్‌ను నిర్మించనుంది. ఇందుకోసం రూ.125 కోట్ల నుంచి రూ.143 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. కాగా ఈ హెూటల్ కోసం పీ ప్రమోద, పీ హారిక, ఆరియన్ ఎస్కార్‌లతో ఒక లీజు ఒప్పందం కుదుర్చుకుంది. ఆరియన్ ఎస్కార్ సంస్థ ఈ హెూటల్‌ను నిర్మించి తమకు ఇస్తుందని సంహీ తెలిపింది. సంహీ ఇప్పటికే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో షెరటాన్, ఫెయిర్‌ఫీల్డ్ బై మారియట్ హెూటల్స్‌ను నిర్వహిస్తోంది.

## అదిరే ఫీచర్లతో టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్.. సింగిల్ ఛార్జ్‌తో 158 కిలోమీటర్ల ప్రయాణం.. ధర తక్కువే!





**న్యూఢిల్లీ-నవభూమి:** టీవీఎస్ మోటార్.. ఎలక్ట్రిక్ విభాగంలో తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ వెళ్తోంది. తాజాగా కొత్త విద్యుత్ మోటార్‌ను ఆవిష్కరించింది. ఇదే టీవీఎస్ ఆర్బిటర్ . ఇది ఎంట్రీ లెవెల్ సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ అని పేర్కొంది. ఇప్పటికే దీనికి సంబంధించి బుకింగ్స్ ఓపెన్ అయినట్లు.. మార్కెట్లోకి విడుదల చేసినట్లు తెలిపింది. ఇప్పటివరకు తన ఎంట్రీ లెవెల్ మోడల్‌గా ఐక్యూబ్ ఉండగా.. ఇప్పుడు టీవీఎస్ ఆర్బిటర్ ఎంట్రీ లెవెల్ మోడల్‌గా ఉండనుంది. ఇక దీని ధర రూ. 99,900 గా పేర్కొంది. ఇది ఎక్స్ షోరూమ్ ధర అని చెప్పొచ్చు. ఆన్ రోడ్ ప్రైస్ ఎక్కువగా ఉంటుందని చెప్పొచ్చు.టీవీఎస్ ఆర్బిటర్ మొత్తం రెండు కలర్లలో, 6 వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. ఇవి నియాన్ సన్‌బర్స్ట్, స్ట్రాటోస్ బ్లూ, లూనార్ గ్రే, స్టెల్లార్ సిల్వర్, కాస్మిక్ టైటానియం, మార్టియన్ కాపర్. భారత్‌తో పాటు అంతర్జాతీయంగా తమ మార్కెట్‌ను మరింత విస్తరిస్తూ.. బలోపేతం అయ్యే దిశగా ప్రణాళికలు రచిస్తున్నట్లు టీవీఎస్ మోటార్ ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణ వినియోగదారులే లక్ష్యంగా ఈ ఆర్బిటర్‌ను తీసుకొచ్చినట్లు.. ఇండియా 2%ష% బిజినెస్ టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రెసిడెంట్ గౌరవ్ గుప్తా వెల్లడించారు.ఫీచర్లు, రేంజ్ విషయాల గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం. ఈ స్కూటర్ 3.1 బ్యాటరీతో.. సింగిల్ ఛార్జ్‌తో ఏకంగా 158 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. ఐక్యూబ్ మాత్రం మల్టిపుల్ బ్యాటరీ ఆప్షన్లతో వచ్చిన సంగతి తెలిసిందే. సింపుల్, ఫ్లాట్, కమ్యూటర్ స్టైల్ బాడీతో వస్తుంది. లాంగ్, ఫ్లాట్ సీట్ ఇస్తోంది. 34 లీటర్ అండర్ సీట్ స్టోరేజ్ అందుబాటులో ఉంటుంది. ఇక్కడ యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్ సహా రెండు హెల్మెట్లు కూడా స్టోర్ చేసుకోవచ్చు. ఇంకా 14 అంగుళాల ఫ్రంట్ వీల్ ఉంది.టీవీఎస్ %SmartXonnect% యాప్ ద్వారా.. జియో ఫెన్సింగ్, సేఫ్టీ అలర్ట్స్, కాల్ అలర్ట్స్, నావిగేషన్ వంటి ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. వీటితో సహా క్రూయిజ్ కంట్రోల్ మోడ్, ఆటోమేటెడ్ హిల్ హెూల్డ్, రివర్స్ మోడ్ వంటి అధునాతన ఫీచర్లు ఉన్నాయి. ఈ టీవీఎస్ ఎలక్ట్రిక్ మోడల్.. ఆథర్ రిజ్టా, ఓలా ఎస్1ఎక్స్, హీరో విడా వీఎక్స్2 వంటి ఇతర మోడళ్ల నుంచి గట్టి పోటీ ఎదుర్కోనుంది.

## స్టాక్స్ ఫ్యూచర్స్‌లోనూ ప్రీ ఓపెన్ ట్రేడింగ్




**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది డిసెంబరు 8 నుంచి ఈక్విటీ డెరివేటివ్ విభాగంలో ఇండెక్స్, స్టాక్ ఫ్యూచర్స్‌లోనూ ప్రీ-ఓపెన్ ట్రేడింగ్‌ను ప్రవేశపెట్టాలని బీఎస్ఈ ప్రతిపాదించింది. ఈక్విటీ డెరివేటివ్స్‌లో ట్రేడింగ్ వెసులుబాటును మెరుగుపరచడంతో పాటు నష్టాల ముప్పుపై పర్యవేక్షణను పటిష్ఠపరచాలని సెబీ.. స్టాక్ ఎక్స్ఛేంజీలను నిర్దేశించింది. ఈ నేపథ్యంలోనే ఇండెక్స్, స్టాక్స్ ఫ్యూచర్స్‌లోనూ ప్రీ-ఓపెన్ ట్రేడింగ్‌ను ప్రవేశపెట్టబోతున్నట్లు బీఎస్ఈ పేర్కొంది.

## 100 షేర్లకు 200 షేర్లు ఫ్రీ.. ఒక్కరోజే రూ. 800 పెరిగిన షేర్ ధర.. కాసుల పంట పండింది!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం సెషన్‌లో లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఆరంభంలో నష్టాల్లోనే మొదలైనా.. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (ఆగస్ట్ 29 ఉదయం 11.30 గంటలకు) లాభాల్లోనే ఉన్నాయి. గత 2-3 సెషన్లుగా అమెరికా.. భారత్‌పైనా విధించిన 50 శాతం సుంకాలు అమల్లోకి రాగా.. తీవ్ర ఒడుదొడుకుల్లో ట్రేడయ్యాయి. సూచీలు భారీగా పడిపోగా.. ఇన్వెస్టర్ల సంపద లక్షల కోట్లు ఆవిరైపోయింది. ఈ క్రమంలోనే కనిష్టాల వద్ద షేర్ల కొనుగోలుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో సూచీలు లాభాల్లోనే ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ దాదాపు 180 పాయింట్లు పెరిగి 80,260 మార్కు వద్ద ఉండగా.. నిఫ్టీ 60 పాయింట్లు లాభంతో 24,560 స్థాయిలో కదలాడుతోంది.ఇక్కడే మనం ఒక ప్రముఖ కంపెనీ స్టాక్ గురించి తెలుసుకోవాలి. అదే పొగాకు, టీ, పాన్ మసాలా ఉత్పత్తిదారుగా ఉన్న గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్. ఈ స్టాక్ శుక్రవారం సెషన్‌లో భారీగా దూసుకెళ్తూ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తోంది. కిందటి సెషన్‌లో ఈ స్టాక్ రూ. 10594 వద్ద ముగియగా.. ఇవాళ మంచి లాభాలతోనే ప్రారంభమైంది.

వార్త రాసే సమయంలో స్టాక్ ఏకంగా 7 శాతానికిపైగా పెరిగి రూ. 11,350 స్థాయిలో ట్రేడవుతోంది. కిందటి సెషన్‌తో పోలిస్తే షేర్ ధర ఏకంగా 750 పెరిగింది. ఇక ఇంట్రాడేలో చూస్తే 11,388 వద్ద సెషన్ గరిష్టాన్ని తాకింది. ఇక్కడ చూస్తే స్టాక్ ధర ఏకంగా రూ. 794 పెరగడం విశేషం. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 58.93 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 11465 కాగా.. కనిష్ట ధర రూ. 4112.45 గా ఉంది.

ΩΩ స్టాక్ రాణించేందుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఇటీవల ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో కంపెనీ మంచి ఫలితాలు నమోదు చేసింది. నికర లాభం అంతకుముందు ఇదే త్రైమాసికంతో పోలిస్తే 55.9 శాతం పెరిగి రూ. 356 కోట్లకు చేరింది. ఇదే సమయంలో ఆదాయం 36.5 శాతం ఎగబాకి రూ. 1486 కోట్లుగా వచ్చింది.

మరోవైపు ఇదే సమయంలో 2:1 రేషియోలో బోనస్ షేర్లను ప్రకటించింది కంపెనీ. దీని ప్రకారం.. ఇన్వెస్టర్ల దగ్గర ఉన్న ఒక్కో ఈక్విటీ షేరుపై 2 షేర్లు అదనంగా ఉచితంగా లభిస్తాయి. 100 షేర్లు ఉన్నట్లయితే అదనంగా 200 షేర్లు ఫ్రీగా వస్తాయని చెప్పొచ్చు. దీనికి సెప్టెంబర్ 16 రికార్డు తేదీగా ఉంది. ఆలోపు ఈ షేర్లు ఉన్న వారికి బోనస్ షేర్లు లభిస్తాయి. దీనికి తగ్గట్లుగా షేర్ ధర తగ్గుతుందని గమనించాలి. ఈ కారణాలతోనే స్టాక్‌పై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

## వాటర్ ప్యూరిఫైయర్‌లపై జీఎస్టీ తగ్గించండి.. కేంద్రానికి డబ్ల్యూక్యూఐఏ వినతి

**న్యూఢిల్లీ-నవభూమి:** సురక్షితమైన తాగునీరు దేశ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో, వాటర్ ప్యూరిఫైయర్ తయారీదారులు వాటిపై ప్రస్తుతం ఉన్న 18% జీఎస్టీని 5%కి తగ్గించాలని డబ్ల్యూక్యూఐఏ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు వాటర్ క్వాలిటీ ఇండియా అసోసియేషన్ ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసింది. నీటి శుద్ధి యంత్రాలను, వాటి ఫిల్టర్లను, వాటికి సంబంధించిన సేవలపై పన్ను భారాన్ని తగ్గించడం ద్వారా ఈ పరికరాలు సాధారణ ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తాయని ఆ లేఖలో పేర్కొంది. ఆరోగ్యానికి అవసరమైన వస్తువులను విలాసవంతమైన వస్తువులతో ఒకే పన్ను పరిధిలో చేర్చడం సరికాదని పేర్కొంది.

# రెండు కోట్ల సెట్ వేస్ట్.. మహేష్ ఇంత సున్నితమా..



ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రం 'ఎస్-ఎస్ఎంబీ29' మహేశ్ బాబు హీరోగా ఎస్ఎస్ రాజమౌళిదర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో దుర్గా ఆర్ట్ పతాకంపై కె.ఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహేశ్ పుట్టినరోజున 'గ్లోబ్ ట్రోటర్' హ్యాష్‌ట్యాగ్‌తో రాజమౌళి ఈ సినిమా అప్‌డేట్‌ను ఓ ఫొటో విడుదల చేసి, ప్రీలుక్‌ను నవంబర్‌లో విడుదల చేస్తామని తెలిపారు. అడవుల నేపథ్యంలో సాగే ఫారెస్ట్ యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ప్రస్తుతం రాజమౌళి బృందం సౌత్ ఆఫ్రికాలో ఉంది. మహేశ్, ప్రియాంక చోప్రాలతో పాటు ప్రధాన పాత్రధారులపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని, ఇది కాస్త పెద్ద షెడ్యూల్ అని తెలిసింది. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక చిత్ర బృందం హైదరాబాద్‌కి వస్తుంది.సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కన్నా ముందు రామోజీ ఫిల్మ్ సిటీలో 'ఎస్ఎస్ఎంబీ29' కోసం ఓ సెట్ వేశారట. ఓపెన్ ఏరియా సెట్ అది. ఒక చెరువు సమీపంలో సీన్స్ చిత్రీకరణ అక్కడ జరగాల్సి ఉంది. మహేశ్ సున్నితత్వం గురించి ఆలోచించి మేకర్స్ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. సెట్ వర్క్ పూర్తయ్యాక దానిలో షూటింగ్‌కు మహేశ్ ఒకరోజు వెళ్లారట. సెట్‌లో జస్ట్ అరగంట ఉండి 'నా వల్ల కాదు.. సారీ' అని చెప్పి షూటింగ్ మధ్యలో వచ్చేశారట. అలా వచ్చేయడానికి కారణం అక్కడ వేడి తట్టుకోలేక చిరాకు పడి వచ్చేశారని సన్నిహితవర్గాల నుంచి సమాచారం అందింది. దాంతో ఆ షెడ్యూల్ ఆగిపోయింది.

నవచిత్ర



## అలాంటి పాత్రలు కావాలంటున్న నాని బ్యూటీ..



చాలామంది నటీనటులు ఎన్ని సినిమాల్లో నటించినా కూడా తమకి నచ్చే జానర్ లు,పాత్రలు కొన్ని ఉంటాయి. అలాంటి సినిమాల్లో నటించి తమ డ్రీమ్ ఫుల్ ఫిల్ చేసుకోవాలి అనుకుంటారు.అలా తాజాగా నాని హీరోయిన్ కూడా నా టార్గెట్ అదే అని..అలాంటి సినిమాలు చేయడం ఇష్టం అంటోంది. మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో కాదు కోమలి ప్రసాద్.. శైలేష్ కొలను డైరెక్షన్లో వచ్చిన హిట్ మూవీ ఫ్రాంచైజీస్ ఎంత బాగా హిట్ అయ్యాయో చెప్పనక్కర్లేదు.విశ్వక్ సేన్ తో మొదలైన హిట్ ది ఫస్ట్ కేస్,అడివి శేష్ తో హిట్ ది సెకండ్ కేస్, నానితో హిట్-3 ఇలా కొనసాగుతూ వచ్చాయి. హిట్ ఫ్రాంఛైజీలో క్యారెక్టర్ ఆర్టిస్ట్.. అంతేకాదు శైలేష్ కొలను మైండ్లో ఇంకా చాలా సీక్వెల్స్ కూడా ఉన్నాయి అని చెప్పుకొచ్చారు. అలా శైలేష్ కొలను ఇప్పటివరకు చేసిన ఈ మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ కూడా పోలీస్ ఆఫీసర్ పాత్రలో అడివి శేష్ అలాగే నాని పక్కన కనిపించింది. అయితే ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ సహాయకపు పాత్రలో నటించగా.. దాని గురించి తాజాగా సోషల్ మీడియాలో ఒక నెటిజన్ పోస్ట్ పెట్టారు. మీరు హిట్ ఫ్రాంచైజీలో సహాయకపు పాత్రలో నటిచినందుకు బాధపడకండి.ఇలాంటి పోలీస్ పాత్రలో నటించే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. మీరు ఆ పాత్ర కోసం చాలా కష్టపడి.. ఆ పాత్రలో చాలా బాగా నటించారు అని పోస్ట్ పెట్టాడు. ? అలాంటి పాత్రలు చేయాలని ఉంది - కోమలి ప్రసాద్ సదరు నెటిజన్ పెట్టిన పోస్ట్ కి కోమలి ప్రసాద్ రిప్లై ఇస్తూ.. "నేను హిట్ ఫ్రాంచైజీలో భాగమైనందుకు ఎప్పుడు బాధపడలేదు.అంతేకాదు ఈ సినిమాలో నటించినందుకు చాలా హ్యాపీగా ఉన్నాను. అలాగే ఒక పెద్ద హీరో పక్కన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించడం మామూలు విషయం కాదు.. ఇలాంటి అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. కానీ నాకు ఈ ఛాన్స్ వచ్చినందుకు ఎంతో ఆనందగా ఉన్నాను. అలాగే నాకు వచ్చిన ఈ ఛాన్స్ నా పాత్ర గురించి ప్రేక్షకులకు తెలుసు.. హిట్ ఫ్రాంచైజీలో నటిస్తున్న సమయంలో నా నటనను మెచ్చి ఎంతో మంది అభిమానులకు నేను దగ్గరయ్యాను.. హిట్ ఫ్రాంచైజీ తర్వాత ఇలాంటి విభిన్న సినిమాలు ఎన్నో నటించగలను అనే నమ్మకం నాలో కలిగింది. నాకు ఉన్న డ్రీమ్.. ఏంటంటే ఐకానిక్ మార్షల్ ఆర్ట్స్ రివైంజ్ డ్రామా అయినటువంటి కిల్ బిల్ వంటి పూర్తిస్థాయి యాక్షన్ సినిమాలో నటించాలన్నదే నా కోరిక".. అంటూ తన డ్రీమ్ బయట పెట్టింది..

## అభిమాని కోసం మెగా భరోసా




హీరోలపై ఒక్కొక్కరు ఒక్కోలా అభిమానం చాటుకుంటారు. కొందరు పాదయాత్రలు, సైకిల్ యాత్రలు అంటూ కిలోమీటర్లు మేర ప్రయాణిస్తున్నారు. రీసెంట్ గా పవన్ కళ్యాణ్ కోసం కర్నూలు జిల్లా ఆదోని నుంచి అమరావతికి సైకిల్ యాత్ర చేపట్టిన మెగా మహిళా అభిమాని రాజేశ్వరి.. పవర్ స్టార్ ను కలిసి మాట్లాడి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇప్పుడు ఆమె కర్నూలు నుంచి హైదరాబాద్ కు సైకిల్ యాత్ర చేపట్టారు. అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని కలిసేందుకు కొన్ని వందల కిలోమీటర్లు సైకిల్ ను తొక్కుతూ ప్రయాణించారు. ఆ సమయంలో సంఘీభావం తెలుపుతూ మెగా ఫ్యాన్స్ కూడా కొన్ని ప్రాంతాల్లో రాజేశ్వరి సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. ఇప్పుడు ఆమె హైదరాబాద్ చేరుకున్నారు. అయితే చిరంజీవి పట్ల ఆమెకున్న అచంచలమైన సంకల్పం, నిజమైన అభిమానం ఆమె కష్టతరమైన ప్రయాణానికి ఆజ్యం పోశాయి. తాజాగా ఆమె, తన పిల్లలతో కలిసి చిరంజీవిని కలిశారు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చిరు.. ఆమె అభిమానం పట్ల హృదయపూర్వకంగా స్పందించారు. చిరంజీవికి రాఖీ కట్టిన రాజేశ్వరి, దేవుడు ఇచ్చిన సోదరుడిగా భావించారు. అనంతరం తమ అభిమాన హీరోను కలిసిన క్షణంలో భావోద్వేగానికి కూడా గురయ్యారు. కన్నీళ్లు పెట్టుకోగా.. మెగాస్టార్ ఆమెను ఓదార్చారు. అయితే చిరు కూడా తన మంచి మనసు చాటుకున్నారు. సంప్రదాయంగా చీరను ఆశీర్వదిస్తూ ఆమెకు అందించారు. %శూశ్రీంశీ =ఝుం% - కబాలి పాపతో విశాల్ ఎంగేజ్‌మెంట్ అంతేకాదు.. ఆమె పిల్లల చదువుకు సపోర్ట్ చేస్తానని మాట ఇచ్చారు. పిల్లలను చక్కగా చదువుకుని ఉద్యోగాలు చేయాలని చెప్పారు. తల్లిని మంచిగా చూసుకోవాలని కూడా తెలిపారు. తద్వారా.. రాజేశ్వరి కుటుంబానికి ప్రకాశవంతమైన, మరింత సురక్షితమైన భవిష్యత్తును అందిస్తానని తెలిపారు. ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. చిరంజీవి హామీ.. చర్యకు మించి ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అది ఆయన వ్యక్తిత్వానికి, తన సొంత కుటుంబంలా చూసుకునే అభిమానులతో లోతైన బంధానికి నిదర్శనమని కొనియాడుతున్నారు. చిరంజీవి అంటే ఏంటో అది ఒక ఉదాహరణగా చెబుతున్నారు. కేవలం రీల్ హీరోగా మాత్రమే కాకుండా.. రియల్ హీరో అని చెబుతున్నారు. నిజ జీవితంలో ఎంతో మంది ఆదర్శంగా నిలిచారని అంటున్నారు.

## దాదాపు.. ఆ ఆరుగురు ఫిక్స్




బిగ్ బాస్ సీజన్ 9 గ్రాండ్‌గా స్టార్ట్ కాబోతోంది. మరో 10 రోజుల్లో మొదలవనున్న ఈ రియాల్టీ షో ఈ సారి టోటల్‌గా నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని ఇప్పటికే హోస్ట్ నాగార్జున హింట్ ఇచ్చేశాడు. అందుకు తగ్గట్టే సోషల్ మీడియాలో రిలీజ్ అయిన ప్రోమోలు ఫ్యాన్స్‌ని ఇప్పటికే హైప్ మోడ్‌లోకి తీసుకెళ్లాయి. ఇక ఈ సీజన్‌లో కామన్ మ్యాన్‌కి స్పెషల్ టికెట్ ఇవ్వడానికి 'బిగ్ బాస్ అగ్నిపరీక్ష' అనే కొత్త షో స్టార్ట్ చేశారు. ఈ షో నుంచి 15 మందిలో టాప్ ఐదుగురు హౌస్‌లోకి ఎంటర్ అవ్వబోతుండటం ఆసక్తిరేపుతుండగా.. మొత్తం షోలో పాల్గొనే వారి పేర్లు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.బిగ్ బాస్ సీజన్ 9లో పాల్గొనే సెలబ్రిటీ లైనప్ విషయానికొస్తే.. ఈ సీజన్ లిస్ట్ సూపర్ క్రేజీగా ఉంది. సెలబ్రిటీ గ్రూప్‌లో ఆరుగురు దాదాపు ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. జబర్దస్త్ స్టార్ ఇమ్మాన్యుయేల్ ఈ లిస్ట్‌లో ఒకడు అని అంటున్నారు. ఇమ్మాన్యుయేల్ కి బిగ్ బాస్ నుంచి సాలిడ్ ఆఫర్ రావడంతో ఓకే చెప్పాడని అంటున్నారు. సీరియల్ స్టార్ తనూజ ఈ సీజన్‌లో కన్ఫర్మ్ అని గుసగుసలు వినిపిస్తున్నాయి.సీరియల్ యాక్టర్ భగత్ కూడా ఈ గేమ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. ఒకప్పటి హీరోయిన్ ఆషా సైనీ సైతం ఈ సీజన్‌లో సందడి చేయడానికి రెడీ అవుతోందని చెప్పుకుంటున్నారు. ఇక ఇటీవల సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిన అలేఖ్య పికిల్స్ ఫేమ్ రమ్య కూడా ఈ టీమ్‌లో జాయిన్ అవుతోందని అంటున్నారు. ఇకపోతే ఈ సీజన్‌లో ట్విస్ట్ ఏంటంటే. రెండు టీమ్‌లు, రెండు హౌస్‌లతో గేమ్ సూపర్ ఇంటెన్స్ అవ్వబోతోందట. మొత్తానికి షో మొదలవ్వకముందే సోషల్ మీడియా బిగ్ బాస్ ఫీవర్‌తో ఊగిపోతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## నాగార్జున బర్త్‌డే స్పెషల్..




టాలీవుడ్ కింగ్, గ్రీకువీరుడు నాగార్జున పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదకగా పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తు తున్నాయి. టాలీవుడ్ కింగ్, గ్రీకువీరుడు నాగార్జున పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదకగా పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ స్పెషల్ మ్యాష్అప్ వీడియోను వదిలింది. నాగార్జున ఇప్పటి వరకు చేసిన సినిమాలతో పాటు అతడి ఐకానిక్ సినిమాలలోని డైలాగ్‌లను ఈ వీడియోలో జత చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



## కబాలి పాపతో విశాల్ ఎంగేజ్‌మెంట్

కోలీవుడ్‌లో స్టార్ హీరోలలో ఒకరైన విశాల్ వ్యక్తిగత జీవితంపై ఎప్పటినుంచో ఊహాగానాలు సాగుతూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో దాదాపు రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోకపోవడంతో అభిమానులు తరచూ ఆయనను "ఎప్పుడు సెట్ అవుతారు?" అని ప్రశ్నించేవారు. ఇదే సమయంలో పలు హీరోయిన్లతో గాసిప్స్ వచ్చినా ఆ అవన్నీ గాలి వార్తలుగానే మిగిలాయి. ఇలాంటి సమయంలో విశాల్ తన 47వ పుట్టిన రోజు సందర్భంగా జీవితంలో ఒక పెద్ద నిర్ణయం తీసుకున్నారు. ఆయన నటి సాయి ధన్సికతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఆగస్టు 29న జరిగిన ఈ వేడుకలో ఇరువురి కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. విశాల్ స్వయంగా సోషల్ మీడియాలో ఈ శుభవార్తను షేర్ చేయడంతో అభిమానులు, సినీ వర్గాలు విషెస్ చెబుతున్నారు. విశాల్ పుట్టినరోజు కానుకగా అభిమానులకు ఈ సర్ప్రైజ్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత. "నా జీవితంలోకి అడుగుపెట్టిన ఈ శుభకార్యంలో మీ అందరి ఆశీస్సులు కావాలి" అంటూ పోస్ట్ చేసిన, ధన్సికతో ఉన్న ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశాల్‌కు ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాదు, ఫ్యామిలీ లో కూడా ఒక ఎమోషనల్ మూమెంట్‌గా మారింది. ఇక సాయి ధన్సిక కెరీర్ విషయానికి వస్తే 2009లో పేరణ్మాయి సినిమా ద్వారా మొదలైంది. తరువాత అరవణ్, పరదేశి వంటి సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా రజనీకాంత్ కబాలిలో ఆయన కూతురిగా నటించడం ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. తెలుగు ప్రేక్షకులకు కూడా షికారు వంటి సినిమాల ద్వారా దగ్గరయ్యారు. ఇప్పుడు విశాల్‌తో బంధం కుదుర్చుకోవడం ఆమె కెరీర్‌కే కాకుండా వ్యక్తిగత జీవితానికి కూడా కొత్త మలుపు. గత కొన్నేళ్లుగా విశాల్ ధన్సిక లవ్ స్టోరీపై ఊహాగానాలు వినిపించాయి. ఒక ఈవెంట్‌లో విశాల్ స్వయంగా ధన్సికను తన జీవిత భాగస్వామిగా ప్రకటించడంతో ఆ వార్తలు నిజమని తేలింది. అయితే నడిగర్ సంఘం భవనం పూర్తయ్యాకే పెళ్లి చేసుకుంటానని చేసిన శపథం వల్ల ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను నెరవేర్చిన విశాల్ తన మాట నిలబెట్టుకున్నారు. మొత్తం మీద విశాల్ సాయి ధన్సిక ఎంగేజ్‌మెంట్ వార్త సినీ వర్గాలలోనే కాదు, అభిమానుల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. త్వరలోనే పెళ్లి తేదీ కూడా ప్రకటించనున్నారని సమాచారం.

## సుందరి భీగీ సారి కూడా ఓపెనింగ్స్ తెచ్చి పెట్టలేదు..!



జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని హిందీలో చేసిన మరో మూవీ 'పరం సుందరి'. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించాడు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి బాలీవుడ్ ప్రేక్షకుల్లోనే కాకుండా సౌత్ ప్రేక్షకుల్లోనూ అంచనాలు పెరుగుతూ వచ్చాయి. ఎందుకంటే ఈ సినిమా సౌత్ ఇండియా నేపథ్యంలో తెరకెక్కింది. ఎక్కువగా కేరళలో ఈ సినిమాను షూటింగ్ చేయడంతో పాటు, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కావడం వల్ల పరమ్ సుందరి సినిమాను హిందీ ప్రేక్షకులతో పాటు సమానంగా సౌత్ ప్రేక్షకులు చూడాలి అనుకున్నారు. సినిమా నుంచి వచ్చిన ఒక్కొక్క అప్‌డేట్ సినిమాపై అంచనాలు మరింతగా పెంచాయి అనడంలో సందేహం లేదు. కానీ చివరకు సినిమా ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహంను చవి చూసింది. బుక్ మై షో లో పరం సుందరి బుకింగ్స్ సాధారణంగా సౌత్ ఇండియాలో ముఖ్యంగా టాలీవుడ్, కోలీవుడ్‌లో ఈ స్థాయి పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యి, హైప్ వస్తే ఖచ్చితంగా పెద్ద హీరోల స్థాయిలో సినిమాలు ఓపెనింగ్‌ను దక్కించుకుంటాయి. కానీ పరమ్ సుందరి బాలీవుడ్‌లో అడ్వాన్స్ బుకింగ్ విషయంలో చాలా నిరాశను మిగిల్చింది. బుక్ మై షో ఇతర బాక్సాఫీస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దేశం మొత్తం మీద కనీసం 35 వేల టికెట్లు అమ్ముడు పోలేదు. ఇది బాలీవుడ్ ఇండస్ట్రీ పరిస్థితికి అద్దం పడుతోంది. మహావతార్ నరసింహా సినిమా విడుదలైన నెల రోజుల తర్వాత కూడా వీకెండ్ లో లక్షకు పైగా టికెట్లు అమ్ముడు పోతున్నాయి. కానీ పరమ్ సుందరి కి మాత్రం పెద్దగా బుకింగ్ కావడం లేదు. జాన్వీ కపూర్ పరం సుందరి షో పరమ్ సుందరి నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పూర్తి స్థాయి రివ్యూలు వచ్చిన తర్వాత, మౌత్ టాక్‌ను అనుసారం ముందు ముందు షో లు, రాబోయే రోజుల కలెక్షన్స్ ఆధారపడి ఉంటాయి. ఇప్పటి వరకు పరమ్ సుందరి ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహపరిచింది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. జాన్వీ కపూర్ అందం, సిద్దార్థ్ మల్హోత్ర గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో పరమ్ సుందరి విడుదల రోజు వరకు ఖచ్చితంగా రూ.10 కోట్లకు మించి అడ్వాన్స్ బుకింగ్ ద్వారా రాబడుతుందని అంతా భావించారు. కానీ అనుకున్నది తలకిందులు అయింది, అడ్వాన్స్ బుకింగ్ మరీ ఇంత నీరసంగా ఉంటుందని ఊహించ చలేదని స్వయంగా బాక్సాఫీస్ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. భీగీ సారి పాటలో జాన్వీ అందాల ఆరబోత ఈ సినిమాలోని భీగీ సారి పాట లో జాన్వీ కపూర్ చీర కట్టి రెయిన్ డాన్స్ చేసింది. ఈ మధ్య కాలంలో చీర కట్టులో తడిసిన అందాలతో డాన్స్ చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉంటారు. సిద్దార్థ్, జాన్వీ కపూర్‌ల రెయిన్ డాన్స్, రొమాంటిక్ నెంబర్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సినిమా కి ఖచ్చితంగా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతుందని అంతా భావించారు. ఆ పాట విడుదల సమయంలో సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాన్ని చూసి ఖచ్చితంగా మినిమం ఓపెనింగ్స్ ను అంతా ఆశించారు. కానీ తీరా చూస్తే సినిమా ఓపెనింగ్స్ విషయంలో తీవ్రంగా నిరాశను చవిచూడాల్సి వచ్చింది.

## బీసీసీఐలో కీలక మార్పులు.. కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత క్రికెట్ బీసీసీఐ అధ్యక్ష పదవిలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా సేవలందించిన రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో, బోర్డు ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మార్పు తాత్కాలికమే అయినప్పటికి, సెప్టెంబర్‌లో బీసీసీఐ ఎన్నికలు జరగనున్నాయి. అప్పటివరకు శుక్లా ఈ బాధ్యతలను నిర్వహిస్తారని ఓ నివేదిక తెలిపింది.రాజీవ్ శుక్లా ఇంతకు ముందు కూడా భారత క్రికెట్‌లో కీలక పాత్రలు పోషించారు. 2015లో ఐపీఎల్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2020 డిసెంబర్‌లో బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోవడం ఆయనకు కొత్తేమీ కాదు. శుక్లా అనుభవం, నాయకత్వం బీసీసీఐకి ఈ ఎన్నికల సమయంలో ఎంతగానో ఉపయోగపడనుంది.

రోజర్ బిన్నీ మళ్లీ అధ్యక్షుడవుతారా?

రోజర్ బిన్నీ రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కలిగి ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే, ఆయన మళ్లీ అధ్యక్షుడిగా తిరిగి రావచ్చు. ఒకవేళ గెలవకపోతే, కొత్త అధ్యక్షుడు బాధ్యతలు చేపడతారు. ఇటీవల జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా అధికారికంగా నియమితులయ్యారని ఓ నివేదిక తెలిపింది. ఈ సమావేశంలో మరో కీలక అంశం కూడా చర్చకు వచ్చింది. టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్‌ను గుర్తించడం. డ్రీమ్11 ఇటీవల స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడంతో ఏ కంపెనీని ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

కొత్త నిబంధనలు, నియమాలు:ఇటీవల పార్లమెంట్‌లో కొత్త నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్ ఆమోదం పొందింది. కానీ, ఇది అమల్లోకి రావడానికి ఇంకా నాలుగైదు నెలల సమయం పడుతుంది. అప్పటివరకు బీసీసీఐ ప్రస్తుత రాజ్యాంగం ప్రకారమే పనిచేస్తుంది. ఈ రాజ్యాంగం సుప్రీంకోర్టు ఆమోదించిన లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా రూపొందించబడింది.

## సబలెంక అల్కారజ్ ముందంజ



**న్యూయార్క్-నవభూమి:** ఈ ఏడాది ఆఖరి గ్రాండ్‌స్లామ్ యూఎస్ ఓపెన్‌లో సీడెడ్‌ల పయనం సాఫీగా సాగుతోంది. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో టైటిల్ ఫేవరెట్ అల్కారజ్ 6-1, 6-0, 6-3తో మాటియా బెలూసీ (ఇటలీ)పై గెలుపొందాడు. షెల్టన్ 6-4, 6-4, 6-2తో కరెనోపై, జ్వెరెవ్ 6-2, 7-6 (4), 6-4తో తిబీలోపై, టేలర్ ఫ్రిట్జ్ 4-6, 7-6 (3), 6-2, 6-4తో హారిసపై, జొకోవిచ్ 6-7 (7), 6-3, 6-3, 6-1తో సజ్జాపై, 17వ సీడ్ టియఫో 6-4, 7-5, 6-7 (10), 7-5తో మార్టిన్ డామ్‌పై నెగ్గి మూడో రౌండ్‌కు చేరారు. ఐదో సీడ్ జాక్ డ్రేపర్ ప్రత్యర్థికి రెండో రౌండ్‌లో వాకోవర్ ఇచ్చాడు.మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సబలెంక 7-6 (4), 6-2తో కుడెర్మెటోవాపై సునాయాసంగా నెగ్గగా, లామెన్స్‌పై గెలిచేందుకు రెండో సీడ్ స్వియటెక్ 6-1, 4-6, 6-4తో మూడు సెట్లు పోరాడాల్సి వచ్చింది. ఇతర రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో పెగుల 6-1, 6-3తో బ్లింకోవాని, ఆంద్రీవా 6-1, 6-3తో పొటపోవాని, పోలిని 6-3, 6-3తో జోవిక్‌ని, రిబకినా 6-3, 7-6 (7)తో వలెంటోవాని ఓడించి ముందంజ వేశారు. అన్‌సీడెడ్ అన్ లీ 6-3, 6-3తో 16వ సీడ్ బెన్సిక్‌ని, మరో అన్‌సీడెడ్ టేలర్ టౌన్‌సెండ్ 7-5 6-1తో ఫ్రెంచ్ ఓపెన్ మాజీ విజేత జెలెనా ఓస్టాపెంకోని కంగుతినిపించారు.మెద్వెదేవ్‌కు రూ. 37 లక్షల జరిమానా: అనుచితంగా ప్రవర్తించిన రష్యా స్టార్ డానిల్ మెద్వెదేవ్‌కు టోర్నీ రెఫరీ రూ. 37 లక్షల జరిమానా విధించారు.

నవక్రీడ

## అదరగొట్టిన సింధు



**పారిస్-నవభూమి:** గత కొంత కాలంగా ఫామ్ కోసం తంటాలుపడుతున్న భారత ఏస్ షట్లర్ పీవీ సింధు ఈ సీజన్‌లో తొలిసారి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరచింది. అలనాటి పవర్ గేమ్‌ను మరోసారి ప్రదర్శించిన సింధు.. వరల్డ్ చాంపియన్‌షిప్సులో రెండో సీడ్ వాంగ్ జి యి (చైనా)కు షాకిస్తూ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల డబుల్స్‌లో తొమ్మిదో సీడ్ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ జోడీ, మిక్స్‌డ్‌లో ధ్రువ్ కపిల జంట సంచలన విజయాలతో రౌండ్-8కు చేరుకొన్నాయి. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో 15వ ర్యాంకర్ సింధు 21-19, 21-15తో వాంగ్ జి యిని వరుస గేముల్లో చిత్తు చేసింది. శుక్రవారం జరిగే క్వార్టర్స్‌లో పుత్రి కుసుమవర్ధని (ఇండోనేసియా)తో సింధు తలపడనుంది. పురుషుల డబుల్స్ రౌండ్-16లో సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ 21-15, 21-17తో ఆరో సీడ్. చైనా జోడీ లియాంగ్ వి కెంగ్-వాంగ్ చాంగ్‌కు ఝలక్ ఇచ్చింది. తొలి గేమ్‌లో ఓడినా.. భారత జంట అద్భుతంగా పుంజుకొని మిగతా రెండు గేమ్‌లు గెలిచింది. ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 19-21, 21-12, 21-15తో హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మన్-సె యింగ్ సూట్‌పై నెగ్గింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో ప్రణయ్ 7-21, 21-17, 21-23తో వరల్డ్ నెం:2 అంటాన్‌సెన్ (డెన్మార్క్) చేతిలో పోరాడి ఓడాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**